

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

22-2-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 22, పేజీలు : 12 వెల : 6.50


**టర్కీలో మళ్లీ భూకంపం**

ముగ్గురు మృతి, 200 మందికి గాయాలు

**బైడెన్ ఉక్రెయిన్ టూర్‌కు సీక్రెట్ ప్లానింగ్**

5లో

# ఆత్మీయుడైన పెద్దమనిషి గవర్నర్



## బిశ్వభూషణ్ హరిచందన్ వీడ్కోలు సభలో సిఎం జగన్

## తండ్రిలా ప్రభుత్వాన్ని ఆదరించారు

## రాష్ట్రానికి కేంద్రానికి సమన్వయం నెరిపారు

## సభలో ముఖ్యమంత్రి ఉద్వేగం

**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** గవర్నర్ వ్యవస్థకు ఒక నిండుతనం తీసుకుని వచ్చిన ఆత్మీయుడైన పెద్దమనిషిగా ఏపీ గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్‌ను ఏపీ ప్రజలు ఎన్నటికి మరువలేరన్నారు.రాష్ట్ర ప్రజల్లో ఆయన స్థానం చిరకాలం పదిలమవుతుందన్నారు. సంక్షేమ, అభివృద్ధి పథంలో ప్రభుత్వం ముందడుగులు వేయ డానికి ఆయన అందించిన సహకారం మరువలేనిదన్నారు. విజయవాడ ఎవన్ కన్వెషన్ హాలులో ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌గా పనిచేసి ఛతీస్ గడ్‌కు అదే బదిలీపై వెళ్ళనున్న సందర్భంలో ప్రభు త్వం ఆయనకు మంగళవారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.ఆయనను అత్యంత ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందిం చింది.ఈ సభలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న సీఎం జగన్ ఉద్వేగభరితంగా మాట్లాడుతూ ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ రాష్ట్రాన్ని విడిచి వెళ్తున్నందుకు బాధగా ఉన్నా, మరో రాష్ట్రానికి అదే పదవిలో వెళ్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. రాజ్యాంగం పట్ల అత్యంత గౌరవం,ప్రజాస్వామ్యం పట్ల అపార బాధ్యతను ఆయన కలిగి వున్నారన్నారు.రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగడంలో ఆయన కీలక భూమికను వ్యవహరించారన్నారు.రాష్ట్రాన్ని ఒక తండ్రి మాదిరిగా, హుందాతనం కలిగిన ఉన్నత భావాలతో కూడిన నేతగా నిత్య మార్గదర్శనంతో ముందుకు నడిపించారన్నారు.గవర్నర్ అంటే ఎలా ఉండాలని చూపించారన్నారు.ఇతర రాష్ట్రాల్లో ప్రభుత్వాలు గవర్నర్లతో వివాదాస్పదంగా వ్యవహరిస్తున్న పరిస్థితులున్నాయన్నారు.మన రాష్ట్రంలో అటువంటి పరిస్థితులకు తావులేకుండా ప్రేమాభిమానాలతో ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ వ్యవహరించిన తీరు ఎన్నటికి మరిచిపోలేమన్నారు. తానే కాదు ఈ రాష్ట్ర ప్రజలు ఆయనను ఎన్నటికి మరువలేరన్నారు.మన రాష్ట్రంలో తండ్రిలా, పెద్దలా ఈ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఇక్కడి ప్రజాప్రభుత్వానికి సంపూర్ణంగా సహకరిస్తూ మన గవర్నర్‌గారు వాత్సల్యం చూపించారు. మన గవర్నర్ విషయాలు క్షుణంగా నెమరువేసుకోవాలన్నారు.ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఉన్నత విద్యావేత్త, న్యాయనిపుణులు వీటన్నింటికి మించి ఆయన స్వాతంత్ర్య సమరయోధులుగా కూడా వ్యవహరించారన్నారు.ఒడిశా ప్రభుత్వంలో నాలుగు సార్లు మంత్రిగా పనిచేసిన హరిచందన్ తాను మంత్రి బాధ్యతలు నిర్వహించిన ప్రతి శాఖలోను తనదైన ముద్ర చూపారు. 5సార్లు ఒడిశా అసెంబ్లీకి ఎన్నికైన ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ రాజకీయ జీవితంలో రికార్డులు తిరుగరాసా రన్నారు. 2000లో జరిగిన ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థిపై 95వేల మెజార్టీసాధించి అప్పట్లో రికార్డులు సృష్టించారన్నారు.న్యాయవాదిగా పనిచేసిన ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఒడిశా ≫2



# యుద్ధానికి కారణం పాశ్చాత్య దేశాలే

## చర్చలకు మేం సిద్ధమే: రష్యా అధ్యక్షుడు పుతిన్

**మాస్కో, ఫిబ్రవరి 21:** ఉక్రెయిన్ ప్రస్తుత పరిస్థితికి పాశ్చాత్య దేశాలే కారణమని రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆరోపించారు. తాము చర్చలకు సిద్ధంగా ఉన్నామని, సమస్య పరిష్కారం కావడానికి పాశ్చాత్య దేశాలే సిద్ధంగా లేవని ఆయన విమర్శించారు. ఉక్రెయిన్,రష్యా మధ్య యుద్ధం ప్రారంభమై యేడాది అవుతున్న సందర్భంగా తన దేశ ప్రజలనుద్దేశిస్తూ పుతిన్ ప్రసంగించారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో పర్యటించిన మరుసటి రోజే పుతిన్ ఈ ఆరోపణలు చేయడం గమనార్హం. 'మేం సమస్యను పరిష్క రించేందుకు సాధ్యమైన అన్ని చర్యలు తీసుకుంటున్నాం. దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను దశల వారీగా జాగ్రత్తగా క్రమపద్ధతిలో పరిష్కరిస్తాం. కానీ, మా వెనక పూర్తిగా భిన్నమైన పరిస్థితులు నెలకొని ఉన్నాయి. రష్యా సరిహద్దు వద్దకు నాటో విస్తరించాలని భావించింది. మనం మన దేశ ఉనికి గురించే మాట్లాడుతున్నాం. ఉక్రెయిన్‌లో ప్రస్తుత పరిస్థితికి పాశ్చాత్య దేశాలదే బాధ్యత. సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకు ఆ దేశాలు సిద్ధంగా లేవు. వాటి వైఖరితో సమస్య మరింత జటిలం అవుతోంది. యుద్ధం కోసం ఆ దేశాలు 150 బిలియన్ డాలర్లు ఇచ్చాయి. స్థానిక ఘర్షణను అంతర్జాతీయ ఘర్షణగా మార్చే ప్రయత్నం చేస్తున్నాయి. ఉక్రెయిన్‌కు ఇరాక్, యుగోస్లావియా గతి పట్టిస్తారు. కానీ, మేం ప్రపంచ భద్రత కోసం చర్చలకు సిద్ధంగా ఉన్నాం' అని పుతిన్ అన్నారు. 2014లో ఉక్రెయిన్‌లో రష్యా అనుకూల ప్రభుత్వం ఉండగా, పాశ్చాత్య దేశాలు ఆ ప్రభుత్వాన్ని కూల్చివేసేందుకు తిరుగుబాటును ప్రోత్సహించాయని పుతిన్ గుర్తుచేశారు. ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని పుతిన్ సమర్థించుకున్నారు.దానిని ప్రత్యేక మిలిటరీ ఆపరేషన్‌గా పుతిన్ అభివర్ణించారు. ఆపరేషన్ చేపట్టాల్సిన తప్పనిసరి పరిస్థితిని పాశ్చాత్య ≫2

# పట్టాభి సహా 11మంది టిడిపి నేతలకు రిమాండ్

**గన్నవరం(కృష్ణా), ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** గన్నవరం సోమవారం సాయంత్రం జరిగిన ఘటనలపై పోలీసులు టిడిపి అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి సహా 11మంది నాయకులపై గన్నవరం సిఐ కనకారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అట్రాసిటి, హత్యాయత్నం తదితర కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసారు. 11మందిని మంగళవారం సాయంత్రం గన్నవరం అదనపు జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి వీరికి 14 రోజుల రిమాండ్ విధించారు. పోలీస్‌కస్టడీలో ఉండగా తనను దారుణంగా కొట్టారని పట్టాభి న్యాయ్యమూర్తికి వివరించగా పట్టాభికి వైద్యపరీక్షలు నిర్వహించి రిపోర్టు అందించాలని న్యాయ ≫2

**దేశం నాయకులపై అట్రాసిటి కేసు**

**వైద్యపరీక్షల కోసం విజయవాడ ప్రభుత్వవైద్యశాలకు తరలింపు**



మంగళవారం గన్నవరం కోర్టులోకి వెళుతున్న టిడిపి అధికార ప్రతినిధి పట్టాభి

# పరిశ్రమల వృద్ధికి చేయూత

## విశాఖలో స్టార్టప్ కోసం నూతన భవనం

## సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల రంగంలో పోటీ పెరిగింది

## పోటీకి అనుగుణంగా ప్రభుత్వ సహకారం

## సమీక్షా సమావేశంలో సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:**పరిశ్రమలను స్థాపించిన దగ్గర నుంచి మార్కెటింగ్ వరకు ప్రభుత్వం ఇండస్ట్రీస్‌ను చేయిపట్టుకుని నడిపించే విధంగా పారిశ్రామిక పాలసీ ఉండాలన్న లక్ష్యంతో ముందుకు అడుగులు వేస్తున్నామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. న్యూ ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ పాలసీలో మార్కెటింగ్ టైఅఫ్ విధానంపై దృష్టి సారించాలన్నారు. అంతర్జాతీయంగా మార్కెటింగ్ చేయగలిగితే ఎంఎస్ఎంఇ రంగంలో మరింత మెరుగైన అభివృద్ధి సాధించగలగుతామన్నారు.ఎంఎస్ఎంఈ రంగంలో పోటీ ఎక్కువగా ఉంటుందన్నారు.నూతన పారిశ్రామిక విధానంపై తన వ్యక్తిగత కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన ప్రాథమిక సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూక్ష్మ,మధ్య. మధ్యతరహా పరిశ్రమల రంగంలో అనుహ్యాంగా మంచి పోటీ ఉందన్నారు.తగిన మార్కెటింగ్‌ను చూపించితే ఈ రంగంలో పరిశ్రమలు మరింత రాణిస్తాయన్నారు.ఎంఎస్ఎంఇ రంగంలో అత్యాధునీక ఆలోచన విధానం అమలు కావాల్సి వుందన్నారు. కాన్సెప్ట్ నుంచి కమీషన్ మొదలకుని మార్కెటింగ్ వరకు హెండ్ హోల్డింగ్ ఉండాలన్నారు.అడ్వైజ్.అసిస్ట్ అండ్ సపోర్టివ్‌గా ఎంఎస్ఎంఇ పాలసీ ఉండాలన్నారు.ఎంఎస్ఎంఈ రంగంలో ఉపాధి అవకాశాలు వృద్ధికి అత్యధిక అవకాశాలున్నాయన్నారు.అంతర్జాతీయ ఆలోచన విధానాన్ని గమనించి అందుకు అనుగుణంగా ఎంఎస్ఎంఇ రంగంలో మనం పురోభివృద్ధిని సాధించాలన్నారు. స్టార్టప్ కాన్సెప్ట్‌ను ప్రోత్సహించేందుకు మనం కీలక నిర్ణయం తీసుకోవాలన్నారు.విశాఖపట్టణంలో సుమారు 3లక్షల చదరపు అడుగులుతో స్టార్టప్ కోసం నూతన భవనాన్ని నిర్మించాలన్నారు. మంచిలోకేషన్‌లో భవనాన్ని నిర్మించడం చేయాలన్నారు.అదే భవనంలో పరిశ్రమల కార్యాలయాన్ని కుడా ఉంచాలన్నారు. స్టార్టప్‌కు అత్యధిక ప్రాథాన్యతనివ్వాలన్నారు.పోర్టు ఆధారిత పరిశ్రమల కోసం మౌలిక సదుపాయాలు కల్పన దిశగా దృష్టిసారించాలన్నారు.ఈ అంశాల ప్రాతిప ≫2



# సామాన్యులకు సులభ దర్శనమెప్పుడో!

## సాధారణరోజుల్లోనూ తప్పని నిరీక్షణ

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రోజురోజుకూ అనూహ్యంగా రెట్టింపవుతున్న సామాన్యభక్తులు భక్తుల రద్దీకి తగ్గట్లు సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు 25వేలు,ప్రత్యేక ప్రవేశదర్శనాల టిక్కెట్లు మరో 25వేల వరకు జారీ చేస్తూ కొండకు చేరుకున్న నాలుగైదుగంటల్లోపే ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనమ్ చేసుకునేలా చూస్తున్నా, సాధారణ సర్వదర్శనమ్‌లో వైకుంఠం క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనికి చేరుకునే భక్తులకు కష్టాలు తప్పడంలేదు. ఎటువంటి దర్శన టిక్కెట్లు, టోకెన్లు లేకుండా వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనికి ఉదయం ఆరేడు గంటల ప్రాంతంలో చేరుకుంటున్న సామాన్యభక్తులకు సాధారణరోజుల్లోనే సుమారుగా పదిగంటలపైగానే నిరీక్షింపజేయిస్తుండటంతో గోవిందుని దర్శనానికి భక్తుల సహనాన్ని పరీక్షింపజేస్తోంది. రద్దీలేని రోజుల్లో నేరుగా తిరుమలకు చేరుకుని కంపార్టుమెంట్లలోనికి ప్రవేశించే సామాన్యభక్తులకు వీలైనంత ≫2

# ఎన్ని అడ్డంకులొచ్చినా 'తగ్గేదేలే'

**లోకేష్‌కు గ్రామాల్లో జననీరాజనం**


**అడుగడుగునా పోలీసుల ఆంక్షలు**



300 కి.మీ పాదయాత్ర పూర్తయిన సందర్భంగా శిలాఫలకం ఆవిష్కరిస్తున్న నారా లోకేష్ తదితరులు

**శ్రీకాళహస్తిరూరల్,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** మైకులులాక్కున్నా, తాను నిలబడే స్టూల్స్‌ను లాక్కున్న, సౌండ్ వాహనం లాక్కున్న, పోలీసులు ఎన్ని అవాంతరాలు కల్పించినా 'తగ్గేదేలే' అంటూ తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారాలేకేష్ తన పాదయాత్రను సాగిస్తున్నారు. శనివారం తారకరత్న ఆకాల మరణంతో ఆగిన నారాలోకేష్ యువగళం పాదయాత్ర మంగళవారం శ్రీకాళహస్తి పట్టణం నుంచి ప్రారంభమైంది. ఆయన పాదయత్రకు గ్రామాల్లో జనం నీరాజనాలు పలికారు. ఏ గ్రామం వద్ద చూసినా మహిళలు ఎర్రనిళ్ళ దిష్టి పోయటం, గుమ్మడికాయలు దిష్టి తీయం కనబడింది. ఆయన పాదయాత్ర సాగిన గ్రామాల్లో జనం ముందుకు వచ్చి ఆయనకు స్వాగతం పలకటమే కాకుండా మాట్లాడాలంటూ నిలదీయటం కనబడింది. అయితే ఆయన పాదయాత్రకు పోలీసులు అడుగడుగునా ఆటంకం కల్గించారు.అయినా ఆయనలెక్క చేయక ముందు సాగారు.తొండమాన్‌పురంలో లోకేష్ ప్రసంగాన్ని అడ్డుకోవటానికి రూరల్ సిఐ అజయ్ కుమార్ అభ్యంతరం చెప్పారు.దాంతో లోకేష్ జిఒ నెంబర్ 1 ఏం చెబుతుంది.మైక్ వాడవద్దన్నారు. అర్థం తెలుసుకోకుంటే బాగా చదివి నేర్చుకోండి, అనటంతో సిఐ చర్యలను మహిళలు,యువకులు, సభికులు అడ్డుకున్నారు. కొంత సేపు ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. అయితే లోకేష్ తన ప్రసంగాన్ని నిలపకుండా సాగించారు.

**300 కిలో మీటర్లు పూర్తి చేసుకున్న శిలాఫలకం:** నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మంగళవారం శ్రీకాళహస్తి మండలంలోని ఎగువ వీధి తొండమాన్‌పురంలో పూర్తి కావటంతో అక్కడ స్థానిక తెలుగుదేశం నాయకులు శిలాఫలకం వేయించారు.ఈ సందర్భంగా ఆయన తొండమనాడు గ్రామంలో మహిళలు, యువకులు పట్టుబట్టారు. మాట్లాడాలని నిలదీశారు.అయితే పోలీసులు ఆంక్షలు విధించటంతో కొంత సేపు తటపటాయించిన నారా లోకేష్ బొజ్జల సుధీర్‌రెడ్డి సూచనతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై ప్రస్తావించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మాజీసర్పంచ్ మాట్లాడుతూ తమ ≫2



మంగళవారం ఇటానగర్‌లో అరుణాచల్ హీరోస్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# ఆత్మీయుడైన పెద్దమనిషి గవర్నర్

హైకోర్టులో బార్ అసోసియేషన్ యాక్షన్ కమిటీ చైర్మన్‌గా కూడా న్యాయవాదుల సంక్షేమం కోసం, పక్షుల కోసం నిరంతరం పాటుపడ్డారు.ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు ఆయన సతీమణి సుప్రవమ్ము ప్రతి చోటా కూడా వెన్నుదన్నుగా నిల్చి ఆయన విజయానికి కారణమయ్యారన్నారు.సుప్రవమ్ముకు సీఎం జగన్ ధన్యవాదాలు తెలిపారు.దేవుని దయ,ప్రజలందరి చల్లని దీవెనలతో ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ వారి కుటుంబం నిండు నూరేళ్ళు జీవించాలని,అందరికి ఇంకా సేవ చేయాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.ఆయనతో తమ తీపి జ్ఞాపకాలు మా మనస్సులో ఎల్లప్పుడు ఉంటా యన్నారు. రాష్ట్రానికి,కేంద్రానికి నడుమ సమన్వయం అన్నది ఎలా ఉండాలో ఆదరణలో ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ గొప్పగాచూపారన్నారు. ఆయనకు తన,ప్రభుత్వ, ప్రజలందరి తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ వీడ్కోలు సభకు మంత్రులు,ప్రజాప్రతినిధి,అధికారులు హాజరయ్యారు. అనంతరం జరిగిన తేనీటి విందులో మంత్రులు జోగి రమేష్,మెరుగు నాగార్జున, శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.


మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసిన ఆసియా అభివృద్ధి బ్యాంకు అధ్యక్షుడు మసాత్సుగు అసాకవా

# యుద్ధానికి కారణం పాశ్చాత్య దేశాలే

దేశాలు కల్పించాయన్నారు. ఆపరేషన్‌కు ముందు నుంచే పాశ్చాత్య దేశాల నుంచి యుద్ధ విమానాలు, భారీ ఆయుధాలను సేకరించేందుకు ఉక్రెయిన్ మంతనాలు జరిపిందన్నారు. అణ్వాయుధాల్ని సేకరించేందుకు కూడా ఉక్రెయిన్ ప్రయత్నించిందని పుతిన్ ఆరోపించారు.

**స్వలింగ వివాహాలకు అనుమతిస్తూ కుటుంబ వ్యవస్థను ధ్వంసం చేస్తున్నారు : పాశ్చాత్య దేశాలపై పుతిన్ ఆగ్రహం :** పుతిన్ పాశ్చాత్య దేశాల సంస్కృతిపైనా విమర్శలు గుప్పించారు. కేథలిక్ కుటుంబ విలువల్ని ఆ దేశాలు దిగజార్చాయన్నారు. ఇంగ్లాండ్‌లోని చర్చి తటస్థ దైవ సిద్ధాంతాన్ని చెబుతోందని, వారు ఏంచేస్తున్నారో వారికే తెలియని పరిస్థితిలో ఉన్నారంటూ ఎద్దేవా చేశారు. స్వలింగ వివాహాల్ని అనుమతించడాన్ని పుతిన్ తప్పుబట్టారు. కుటుంబ వ్యవస్థను ధ్వంసం చేస్తున్నారని పుతిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబమంటేనే స్త్రీ, పురుష ఐక్యతతో ఏర్పడుతుందన్నారు.

సోమవారం ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో బైడెన్ ఆకస్మిక పర్యటన జరిపిన మరుసటి రోజే పుతిన్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం గమనార్హం. పాశ్చాత్య దేశాలనుద్దేశిస్తూ నైతికంగా దిగజారిపోయాయనడంతో సాంస్కృతిక యుద్ధానికి తెరతీసినట్లయింది. ఉక్రెయిన్‌కు సంఘీభావం తెలిపేందుకు బైడెన్ జరిపిన పర్యటన ఊహించని మలుపు తిరుగుతోంది. తన పర్యటనలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతోనూ బైడెన్ భేటీ అయ్యారు. అక్కడి తాజా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రష్యాపై బైడెన్ విమర్శలు గుప్పించారు. కిరాతకంగా, అన్యాయంగా ఉక్రెయిన్‌పై యుద్ధానికి దిగిందన్నారు. తాజాగా 50మిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను ఉక్రెయిన్‌కు అందించేందుకు బైడెన్ హామీ ఇచ్చారు. ఇప్పటి వరకూ ఉక్రెయిన్‌కు అమెరికా 50 బిలియన్ డాలర్ల సాయాన్ని అందించింది. ఉక్రెయిన్‌కు పాశ్చాత్య దేశాలు ఆయుధ సాయం చేయడం పుతిన్‌ను రెచ్చగొట్టినట్లయింది.

# పట్టాభి సహా 11మంది టిడిపి నేతలకు రిమాండ్

మూర్తి ఆదేశించారు. సోమవారం సాయంత్రం టిడిపి నాయకులు పట్టాభి మరో 11మందిని పోలీసులు అదుపులోకి తీసుకుని పలు స్టేషన్‌లకు తిప్పుతూ రాత్రంతా వారిని తమ ఆధీనంలోనే ఉంచుకున్నారు. వీరిలో పట్టాభిని ఎవరికి తెలియకుండా తోట్లవల్లూరు పోల్ స్టేషన్‌కు తరలించారు. ఇతర నాయకులను మంగినపూడి స్టేషన్‌లో ఉంచారు. పట్టాభి ఆచూకీ తెలియక ఆటు టిడిపి శ్రేణులు, పట్టాభి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. పట్టాభి తమ ఆధీనంలోనే ఉన్నారని మంగళవారం మధ్యాహ్నం పోలీస్ ఉన్నతాధికారులు ప్రకటించారు. ఒకవేళ ఎవరో ఆగంతకులు కిడ్నాప్ చేసారన్న అనుమానాలు వ్యక్తం అయ్యాయి. మంగళవారం సాయంత్రం పట్టాభి, ఇతర నాయకులను గన్నవరం అదనపు జూనియర్ సివిల్ జడ్జ్‌కోర్టులో హాజరుపరచారు. టిడిపి కార్యాలయంపై దాడులు చేసిన వారిని వదిలేసి బాధితులపై కేసులు నమోదు చేసారని పట్టాభి తరుపు న్యాయవాది న్యాయ మూర్తికి వివరించారు. వీరికి బెయిల్ ఇవ్వాలని అభ్యర్థించారు. తోట్లవల్లూరు పోలీస్‌స్టేషన్‌లో ముసుగువేసుకున్న ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా కొట్టారని పట్టాభి న్యాయమూర్తికి తెలిపి వంటిపై గాయాలను చూపించారు.

**ముగ్గురు వ్యక్తులు కొట్టారు : పట్టాభి భార్య చందన**

తోట్లవల్లూరు పోలీస్‌స్టేషన్‌లో ముసుగులు ధరించిన ముగ్గురు వ్యక్తులు తన భర్తను దారుణంగా కొట్టి హింసించారని పట్టాభి భార్య చందన ఆరోపించారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ అన్యాయంగా తన భర్తను పోలీసులు అరెస్ట్ చేయటమే కాకుండా తీవ్రంగా హింసించారని ఆరోపించారు. తన భర్తకు స్లోపాయిజన్ ఇచ్చారేమో అన్న అనుమానాలను వ్యక్తం చేసారు. మంగళవారం ఉదయం తన భర్త ఆచూకీ చెప్పాలంటూ మంగళగిరి డిజిపి కార్యాలయం ముందు ఆందోళన చేసేందుకు సిద్ధం కాగా పోలీసులు ఆమెను గృహనిర్బంధం చేసారు. దీంతో ఆమె ఇంటివద్దే నిరాహారదీక్ష చేపట్టారు. టిడిపి కార్యాలయంపై దాడి నేపథ్యంలో మంగళవారం చలో గన్నవరం కార్యక్రమానికి టిడిపి పిలుపునిచ్చింది. దీంతో గన్నవరంలో 144వ సెక్షన్ విధించిన పోలీసులు టిడిపి నాయకులను ఎక్కడికక్కడే గృహనిర్బంధాలు చేసారు. గుడివాడ నియోజకవర్గ ఇన్‌చార్జీ రావి వెంకటేశ్వరావు పోలీసుల వలయాన్ని తప్పించుకుని మంగళవారం సాయంత్రం గన్నవరం కోర్టు వద్దకు వచ్చి పట్టాభిని పరామర్శించారు. కాగా ఈఘటనలకు పాల్పడిన వంశీ అనుచరులపై పోలీసులు సాదారణ కేసులు నమోదు చేసారు.

# క్షమాపణలు కోరుతూ గవర్నర్‌కు లేఖ రాస్తా: కౌశిక్‌రెడ్డి

## జాతీయ మహిళా కమిషన్ ఎదుట హాజరైన తెలంగాణ ఎమ్మెల్సీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి21:** తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకుగానూ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి క్షమాపణలు తెలియజేశారు. ఈ వ్యాఖ్యలకుగానూ నోటీసులు అందుకున్న ఆయన ఢిల్లీలో జాతీయ మహిళా కమిషన్ ఎదుట మంగళవారం హాజరయ్యారు. సుమారు 40 నిమిషాల పాటు ఎమ్మెల్సీ ని మహిళా కమిషన్ విచారించింది. గవర్నర్‌పై చేసిన వ్యాఖ్యల పట్ల లిఖిత పూర్వకంగా, మౌఖికంగా ఆయన వివరణ ఇచ్చారు. మహిళా కమిషన్‌కు ఇచ్చిన వివరణపై పూర్తి స్థాయి వివరాలను హైదరాబాద్‌లో మీడియా సమావేశం నిర్వహించి వెల్లడిస్తానని కౌశిక్‌రెడ్డి తెలిపారు. ఇన్నాళ్లు తన వ్యాఖ్యలను సమర్థించుకున్న కౌశిక్‌రెడ్డి ఇప్పుడు తన తప్పును ఒప్పుకున్నారు. గవర్నర్‌ను క్షమాపణలు కోరుతూ లిఖితపూర్వకంగా లేఖ రాయనున్నట్లు తెలిపారు. గత నెల కరీంనగర్‌లో జిల్లా జమ్మికుంటలో నిర్వహించిన ఒకార్యక్రమంలో గవర్నర్ తమిళిసైని ఉద్దేశించి ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారు.రాష్ట్ర అసెంబ్లీ,కౌన్సిల్ అమోదించి పంపిన బిల్లులను గవర్నర్ తన దగ్గరే పెట్టుకున్నారని చెబుతూ అసభ్య పదజాలం ఉపయోగించారు.

# పరిశ్రమల వృద్ధికి చేయూత

దికగా ఇండస్ట్రియల్ పాలసీలో ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు.పరిశ్రమలపై మనం పెడుతున్న దృష్టి పట్ల ఇతర రాష్ట్రాలు ప్రభావితమవుతున్నాయన్నారు. మనం పెట్టుబడులు ఆకర్షించే దిశలో విధానాలను అమలు చేయాలన్నారు. సూక్ష్మ,మధ్య.మధ్యతరహా పరిశ్రమల రంగంలో మంచి ప్రగతిని కన్పరుస్తూ, పెద్ద తరహా పరిశ్రమలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. గ్లోబలైజెషన్ విధానాలను మనం పరిగణనలోకి తీసుకోవాలన్నారు.గ్లోబెల్ సమ్మిట్‌ను మనం వచ్చే నెల నిర్వహిస్తున్న క్రమంలో పలు సంస్కరణలను ఆలోచించాలన్నారు.మనం రూపొందించే నూతన పారిశ్రామిక విధానం అన్ని విధాలుగా ప్రయోజనకరంగా ఉండాలన్నారు. సూక్ష్మ,మధ్య, మధ్యతరహా పరిశ్రమల రంగ ఉత్పత్తులు రవాణాతో సహా పవర్‌జనరేటెడ్ సంస్థలకు ఉపయుక్తంగా ఉండాలన్నారు.ప్రభుత్వ రంగ కార్యకలపాల వినియోగంలో సూక్ష్మ,మధ్య.మధ్యతరహా పరిశ్రమల రంగంలోని ఉత్పత్తులకు ప్రోత్సహం అందించాలన్నారు.పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలవెన్, ఆర్థిక శాఖ కార్యదర్శులు కెవివి సత్యనారాయణ, గుల్జార్, ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పునం మాలకొండయ్య తదితరులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

# కృష్ణా జలాల తరలింపును నిలిపివేయండి

## తుంగభద్ర బోర్డుకు తెలంగాణ ప్రభుత్వం లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి21:** ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్దంగా కృష్ణా జలాలను కేసీ కెనాల్‌కు తరలించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తోందని... ఆ ప్రక్రియను నిలిపివేయాలని తుంగభద్ర బోర్డును తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్‌పై ఫిర్యాదు చేస్తూ తుంగభద్ర బోర్డుకు తెలంగాణ ప్రభుత్వం మంగళవారం లేఖ రాసింది. కెసి కెనాల్ ఆయకట్టుకు సుంకేశుల ఆనకట్ట ద్వారా తుంగభద్ర జలాలను మాత్రమే వినియోగించాలని తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది. అయితే, తుంగభద్ర జలాలను తుంగభద్ర హైలెవల్ కెనాల్‌కు తరలించి శ్రీశైలం ద్వారా కృష్ణా జలాలను కేసీ కెనాల్‌కు తరలించాలని ఏపీ భావిస్తోందని అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇలా కేసీ కెనాల్‌కు కృష్ణా జలాల తరలింపు ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్దమని పేర్కొంది. ఇప్పటికే రెండు టిఎంసీల నీటిని ఆంధ్రప్రదేశ్ అక్రమంగా తరలిస్తోందని తాజాగా మరో రెండు టిఎంసీలు తరలించాలని ప్రయత్నిస్తోందని తెలంగాణ ప్రభుత్వం ఆక్షేపించింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రయత్నాలను నిలువరించాలని... కేసీ కెనాల్‌కు కృష్ణా జలాల తరలింపును నిలిపివేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ మేరకు తుంగభద్ర బోర్డు కార్యదర్శికి తెలంగాణ నీటిపారుదల శాఖ ఈఎన్సీ మురళీధర్ లేఖ రాశారు. తక్షణమే దీనిపై స్పందించి తగిన విధంగా కృష్ణా జలాల కేటాయింపులు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం తుంగభద్ర బోర్డును లేఖలో కోరింది. ఇదిలా ఉంటే ఫిబ్రవరి 17న హైదరాబాద్ జలసౌధలో జరిగిన కృష్ణానదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశంలో తెలంగాణ ఈఎన్సీ మురళీధర్ పలు వాదనలు వినిపించారు. ఈ నీటి సంవత్సరంలో కృష్ణా జలాల వినియోగం లెక్కలు తేల్చాలని రాష్ట్ర ప్రభుత్వం నదీ యాజమాన్య బోర్డును కోరింది. అప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రం ఎంత నీటిని వాడుకొన్నది.. ఎవరి వాటా ఎంత మిగిలి ఉందో తేలిపోతుందని పేర్కొంది. ఈ ఏడాది ఏపీ ఇప్పటికే వాటాను మించి కృష్ణా జలాలను వాడుకుంటున్న తెలంగాణ.. నీటి లెక్కల విషయంలో కఠినంగా ఉండాలని కోరింది. తెలంగాణకు ఇంకా 141 టిఎంసీల నీటి వినియోగానికి అవకాశం ఉందని ఈ మేరకు నీటిని వాడుకుంటామని ఈఎన్సీ మురళీధర్ పేర్కొన్నారు. మార్చి నెల మొదటి వారంలో మరోమారు త్రిసభ్య కమిటీ సమావేశమయ్యే అవకాశం ఉంది.

# ములుగులో మావో లేఖల కలకలం

**తాడ్వాయి, ప్రభాతవార్త :** ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలో బీరసీసాలో బాంబు పెట్టిన సంఘటన కలకలం రేపింది. ఏడాది కాలంగా ప్రశాంతంగా ఉంటున్న ములుగు జిల్లాలోని మండలాల మావోయిస్టు నక్సల్స్ రెండు సంఘటనలను పాల్పడి అలజడి రేపారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తి భావంతో ప్రజలందరూ శివాలయంలో పూజలు చేస్తున్నారు. ఇదే అదనుగా భావించిన మావోయిస్టు సివిల్ దుస్తుల్లో బయలకు రావడంతో ఛత్తీస్‌ఘడ్‌లోని భూపాలపట్నం ఏరియాలో సంచరిస్తున్న మావోయిస్టు నేతను పసిగట్టి పట్టుకుని అరెస్టు చేశారని మావోయిస్టు పార్టీ రాష్ట్ర ఆధికార ప్రతినిధి జగన్ ఒక ప్రకటన విడుదల చేస్తూ హెచ్చరించారు. తమ నేతను వదిలిపెట్టకపోతే ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. రెండు రోజుల క్రితం ఏటూరునాగారం ఏరియాలో విడుదల చేసిన ఆ లేఖతో రాజకీయ వర్గాలలో గుబులు పుట్టించింది. ఇదిలా ఉండగా 24 గంటలు గడవకముందే గోదావరి అవతల పాములూరు రోడ్డుపై స్పెషల్ పార్టీ పోలీసులు కూంబింగ్ కోసం వెళ్తుండగా మావోయిస్టు నక్సల్స్ ఆధునిక టెక్నాలజీతో మందు పాతరను అమర్చి కలకలం రేపారు. రోడ్డుపై బీర్‌సీసా పడవేసి ఉండడంతో అనుమానం వచ్చిన పోలీసు బలగాలు బాంబ్ స్క్వాడ్ ద్వారా ఆ బీరుసీసాను కదపడంతో నిర్వీర్యం అయిపోయింది. కాలు తగిలితే బీరు సీసా పేలే విధంగా అమర్చారు. గతంలో మునుపెన్నడూ కూడా 40 సంవత్సరాల కాలంగా మావోయిస్టులు పాల్పడిన సంఘటనలో భాగంగా ఇలాంటి బీర్‌సీసా బాంబులు పెట్టిన దాఖలాలు లేవు. ఇదే ప్రథమంగా ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి బీర్‌సీసా బాంబును పెట్టినట్లుగా ఇంటెలిజెన్స్ వర్గాలు అంటున్నాయి. దీంతో ఉమ్మడి జిల్లాలోని పోలీసు అధికారులు హైఎలర్ట్‌ను ప్రకటించారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:21/02/23

DAY - SINGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 738492
2nd Prize Rs.7000/- 11517
3rd Prize Rs.3500/-
09188 12542 26220 37808 37824
46991 69214 70602 71500 83324
4th Prize Rs.200/-
0927 1068 1553 3103 4745 5997 6262
6832 7267 9303
5th Prize Rs.100/-
1056 1393 1638 2063 4126 4390 4656
5298 7859 9806
6th Prize Rs.50/-
0038 1993 3493 4451 5768 7366 8955
0406 2095 3534 4473 5982 7390 9149
0463 2145 3642 4798 6287 7453 9158
0618 2343 3652 4808 6439 7644 9330
0643 2412 3681 4821 6498 7889 9684
0719 2444 4004 4978 6532 8062 9750
0768 2613 4020 4983 6613 8077 9804
0807 2902 4109 5001 6776 8316 9811
0949 2962 4165 5177 6805 8353 9823
1128 2969 4190 5204 6848 8367 9947
1469 3110 4237 5265 6939 8428
1556 3136 4318 5327 6967 8719
1576 3153 4336 5375 7009 8721
1666 3371 4363 5548 7027 8771
1901 3391 4383 5552 7115 8774

DAY - KUIL SERIES Dr No:175
1st Prize Rs.100000/- 698745
2nd Prize Rs.7000/- 01260
3rd Prize Rs.3500/-
02863 04001 40999 41835 48850
64627 71364 75936 86632 99981
4th Prize Rs.200/-
0132 0651 1998 2010 2145 2689 6088
7095 7912 8505
5th Prize Rs.100/-
0451 1893 1924 2048 2533 3024 3919
5530 5667 8920
6th Prize Rs.50/-
0035 1329 3176 4419 6191 8055 9385
0064 1443 3180 4601 6226 8158 9386
0278 1554 3184 4615 6261 8164 9396
0485 1593 3343 4825 6287 8292 9522
0562 1617 3398 5013 6473 8302 9525
0585 1901 3606 5031 6693 8368 9759
0668 2036 3633 5108 6753 8818 9822
0684 2126 3716 5396 6826 8940 9898
0737 2340 3734 5468 7041 8986 9950
0784 2411 3931 5595 7142 9010 9951
0818 2417 4000 5644 7247 9113
0835 2450 4073 5706 7540 9203
1113 2522 4157 6062 7896 9273
1131 2629 4345 6102 7972 9309
1258 3061 4414 6185 8020 9372

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:21/02/23

DAY - ROSA SERIES Dr No:175
1st Prize Rs.100000/- 893269
2nd Prize Rs.7000/- 96476
3rd Prize Rs.3500/-
04024 12567 16284 22174 38711
50581 63311 76867 80520 86198
4th Prize Rs.200/-
1085 2382 2951 2965 4499 5098 6785
7305 8232 8293
5th Prize Rs.100/-
2983 3214 3432 4028 4945 6664 8188
8195 8308 8663
6th Prize Rs.50/-
0205 1859 3345 5004 5863 7886 9243
0264 1885 3381 5048 6044 7952 9297
0308 1980 3722 5064 6234 8035 9409
0477 2383 4053 5090 6261 8126 9485
0517 2468 4093 5169 6304 8207 9616
0519 2509 4112 5291 6332 8219 9663
0727 2762 4326 5328 6800 8460 9700
0743 2767 4338 5361 6817 8495 9788
0811 2802 4383 5391 6876 8507 9813
0902 2860 4409 5523 7388 8511 9909
1286 2894 4591 5581 7426 9027
1393 3077 4652 5664 7427 9033
1573 3156 4694 5677 7532 9063
1772 3202 4814 5765 7702 9207
1790 3268 4980 5810 7779 9235

DAY - DEAR SERIES Dr No:175
1st Prize Rs.100000/- 534158
2nd Prize Rs.7000/- 79735
3rd Prize Rs.3500/-
17976 37267 44837 51492 54861
73197 77478 79010 87956 99874
4th Prize Rs.200/-
0324 1065 1958 2544 2725 3858 4482
6795 9503 9701
5th Prize Rs.100/-
0154 0521 0551 0699 2738 3219 3765
4739 5446 6940
6th Prize Rs.50/-
0088 0903 2391 3972 6351 7545 9248
0127 1007 2411 4002 6371 7602 9368
0143 1223 2439 4101 6457 7678 9375
0341 1282 2475 4191 6545 7679 9421
0373 1375 2522 4612 6573 7818 9674
0393 1376 2639 4765 6643 7879 9696
0641 1630 2868 5068 6786 7966 9707
0653 1635 2945 5213 6925 8080 9743
0678 2045 2947 5336 6976 8096 9778
0688 2054 3184 5703 7048 8101 9944
0715 2064 3433 5850 7108 8117
0736 2162 3436 5879 7367 8135
0758 2164 3754 5918 7467 8518
0776 2216 3779 6122 7482 8621
0879 2264 3845 6145 7497 8685

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:21/02/23

DAY - THANGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 379123
2nd Prize Rs.7000/- 97692
3rd Prize Rs.3500/-
00420 08371 32393 41731 46401
51168 69544 69749 73057 73695
4th Prize Rs.200/-
0090 0945 1852 4356 6604 7404 7508
8961 9215 9693
5th Prize Rs.100/-
0044 1898 2629 3269 3839 3942 4422
6087 6445 9870
6th Prize Rs.50/-
0072 1905 3301 5037 6496 7746 9294
0201 1915 3302 5101 6531 7847 9333
0259 2078 3447 5194 6564 7889 9396
0378 2309 3595 5266 6637 7922 9539
0566 2515 3672 5366 6651 8107 9575
0629 2578 3841 5382 6712 8146 9613
0648 2600 3887 5476 6792 8151 9681
0988 2644 4174 5501 6941 8197 9917
1007 2771 4268 5662 6996 8235 9922
1170 2781 4396 5752 7009 8306 9955
1274 2867 4424 6026 7198 8473
1393 2900 4460 6106 7201 8914
1419 3082 4936 6277 7382 8994
1496 3112 4976 6282 7448 9093
1828 3122 5028 6344 7484 9129

DAY - VAIRAM SERIES Dr No:34
1st Prize Rs.50000/- 132684
2nd Prize Rs.7000/- 36780
3rd Prize Rs.3500/-
00171 06317 11409 14534 19756
38919 45396 54651 56275 61914
4th Prize Rs.200/-
0295 1396 2988 2993 4402 4596 5157
6010 7596 9340
5th Prize Rs.100/-
1034 1071 2171 2542 2770 2774 3029
4458 8556 9081
6th Prize Rs.50/-
0088 1460 2971 4351 5499 7332 8809
0165 1544 3063 4382 5508 7370 8812
0198 1663 3183 4414 5670 7380 8887
0275 1712 3204 4442 5704 7459 8944
0309 1714 3269 4582 5850 7493 8996
0498 1849 3374 4689 5953 7592 9011
0602 1962 3427 4701 6050 7640 9201
0673 2105 3668 4784 6151 7758 9239
0676 2130 3732 4821 6320 7907 9798
0706 2175 3986 4884 6425 7932 9874
0707 2184 4076 4988 6774 7941
0719 2453 4163 5245 6976 8165
1107 2512 4167 5259 7106 8509
1301 2517 4221 5438 7107 8525
1308 2558 4267 5450 7130 8585

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:21/02/23

DAY - NALLANERAM SERIES Dr No:175
1st Prize Rs.50000/- 432119
2nd Prize Rs.7000/- 78403
3rd Prize Rs.3500/-
17180 19256 22071 37241 37559
45330 53383 60039 60262 80387
4th Prize Rs.200/-
0515 4388 4774 5014 5768 6707 7150
7161 7426 8543
5th Prize Rs.100/-
2494 2718 4052 5699 5973 6641 6892
7170 8530 9490
6th Prize Rs.50/-
0273 1804 3786 5290 6702 8083 9455
0335 1812 3989 5297 6712 8104 9494
0540 1952 4100 5358 6742 8109 9562
0574 2035 4126 5659 6765 8298 9590
0615 2111 4176 5676 6814 8423 9618
0797 2333 4180 5767 6870 8437 9749
0867 2604 4319 5921 6913 8524 9782
0868 3078 4329 6189 7299 8897 9860
0945 3184 4408 6227 7407 8932 9885
0959 3337 4755 6304 7452 8989 9907
1278 3411 4878 6360 7550 9048
1290 3420 4998 6395 7660 9219
1396 3541 5069 6423 7802 9261
1573 3666 5162 6486 7912 9425
1685 3739 5228 6503 8007 9428

DAY - MANI SERIES Dr No:34
1st Prize Rs.50000/- 354646
2nd Prize Rs.7000/- 15677
3rd Prize Rs.3500/-
11009 23976 29238 43195 51813
53438 53656 65220 72917 95322
4th Prize Rs.200/-
1466 2504 3106 3172 3386 5774 7059
7244 8637 8775
5th Prize Rs.100/-
0267 1532 1552 1908 2788 4045 4735
5140 9823 9894
6th Prize Rs.50/-
0099 1375 1971 3618 5255 6877 9004
0122 1379 2055 3627 5309 6966 9094
0232 1405 2127 3697 5332 6987 9125
0303 1500 2163 3773 5504 7097 9148
0526 1502 2197 3887 5588 7625 9187
0534 1587 2523 3904 5610 7694 9333
0619 1676 2542 4055 5979 7715 9742
0625 1734 2558 4096 5985 7974 9749
0680 1747 2567 4269 6239 8133 9843
0731 1750 2735 4349 6403 8498 9948
0758 1768 2901 4438 6448 8595
0970 1788 3002 4542 6531 8650
0973 1790 3278 4806 6644 8772
1006 1891 3528 4941 6680 8905
1195 1916 3572 5219 6837 8956

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:21/02/23

DAY - KUMARAN SERIES Dr No:175
1st Prize Rs.50000/- 842507
2nd Prize Rs.7000/- 25341
3rd Prize Rs.3500/-
05458 11319 12445 24058 26044
27106 31264 35778 44032 70881
4th Prize Rs.200/-
1772 2491 2634 3886 5580 6152 6553
8447 8462 8807
5th Prize Rs.100/-
1200 3977 4055 5880 6187 7474 7726
7736 8181 9882
6th Prize Rs.50/-
0057 1661 2618 3980 5848 7365 9035
0087 1669 2642 4036 6289 7405 9077
0373 1677 2694 4057 6391 7593 9142
0390 1775 2805 4207 6510 7825 9310
0582 1777 2849 4405 6639 7930 9344
0782 1878 2978 4512 6703 7935 9515
0842 1987 3061 4551 6716 8145 9615
0978 2011 3294 4567 6755 8388 9777
1185 2110 3467 4721 6802 8444 9879
1191 2149 3484 4951 6950 8483 9966
1258 2218 3560 5032 6994 8590
1347 2508 3651 5189 6997 8606
1403 2516 3708 5298 7042 8868
1467 2537 3861 5692 7271 8891
1492 2561 3961 5706 7344 8958

DAY - VISHNU SERIES Dr No:175
1st Prize Rs.50000/- 963907
2nd Prize Rs.7000/- 72928
3rd Prize Rs.3500/-
08676 19596 20326 43428 46868
52800 57257 60027 66152 76987
4th Prize Rs.200/-
0327 0793 0988 1064 1881 2012 2233
3977 5059 7238
5th Prize Rs.100/-
0512 1967 4605 5518 7104 7362 7598
8753 8973 9317
6th Prize Rs.50/-
0012 1517 3081 4485 5735 7354 8656
0076 1863 3124 4551 5878 7383 8721
0104 1869 3414 4583 5906 7525 8846
0140 1919 3505 4788 6016 7562 8898
0163 2004 3604 4806 6231 7569 9336
0197 2019 3727 4845 6271 7644 9402
0225 2104 3758 5071 6501 7770 9555
0280 2163 3786 5119 6502 7792 9701
0450 2333 3949 5305 6614 7893 9791
0712 2384 3997 5435 6637 8010 9963
0909 2663 4043 5586 6639 8211
0948 2690 4155 5618 6707 8415
1334 2818 4206 5660 6859 8495
1342 3027 4321 5688 6953 8607
1365 3065 4452 5698 7153 8655

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:21/02/23

SWARNALAXMI SERIES Dr No:175
1st Prize Rs.50000/- 241348
2nd Prize Rs.7000/- 63930
3rd Prize Rs.3500/-
17610 28548 39346 41732 52244
52403 63110 74936 96505 96825
4th Prize Rs.200/-
0729 1320 3000 3004 3551 4002 6799
8766 8772 9409
5th Prize Rs.100/-
0591 0774 2002 2242 2433 3255 3757
6304 7325 9699
6th Prize Rs.50/-
0065 1513 2481 3923 5530 6721 8173
0071 1529 2708 4161 5538 6777 8356
0333 1587 2853 4278 5543 6782 8406
0534 1716 2854 4387 5634 6905 8532
0615 1769 3083 4537 5848 6984 9164
0820 1785 3230 4563 5892 6985 9416
1158 1904 3268 4753 5912 7037 9550
1201 1929 3269 4816 5973 7187 9714
1202 2125 3414 4818 6017 7357 9717
1252 2141 3480 4941 6083 7717 9791
1304 2219 3517 4946 6190 7719
1316 2270 3637 4955 6265 7879
1406 2287 3654 4958 6442 8011
1437 2324 3791 5071 6457 8053
1439 2423 3797 5501 6705 8168

DAY - LION SERIES Dr No:34
1st Prize Rs.50000/- 527924
2nd Prize Rs.7000/- 51249
3rd Prize Rs.3500/-
16342 27634 38514 49797 51995
62732 73333 73981 84937 95582
4th Prize Rs.200/-
1793 3009 3089 3196 4328 4686 5266
5527 7917 8937
5th Prize Rs.100/-
0306 0320 1096 3112 4707 6595 6838
7021 9603 9783
6th Prize Rs.50/-
0092 1319 2605 4168 5801 6984 9274
0142 1371 2659 4182 5841 7058 9316
0157 1518 2863 4439 5945 7198 9424
0187 1729 2921 4456 5985 7236 9455
0267 1774 3022 4541 6014 7571 9522
0272 1789 3079 4627 6056 7736 9589
0296 1985 3141 4642 6092 8175 9643
0493 2163 3342 4893 6198 8201 9674
0548 2208 3375 4923 6215 8306 9796
0630 2211 3485 5175 6256 8683 9853
0853 2255 3599 5252 6263 8825
1000 2261 3705 5563 6324 8908
1015 2398 3838 5694 6466 9075
1069 2438 3903 5747 6642 9130
1213 2451 3937 5762 6821 9170

# సామాన్యులకు సులభదర్శనమెప్పుడో!

త్వరగా నాలుగైదు గంటల్లోపే ఏడుకొండలవాడి దర్శనం చేయించేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని టిటిడి అధికారులు ,పాలకమండలి పదేపదే ప్రకటిస్తున్నా సంస్కరణలు అమలు కార్యరూపందాల్చడంలేదనే వాదన సామాన్యభక్తుల్లో గుప్పుమంటోంది. సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు, ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు కలిగిన భక్తులు కూడా కొండపైకి చేరుకుని సమయానికి వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనికి చేరుకుంటే ఐదారుగంటలు పాటు కూర్చోబెడుతుండటం దేనికి సంకేతమనే ప్రశ్నలు భక్తుల్లో వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికీ వేకువజామున తిరుమలేశునికి జరిగే సుప్రభాతం, తోమాల,అర్చన ఆర్జితసేవలతోబాటు ఉదయం వేళ విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు ఉన్న భక్తులకు మాత్రమే సులభదర్శనమ్ లభిస్తోంది. మిగిలిన ఆర్జితసేవల భక్తులకు, సామాన్యభక్తులకు వడ్డీకాసులవాని దర్శనమ్ (మహాలఘు అమలుచేస్తున్నా)మరింత గగనంగా మారుతోంది.తాజాగా మంగళవారం ఉదయం వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ 2లో 1కంపార్టుమెంట్‌లో మాత్రమే సుమారుగా 400మంది వరకు భక్తులు ఉంటారు. వీరికి దర్శనసమయం దాదాపుగా 14గంటలు కేటాయించడం చూస్తుంటే సామాన్యభక్తుల దర్శన కష్టాలు ఏపాటివో అర్థమవుతుంది. మంగళవారం ఉదయం వేళ తిరుమలేశునికి అష్టదళపాదపద్మారాధన సేవ జరుగుతుంది. అర్ధగంట సమయం సామాన్యభక్తులను నిలుపుదలచేసినా విఐపి బ్రేక్ సమయం ముగిసిన తరువాత మధ్యాహ్నం 12గంటలకు వైకుంఠమ్ కంపార్టుమెంట్లలోని భక్తులను దర్శనానికి ఆలయంలోనికి వదలిపెట్టాలి. అయితే ఇక్కడ భక్తులను కంపార్టుమెంట్లలో గంటల తరబడి కూర్చోబెట్టేస్తుండటంతో వారి సహనాన్ని పరీక్షిస్తున్నారు. సాధారణరోజుల్లో పరిస్థితి ఇలా ఉంటే వారాంతం రద్దీరోజుల్లో, ప్రత్యేక పర్వదినాల్లో, వేసవి సెలవుల్లో సామాన్యభక్తులకు దర్శనం గగనంగా మారిపోతుంది.

**సంస్కరణలు సరే...నిర్వహణ లోపం!:** దేశం నలువైపుల నుంచి గాక విదేశాల నుంచి రోజువారీగా శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ లక్షమందివరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. వీరిలో సగానికిపైగా సామాన్యభక్తులే ఉండటం విశేషం. రోజువారీగా 25వేలవరకు 300 రూపాయలు ఆన్‌లైన్‌లో ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు , తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో రద్దీలేని రోజుల్లో రోజుకు 15వేలు, రద్దీరోజుల్లో రోజుకు 25వేల టోకెన్లు కేటాయిస్తున్నారు. ఇక మిగిలిన సేవలు, విఐపి బ్రేక్ మొత్తం దాదాపు 5వేలమంది వరకు భక్తులు ఉంటారు. మిగతా భక్తులందరూ సాధారణ సర్వదర్శనం వారే. వీరు తమ మొక్కుబడులు చెల్లించుకునేందుకు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి పలురకాలుగా నేరుగా తిరుమలకు చేరుకునేవారేనని టిటిడి వర్గాల సమాచారం. తిరుమలలో గంటకు 4వేలమందినుంచి 4,500వేల మంది భక్తులకు మహాలఘులో గోవిందుని దర్శనమ్ చేయిస్తున్నారు. ఈ లెక్కన తెల్లవారుజామున 3.30గంటలనుంచి ఉదయం 8గంటల వరకు నిరాటంకంగా 20వేలమంది పైగా సామాన్యభక్తులు వెంకన్నను దర్శించుకుంటూన్నారు. సామాన్యభక్తులు కొండకు వచ్చినా వీరైనంత త్వరగా దర్శనమ్ చేయించాలనేది టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆలోచన,తపన. ఆ దిశగా ఆలయ వర్గాలకు, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్-1,2 అధికారులకు సూచనలు చేస్తుంటారు. సామాన్యుడికి త్వరితగతిన, సులభదర్శనమ్ చేయించినరోజు దేవదేవుడి దర్శనానికి లక్షమందికిపైగానే భక్తుల సంఖ్య పెరిగినా ఆశ్చర్యపోవలసిన విషయం కాదు. గత పదిరోజులు వడ్డీకాసులవాడిని దర్శనమ్‌చేసుకున్న సంఖ్యను గమనిస్తే ఫిబ్రవరి 20వతేదీ 61,374మంది భక్తులు, 19న 79,555మంది, 18న 71,350మంది, 17న 65,633 మంది, 16న 54,469మంది,15న 66,033మందిభక్తులు మహాలఘులో ఇష్టదైవాన్ని దర్శించుకోగలిగారు.

# ఎన్ని అడ్డంకులొచ్చినా 'తగ్గేదేలే'

గ్రామానికి టిటిడికి సంబంధించి ప్రసన్న వెంకటేశ్వ రస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు సంబంధించి స్వామి అమ్మవార్లను తమ గ్రామానికి రానివ్వక తొండమాన్ పురం అనే పేరును పెట్టుకొని వేధిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ తాను మాట్లాడకూడదంటా? ఏం చేయాలి తనపైన చూడంటి పోలీసుల 'డ్రోన్స్'.తన మైకు లాక్కు న్నారు. తన సౌండ్ వాహనాన్ని అడ్డుకుంటున్నారు. అయితే తనది నటరత్న వంశం నందమూరి తారక రామారావు అందించిన' వాయిస్' జగన్‌లాంటి నాయకుల కట్టడికి లెక్క చేసేది లేదు. భయపడేది లేదు.'తగ్గేదేలే' అంటూ జనం హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

**నాడు చంద్రబాబునాయుడు అనుకొనిఉంటే :** ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో నారాచంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేసారు. అడ్డుకున్నారా? ఆంధ్ర ప్రదేశ్‌లో నేటి ముఖ్యంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షనాయకుని హోదాలో పాదయాత్ర చేసారు. అడ్డుకున్నామా? ముఖ్యమంత్రి సోదరి షర్మిల బస్సు యాత్ర చేసారు. అడ్డుకున్నామా? అంటూ లోకేష్ ప్రశ్నల వర్షం కురిపిస్తూ జనం నుంచి లేదు లేదు అంటూ కేకలతో ముందుకు సాగారు.

**తొండమాన్‌పురంలో శిలాఫలకం:** లోకేష్ పాదయాత్ర ప్రారంభించి 300 కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తొండమాన్‌చక్రవర్తి ఏర్పాటు చేసిన తొండమాన్‌పురం గ్రామంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సంబదర్భంగా మాట్లాడుతూ జనం గందరగోళంలో ఉన్నారు. రైతులు గిట్టుబాటు ధరల్లేకుండా తల్లడిల్లుతున్నారు.అభివృద్ధి అటకెక్కింది. ఉచితాలతో ఆర్థిక ప్రగతి అస్తవ్యస్తంగా మారింది. యువత ఉద్యోగాల్లేక ఊసురోమంటున్నారు. మహిళకు రక్షణ కరువైంది.వారి ఈతిబాధలను తెలుసుకోవటానికి పాదయాత్ర చేస్తుంటే జగన్ మోహన్‌రెడ్డికి' ఎందుకు భయం, ఎందుకు తన పాదయాత్రను అడుగుడుగునా అడ్డుకోవాలని ఖాకీలను పురమాయిస్తున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు.

**8 గ్రామాల్లో పర్యటన:** మంగళవారం ఉదయం శ్రీకాళహస్తి పొలిమేరల్లోంచి లోకేష్ పాదయాత్ర ప్రారంభమైంది. బూరగమానుకండ్రిగ, మిట్ట కండ్రిగ, తొండమనాడు, ఎగువ వీధి,తొండమాన్‌పురం, బొక్కసంపాళెం,సుబ్బానాయుడు కండ్రిగ, వెంకటాపురం, బండారుపల్లి గ్రామాల్లో పర్యటించి కందాడు చేరుకొని రాత్రి బస చేసారు. ఆయనతో పాటు బొజ్జల సుధీర్‌రెడ్డి, బొజ్జల బృందమ్మ, తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి పరసారత్నం జిల్లా అధ్యక్షుడు నరసింహా యాదవ్, స్థానిక నాయకులు ముని రాజానాయుడు, రంగినేని చెంచయ్యనాయుడు, రవీంద్రరెడ్డి, రెడ్డివారి గురువారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కామేష్‌యాదవ్, ఎంఎల్‌సి దీపక్‌రెడ్డి, గాలి భానుప్రకాష్, శ్రీధర్ వర్మలు ఉన్నారు.

## వారం - వర్జ్యం

**22-2-2023 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం

విదియ ఉ.09-16; పూర్వాభాద్ర ఉ.09-57

వర్జ్యం రా.07-08 ల 08-39

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** మనోవేదనకు లోనవుతారు. వృత్తి ఉద్యోగాల్లో వ్యతిరేకతలుంటాయి.

**వృషభం:** శుభకార్యాలకు అనుకూలం. ఆర్థికంగా బాగుంటుంది.

**మిథునం:** వృత్తి ఉద్యోగాల్లో ప్రతికూలతలుంటాయి. వృథా ఖర్చులుంటాయి.

**కర్కాటకం:** ఉద్యోగులతో మనస్పర్థలు వచ్చే అవకాశాలున్నాయి.

**సింహం:** ప్రయాణాలు లాభిస్తాయి. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**కన్య:** ప్రయత్నాలు ఫలించే అవకాశం. వృత్తి వ్యాపారస్తులకు లాభదాకయంగా ఉంటుంది.

**తుల:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. అన్ని వ్యవహారాల్లో విజయం.

**వృశ్చికం:** ఉద్యోగులకు బాగుంటుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**వృశ్చికం:** ఉద్యోగులకు బాగుంటుంది. వృత్తి వ్యాపారులకు లాభాలుంటాయి.

**మకరం:** కుటుంబ సమస్యలు తీరి ప్రశాంతత ఏర్పడుతుంది. ధన లాభం.

**కుంభం:** బుద్ధి చాంచల్యం. ఆరోగ్య సమస్యలుంటాయి. రుణాలు లభిస్తాయి.

**మీనం:** ధన నష్టసూచనలున్నాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి ప్రతికూలతలు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో విజయం సాధిస్తాం!

### క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్

**తిరుమల,ఫిబ్రవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా మార్చి 1నుండి జరిగే టెస్టుకు సిద్ధమయ్యానని, ఈటెస్టులో విజయం సాధిస్తానని టీమిండియా క్రికెటర్ సూర్యకుమార్యాదవ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఇప్పటికే రెండు టెస్టుల్లో ఆడి పోటుదక్కించుకున్నానన్నారు.మార్చి 1నుండి జరిగే మూడో టెస్టుకు ముందు తిరుమల ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ఆశీస్సులందుకున్నానని తెలిపారు. టీమిండియా క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్ మంగళవారం ఉదయం వివిఐపి ప్రారంభదర్శనాల్లో కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారిని దర్శించుకున్న యాదవ్కు రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్తో సెల్ఫీలు తీసుకునేందుకు, చూసేందుకు అభిమానులు, భక్తులు ఉత్సాహం చూపారు.



## త్వరలో ఎస్వీగోశాలలో యంత్రాల సాయంతో పాలు పితికే విధానం!

### టిటిడి డెయిరీ ఏర్పాటుకు పరిశీలన

**తిరుమల,ఫిబ్రవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి దేశీయ గోవుల నుంచి పాలు,పెరుగు, నెయ్యి సొంతంగా తయారుచేసుకునే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం అడుగులేస్తోంది. ఇందులో భాగంగా గోశాలలోని దేశీయ ఆవుల నుంచి యంత్రాల సాయంతో సులువుగా పాలు పితికే విధానాన్ని అమలుచేయడానికి తాజాగా పూణే సమీపంలోని మందార్లో ఉన్న పరాగ్ డెయిరీకి చెందిన భాగ్యలక్ష్మి డెయిరీ ఫామ్ను మంగళవారం టిటిడి జెఇఒ సదాభార్గవి, సివి నాగేశ్వర్రావు, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథరెడ్డి, ఎస్వీపశువైద్య విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకుడు డాక్టర్ వెంకటనాయుడుల బృందం పరిశీలించింది. టిటిడి సొంతంగా డెయిరీని ఏర్పాటుచేసే దిశగా వేస్తున్న అడుగుల్లో భాగంగా దేశంలోని అత్యుత్తమ దేశీయ గోశాలలు, డెయిరీల పనితీరును పరిశీలిస్తున్నారు. పూణేలోని భాగ్యలక్ష్మి డెయిరీ ఫామ్ గోశాలలో గోవుల నుంచి అత్యధిక పాల ఉత్పత్తికి అనుసరిస్తున్న విధానాలను క్షేత్రస్థాయిలో గమనించారు. తక్కువ సిబ్బందితో మంచి ఫలితాలు సాధిస్తుండటం, డెయిరీ నిర్వహణ, సాంకేతిక వ్యవస్థ, ఖర్చు తదితరవివరాలన్నీ నివేదికగా తీసుకున్నారు. త్వరలోనే ఎస్వీ గోశాలలో ఈ విధానం అమలుచేసే దిశగా కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలుస్తోంది.

## ఆర్జితసేవల టిక్కెట్లు కోటా మళ్లీ పాతవిధానమే!

### 3నెలల టిక్కెట్లు నేడు ఆన్లైన్లో విడుదల



**తిరుమల,ఫిబ్రవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి రోజువారీ,వారాంతపు ఆర్జితసేవలను సామాన్యభక్తులు సులభంగా అందుకునేందుకు వీలుగా ఒకేసారి మూడునెలల(మార్చి, ఏప్రిల్,మేనెల) కోటా బుధవారం(నేడు)సాయంత్రం 4గంటలకు ఆన్లైన్లో విడుదలచేస్తున్నారు. ఈ సేవా టిక్కెట్లు ఆన్లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో,కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన లైన్లైన్లో భక్తులు నేరుగా బుక్చేసుకునే సదుపాయం కల్పించారు. సామాన్య భక్తులుకూడా గోవిందుని సేవా టిక్కెట్లు బుక్చేసుకునేందుకు వీలుగా నేటి సాయంత్రం 4గంటలకు ఆన్లైన్లో కల్యాణోత్సవం, ఊంజల్సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు ఉన్నాయి. మిగిలిన సుప్రభాతం,తోమాల,అర్చన, డోలోత్సవం, అష్టదళపాద పద్మారాధన, సహస్రకళశాభిషేకం, తిరుప్పావడ సేవా టిక్కెట్లు ఆన్లైన్ లక్కీడిప్ నమోదుకు నేటి ఉదయం 10గంటలకు మొదలవుతుంది. 22వతేదీ ఉదయం 10గంటల నుంచి 24వతేదీ ఉదయం 10గంటలవరకు గృహస్థులు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి. ఆన్లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో గృహస్థులకు టిక్కెట్ల కేటాయింపు జరుగుతుంది. భక్తులు 'తిరుపతిబాలాజీ. ఎపి.జివోవి,ఇన్' వెబ్సైట్ ద్వారా బుక్ చేసుకోవాలి.

# ఏపి నాకు రెండో ఇల్లు

### సిఎం జగన్ కుటుంబ సభ్యుని మాదిరిగా ఆదరించారు, వీడ్కోలు సభలో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

**విజయవాడ,ఫిబ్రవరి21, ప్రభాతవార్తప్రతినిధి:** వినూత్న ఆలోచనా విధానాలతో సంస్కరణలతో ప్రగతి దిశలో ముందుకు సాగుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో తన కీలక భాగస్వామిగా ఉండటం సంతోషాన్ని,సంతృప్తిని కలిగించిందని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ వ్యాఖ్యానించారు.మూడున్నరేళ్లపాటు గవర్నర్గా ఆంధ్రప్రదేశలో ప్రజాభిమానంతో కొనసాగడం మరువలేనిదన్నారు.తన జీవితంలో ఇదో అతి ప్రాముఖ్యమైన ఘట్టమన్నారు.మంగళవారం విజయవాడ ఎ వన్ కన్వెషన్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం తరపున గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్కు ఘనంగా వీడ్కోలు,సన్మాన కార్యక్రమం జరిగాయి. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ బదిలీపై చతీష్ఘడ్కు వెళ్తున్నారు.ఈ సభలో ముఖ్యమంత్రి జగన్ ఆయనను ప్రభుత్వం తరపున ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందించారు. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ తన అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ మాట్లాడుతూ తన



గవర్నర్ను వీడ్కోలు సభలో సత్కరించి, జ్ఞాపికను అందజేసిన సిఎం జగన్

పట్ల అపార గౌరవంతో అనేకాంశాల్లో సహకరించిన ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి జగన్ తనపట్ల చూపిన ప్రేమాభిమానాలు మరువలేమన్నారు.ఆయా అంశాల్లో ఆయన మార్గదర్శనం చేసినప్పుడు విన్నారన్నారు.ఆంధ్రప్రదేశ్ తనకు రెండో ఇల్లు అన్నారు. తనను జగన్ కుటుంబ సభ్యుని మాదిరిగా అభిమానించారన్నారు. రాష్ట్రాన్ని వదిలి వెళ్తున్నందుకు తనకెంతో బాధగా ఉందన్నారు. తన జ్ఞాపకాల్లో రాష్ట్రంతో ఉన్న అనుబంధం, అనుభూతులు శాశ్వతం నిలిచి వుంటాయన్నారు. తనకు మరో టాస్క్గా చతీష్గడ్ గవర్నర్ పదవిని అందించారన్నారు.ప్రజాస్వామిక వ్యవస్థ,రాజ్యాంగం అప్పగించిన బాధ్యతలను నిర్వర్తించడంలో సంతృప్తి ఉంటుందన్నారు. రాష్ట్రంలో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు.ఏపీ ప్రజలు తన పట్ల చూపించిన ఆదరణ, తమ సొంత మనిషిగా గుర్తించిన విధానం తన మదిలో చిరస్థాయిగా నిలిచి ఉంటాయన్నారు. సీఎం జగన్కు మంచి భవిష్యత్తు ఉందన్నారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ సభాపూర్వకంగా ఘనంగా వీడ్కోలు పలికారు.

# మూడు బఫర్ గోడౌన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు

### జిల్లా సివిల్ సప్లయిస్ డిఎం గణేష్కుమార్

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో 14 మండల లెవిల్ సివిల్ సప్లయిస్ గోడౌన్లకు సకాలంలో నిత్యావసర వస్తువులు చేరడానికి ముందు నిల్వ చేయడానికి మూడు బఫర్ గోడౌన్ల అవసరమని ఉన్నతస్థాయి అధికారులకు ప్రతిపాదనలను పంపామని జిల్లా సివిల్ సప్లయిస్ డియం గణేష్ కుమార్ అన్నారు. మంగళవారం సాయంత్రం రాజవొమ్మంగి మండలం జెడ్డంగిలో ఉన్న మండల లెవిల్ సివిల్ సప్లయిస్ గోడౌన్ను డియం గణేష్కుమార్, జిల్లా పౌరసరాల అధికారి ఆర్.శివప్రసాద్ తనిఖీలను నిర్వహించారు. అన్ని డిపోలు, స్కూల్స్, అంగన్వడీ కేంద్రాలకు పంపడానికి అవసరమైన నిత్యావసర వస్తువులు నిల్వ, నాణ్యతలు చూసి రికార్డులను పరిశీలించారు. 28 తేదీలోపు మండలంలో గల అన్ని డిపోలకు నిత్యావసర సరుకులు చేరాలని గోడౌన్ సూపరిండెంట్ రౌతు శ్రీనివాసరావును డిసియస్ఓ ఆదేశించారు. జెడ్డంగి సచివాలయాన్ని డిసియస్ఓ శివప్రసాద్ తనిఖీ చేసి రేషన్కార్డుల కోసం వచ్చే అర్జీలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని, సమస్యలను జిల్లాస్థాయికి రాకుండా సచివాలయ పరిధిలో పరిష్కరించేలా చూడాలని జెడ్డంగి విఆర్వో సీతారపు నానాజీను ఆదేశించారు. అనంతరం ప్రభాత వార్తతో డియం గణేష్కుమార్ మాట్లాడుతూ రంపచోడవరం, పాడేరు, అరకు ప్రాంతాల్లో ఒక్కో ప్రాంతంలో మూడు ఎకరాల విస్తీర్ణంలో 3వేల టన్నుల సివిల్ సప్లయిస్ నిత్యావసర వస్తువులను నిల్వచేసే విధంగా బఫర్ గోడౌన్ల నిర్మించడానికి



జెడ్డంగిలో సివిల్ సప్లయిస్ గోడౌన్ను తనిఖీ చేస్తున్న జిల్లా అధికారులు

ప్రతిపాదనలను పంపామన్నారు. అల్లూరి జిల్లా పౌరసరఫరా అధికారి ఆర్.శివప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో గల 22 మండలాల్లో 2లక్షల 93 వేల రేషన్కార్డులు ఉన్నాయని అన్నారు. జిల్లాలో 671 డిపోలు, స్కూల్స్, అంగన్వాడీ కేంద్రాలకు కలిపి6వేల మెట్రిక్ టన్నుల బియ్యం, 160టన్నుల పంచదార, 280 టన్నుల కందిపప్పును అందిస్తున్నామన్నారు. జిల్లాలో 6 వేల మెట్రిక్ టన్నుల బియ్యంకు 3 వేల మెట్రిక్ టన్నుల బియ్యం యం.యల్. యస్.పాయింట్లకు చేరిందన్నారు. మార్చి ఒకటో తేదీ నుండి ప్రతీ కార్డుదారుని కిలో గోధుమ పిండి రూ.16లు వంతున ఇస్తామన్నారు. ప్రతీ విద్యార్థికి వారానికి మూడు రోజులు వంతున రాగి జావను ఇచ్చే కొత్త కార్యక్రమం మార్చి 2 తేదీ నుండి ప్రారంబమవుతుందని అన్నారు. ఒక్కో విద్యార్థికి 10 గ్రా.రాగి పిండి, 10 గ్రా.బెల్లం, 130 యం.యల్ నీటితో కలిపి తయారు చేసిన రాగి జావను అందించడం జరుగుతుందన్నారు. వారానికి మూడు రోజులు వేరుశనగలఅచ్చులు, మరో మూడు రోజులు రాగి జావ అందిస్తారన్నారు. ఇప్పటికే 21 వేల టన్నుల రాగి పిండి పెందుర్తి గోడౌన్కు వచ్చిందన్నారు. జిల్లాలో 22 పెట్రోల్ బంకు ఉన్నాయన్నారు. పెట్రోల్ బంకులు వద్ద త్రాగునీరు, మరుగుదొడ్లు, పెట్రోల్ బంకు పనితీరుని ప్రతీ మండల తహాశీల్ధారు, పెట్రోల్ బంక్ సేల్స్ మేనేజర్ సంయుక్తంగా తనిఖీ చేసి ప్రత్యేక యాప్లో గుర్తించిన అంశాలను తహాశీల్ధారు అప్లోడ్ చేయాలన్నారు. జిల్లాలో 221 యం.డి.యు వాహనాల ద్వారా అన్ని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి అవసరమైన నిత్యావసర వస్తువులను అందించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో డియం గణేష్కుమార్, డియస్సిఓ ఆర్. శివప్రసాద్, గోడౌన్ సూపరిండెంట్ రౌతు శ్రీనివాసరావు, విఆర్వో సీతారపు నానాజీ పాల్గొన్నారు.

## గృహసారథులు బాధ్యతగా పని చేయండి: మంత్రి అంబటి రాంబాబు

**సత్తెనపల్లి (పల్నాడుజిల్లా), ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** ఎన్నికలకు ఇంకా చాలా సమయం ఉండగానే వైఎస్సార్సీపీ అని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహాత్మకంగా పని చేస్తుందని, సుశితులైన సైన్యం ఇందుకు సమర్ధవంతంగా పని చేయాలని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని కట్టమూరు గ్రామంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల ఒక రోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులను, నాయకులను, పార్టీని గృహసర్దులను సమిష్టి కృషితో సమన్వయం చేయాలన్నారు. గృహసారథులు చిత్తశుద్ధితో పని చేసి గత మూడేళ్ళలో ఈ ప్రభుత్వం అన్ని వర్గాలకు పారదర్శకంగా అందించిన సంక్షేమ పథకాలను క్షుణ్ణంగా వివరించి వారిని చైతన్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మార్చి నెల 18వతేదీ నుంచి ఇంటింటికి వెళ్ళే కార్యక్రమం ప్రారంభంఅవుతుందని అందుకు సిద్ధంగా ఉండాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఈ స్థాయిలో సంక్షేమ పథ కాలను



ఇంత పారదర్శకంగా అందించలేదని ఈ విషయాన్ని గమనించాల న్నారు. సమావేశంలో రూరల్ మండల పార్టీ కన్వీనర్ రాయపాటి పురుషోత్తం, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్రెడ్డి, ఎంపిపి షేక్.ఎలవర్తిపాటి జైబూన్బి, జెడ్పీటీసీ సభ్యురాలు సంకటి నాగే శ్వరమ్మ, జేసిఎస్ మండల ఇన్చార్జి చిలకా జైపాల్, కర్లకుంట్ల వెంకటేశ్వర్లు, నందిగం ఎలమంద, మందడపు పృధ్వీరాజ్, గాబ్రియేల్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి నారాయణపై తొందరపాటు చర్యలొద్దు: హైకోర్టు

**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రస్తుత రాజధాని ప్రాంతంలో అసైన్డ్భూముల కొనుగోలు ఆరోపణల నేపథ్యంలో 2020లో సీఐడీ నమోదు చేసిన కేసులో మాజీమంతి నారాయణపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఏపీ హైకోర్టు ఆదేశించింది.410నిబంధనలు అనుసరించాలని సీఐడీ పోలీసులకు స్పష్టం చేసింది. ఆ మేరకు న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణ మూడు వారాలకు వాయిదా వేసింది.రాజధాని ప్రాంతంలో అసైన్డ్ భూములను కొనుగోలు చేసారనే ఆరోపణలతో వైకాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ ఆళ్ల రామకృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐడీ 2020లో కేసు నమోదు చేసింది.సీఐడీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ మాజీ మంత్రి నారాయణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.

## అమరరాజాకు జారీ చేసిన సంజాయిషీ నోటీసుల విషయంలో తదుపరి చర్యలు కొనసాగించవచ్చు: సుప్రీంకోర్టు

**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** అమరరాజా బ్యాటర్స్ సంస్థకు జారీ చేసిన సంజాయిషీ నోటీసుల విషయంలో తదుపరి చర్యలు కొనసాగించ వచ్చు నని భారతదేశ అత్యున్నత న్యాయస్థానం(సుప్రీంకోర్టు) స్పష్టం చేసింది.ఇదే సందర్భంలో ఆ సంస్థ వాదనలు వినాలని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి(ఏపీపీసీబీ)కి సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. వాదనలు విని నిర్ణయం తీసుకున్న తరువాత అమలు చేయడాన్ని నాలుగు వారాలు నిలిపివేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. తెలుగుదేశం పార్టీ ఎంపీ గల్లా జయదేవ్కు చెందిన అమరరాజా బ్యాటరీస్కు పీసీబీ గత ఏడాది ఫిబ్రవరిలో జారీ చేసిన రెండు షోకాజ్ నోటీసులపై చట్టప్రకారం ముందుకు వెళ్ళవచ్చునని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఆ కంపెనీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది.జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ బేలా ఎం.త్రివేదితో కూడిన సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం ఈ పిటిషన్ను విచారించింది. అమరరాజా కంపెనీ తరుపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహతీ వాదిస్తూ 1985 నుంచి ఏపీలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇప్పటి వరకు ఎటువంటి సమస్య తలెత్తలేదని వివరించారు.ప్రతి పక్ష ఎంపీకి చెందిన ఈ పరిశ్రమలో ఏడాదిన్నర కాలంలో 34సార్లు తనిఖీలు నిర్వహించారన్నారు.పరిశ్రమలో ఎటువంటి లోపాలు లేవని ఐఐటీ మద్రాస్ కూడా నివేదిక ఇచ్చిందన్నారు.అయినప్పటికి పరిశ్రమ మూసివేతకు షోకాజ్ నోటీసులు జారీ చేసారని వివరించారు.పరిశ్రమ మూసివేతకు గతంలో నోటీసులు జారీ చేస్తే కోర్టు వాటిని సస్పెండ్ చేసిందని అత్యున్నత న్యాయస్థానంలో ప్రస్తావించారు. పరిశ్రమ ప్రతి పక్ష పార్టీ నేతలకు చెందినంత మాత్రం చేత ఇలా ఎలాచేస్తారని పిటిషనర్ తరపు న్యాయవాది ప్రశ్నించారు. రాజకీయ నేపథ్యం ఏదైనా చట్ట ప్రకారం ముందుకు వెళ్ళాలి కదా? అని ధర్మాసనం ప్రశ్నించింది.పీసీబీ, రాష్ట్ర ప్రభుత్వం చట్టప్రకారం వ్యవహరించడంలేదని న్యాయవాది రోహత్గీ బదులిచ్చారు.నోటీసులు మీద నోటీసులు ఇస్తుంటే ఎన్ని సార్లు ఇబ్బందులు ఎదుర్కోవాలని వివరించారు.షోకాజ్ నోటీసులపై ఎందుకు సవాలు చేసారని ధర్మాసనం ప్రశ్నించింది.గతంలో ఇచ్చిన షోకాజ్ నోటీసుల్లో ఉన్న అంశాలనే తదుపరి నోటీసుల్లో పేర్కొన్నారని తెలిపారు.షోకాజ్ నోటీసుపై తదుపరి ఎటువంటి చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టు స్టే విధించింది.మూడునెలల పాటు కొనసాగించి ఆలోగా నిర్ణయం తీసుకోవాలని హైకోర్టుకు సూచించాలని విజ్ఞప్తి చేసారు. ఏపీపీసీబీ తరపున అదనపు సొలిసిటర్ జనరల్ నాదకర్ణి వాదిస్తూ తనిఖీలు నిర్వహించి నివేదిక అందించాలని హైకోర్టు ఆదేశించిందని తెలిపారు.కోర్టు ఆదేశాలను అనుసరించి నివేదికను అందించామన్నారు.తాము ఏం చేస్తున్నామనేది హైకోర్టు ముందు పెడుతున్నట్లు స్పష్టం చేసారు.వాద,ప్రతి వాదనలు విన్న మీదట అమరరాజా బ్యాటర్స్ సంస్థకు జారీ చేసిన సంజాయిషీ నోటీసుల విషయంలో తదుపరి చర్యలు కొనసాగించవచ్చునని సుప్రీం కోర్టు పేర్కొంది.



రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకుంటున్న హోంమంత్రి తానేటి వనిత

## శివయ్య సేవలో హోంమంత్రి వనిత

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలను మంగళవారం రాహుకాల సమయంలో రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత జరిపించుకున్నారు. ఆమె రాక సందర్భంగా డివైయస్పి విశ్వనాథం, సిఐ అంజూ యాదవ్లు పకడ్బందీగా బందోబస్తును ఏర్పాటు చేసారు.ఆలయంలో నిర్వహించే ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు ఆమెకు సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులు పూజలు జరిపించారు.హోం మంత్రికి స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఏర్పాట్లు చేసారు. ఆయనే స్వయంగా ఏర్పాట్లు పర్యవేక్షించారు.పూజల అనంతరం ఆమెకు అంతరాలయ దర్శనాలు, గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ఆశీర్వదించారు.ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు, ఆలయ ఇఓ వికె సాగర్బాబులు స్వాగతం పలికారు. ఏర్పాట్లును ఎఇఓ సతీష్మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, నాగభూషణం తదితరులు పర్యవేక్షించారు.

# కమనీయం గౌరీ శంకరుల కల్యాణం

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** మహాశివరాత్రి అంటే శ్రీకాళహస్తిలో పండగ వాతావరణమే. ప్రతి ఒక్కరు తమ ఇంటిలో ఉత్సవంలా నిర్వహించటం ఆనవాయితి. ఈ ఏడాది శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఇఓ వి కె సాగర్బాబుకు గతంలో కన్నా భిన్నంగా నిర్వహించాలని భావించారు. అందుకు చర్యలు తీసుకున్నారు. ప్రణాళికలు రచించుకున్నారు. విజయం సాధించారు. శ్రీకాళహస్తిలో వెలసిన గౌరీ శంకరుల కళ్యాణోత్సవం సంప్రదాయబద్ధంగా మంగళవారం వేకువజామున జరిగింది. వేలాది మంది భక్త జనులు విఐపిలు వీక్షిస్తుండగా దేవదేవుని కళ్యాణం కన్నుల పండువగా సాగింది. వేద పండితుల మంత్రోచ్ఛారణలతో ఆలయ ప్రాధానార్చకుల మంత్రాలతో భోళాశంకరుని మాంగల్యధారణ శాస్త్రోక్తంగా భావి తరాలకు హిందూ సంప్రదాయంలో వివాహానికి గల ప్రాధాన్యతను తెలియజేస్తూ కార్యక్రమాలను నిర్వహించారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామి అమ్మవార్ల కళ్యాణానికి ఎంతోప్రాముఖ్యత ఉంది. ఈ కళ్యాణంతో పాటు అనాదిగా నిరుపేదలు,మొక్కులు కల్గిన వారు ప్రేమజంటలు రెండవ పెళ్ళి చేసుకోవాలనుకునే వారు పాల్గొని స్వామి అమ్మవార్ల మాంగల్య ధారణ సందర్భంగా వివాహం చేసుకోవటంఆనవాయితి. ఈ అనవాయితిఈ ఏడాది కూడా సాగింది. అయితే కొంత కాలం దొంగపెళ్ళిళ్ళు విచ్చల విడిగా జరుగుతున్నాయని గగ్గోలు పుట్టింది. తరువాత బాల్యవివాహాలకు సంబంధించి రభస చెలరేగటంతో స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవానికి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గింది. 2005వ సంవత్సరం సరాసరి ఇక్కడకు మానవహక్కుల కమీషన్ రావటంతో ఈ సమస్యకు ప్రత్యేక ప్రాధాన్యత చోటు చేసుకుంది.అప్పటి నుంచి ఇక్కడ బాల్య వివాహాల నిర్మూలనకు జిల్లా రెవెన్యూ,పోలీసు, దేవదాయశాఖ అధికారులు కృషి చేస్తున్నారు. మంగళవారం వేకువజామున జరిగిన కళ్యాణోత్సవంలో బాల్యవివాహాలు దాదాపుగా కనబడలేదనే చెప్పాలి.వివాహాలు చేసుకున్న వారంతా రెవెన్యూశాఖ అధికారుల వద్ద ధృవీకరణ పత్రాలు తెచ్చుకున్నారు. దాంతో సమస్య కనబడలేదు.



**కల్యాణం ఇలా సాగింది:** కైలాసనాధుని కళ్యాణోత్సవం అంటే శ్రీకాళహస్తి చుట్టుపక్కల జనానికి ఎంతో సంబరం తమ ఇంటిలో వివాహ సంబరం ఉన్నట్లు భావిస్తారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి తండోపతండాలుగా భక్త జనం కళ్యాణోత్సవం రాత్రి కదలి వచ్చారు. దాంతో పట్టణంలో ఎటు చూసినా భక్తజనుల సందడికనబడింది. ఈ నేపథ్యంలో బాల్యవివాహాల పీట ముడి స్వామి అమ్మవార్ల కళ్యాణానికి వచ్చే జనం తగ్గారు. అయినా స్వామి అమ్మవార్ల కళ్యాణం చూడటానికి భక్తులు సంబరపడుతుంటారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అలంకారమండపంలో శ్రీకాళహస్తీశ్వరుడుగా వెలసిన కైలాసనాధుని వధువుగా ముస్తాబు చేసారు. దేవేరి జ్ఞాన ప్రసూనాంబఅమ్మవారిని వధువుగా కన్నుల మిరుమిట్లుగోల్పునట్లు,ఇట్టె ఆకట్టుకునే విధంగా శోభాయమానంగా ముస్తాబు చేసారు.పట్టణంలోని తేరువీదిలో గల వాహనాల మండపం వద్ద స్వామి వారిని అంబారి వాహనంపై, అమ్మవారిని సింహవాహనంపై ప్రతిష్టించారు. ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. మొదట పూజల్ని ఆలయ కార్యనిర్వహణాధికారి వి కె సాగర్బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మొదటి పూజలు అందించి శ్రీకారం చుట్టారు. ముందుస్వామి వారిని పట్టణంలోని నెహ్రూవీధి వద్దకుచేర్చి తరువాత అమ్మవారి పురప్రదర్శన ప్రారంభమైంది. ముందు మేళ తాళాలు, మంగళవాయిద్యాలు కోలాటాలు గెరిగెనృత్యాలు, పంచవాయిద్యాలు, బుట్టబొమ్మల నాట్యాలు, మయూరాల ఆటలు, కీలుగుర్రాల,లంబాడ నృత్యాలు ఒక్కటేమిటే ప్రతి ఒక్కటీ ప్రత్యేకంగా కళ్యాణ మండపం వద్దకు సాగించారు.వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా, అంబారి వాహనంపై అశీనుడైప వరుడు శ్రీకాళహస్తీశ్వరుడు, సింహవాహనంపై ఆశీనురాలైప వదువు జ్ఞాన ప్రసూనాంబ దేవిల ముస్తాబు చూడటానికి వేయి కళ్ళు చాలవంటే అతిశయోక్తి కాదేమో.నాటి రాజులు అందించిన ఏడు వారాల నగలతో అలంకార గురుకుల్ రాజేష్ స్వామి అమ్మవార్లను ముస్తాబు చేయగా పరిచారకులు వింజామరలు వీస్తుండగా రాజసంగా గరళకంఠుడు కళ్యాణ వేదిక వద్దకు చేరుకున్నారు.

**చండికేశ్వరుని రాయభారం ఆకర్షణీయం:** స్వామి అమ్మవార్ల కళ్యాణం జరిగే పెండ్లిమండపం వద్ద కళ్యాణోత్సవానికి ముస్తాబు చేసారు.సంప్రదాయబద్ధంగా మామిడి తోరణాల, అరటి చెట్లు కట్టారు.వేదిక వద్ద హోమం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. స్వామి వారి అంబారి వాహనాన్నివివాహ వేదికలో నిలిపారు. స్వామి అమ్మవార్ల కళ్యాణానికి రాయబారిగా చండికేశ్వరుని రాయభారం సాగింది. చండికేశ్వరుడుగా ఆలయ పూజారి చంటి వ్యవహరించారు. దేవేరి అడవిరాజు పుత్రిక శ్మశానాధీశుని వరించటం ఆ విషయాన్ని అడవిరాజు తిరస్కరించటం లాంటి సంఘటనలను కళ్ళకు కట్టినట్లు చండికేశ్వరుడు చదివి వినిపించారు. అడవిరాజు తిరస్కరించినప్పటికీ పార్వతీ దేవి వినకుండా తాను పరమేశ్వరుని వివాహ మాడటానికి నిర్ణయించుకొనగా ఆ నిర్ణయానికి పరమేశ్వరుడు తాను శ్మశానాధీశుడని కపాలు, పాములు తనకు పూల మాలలని వివరించటం అందుకు పార్వతీ దేవి అంగీకరించే కథను మూడుసార్లురాయబారిగా వెళ్ళి రావటం కథను పండిత పామరులకు అర్థమయ్యేటట్లు చదివి వినిపించారు.

**మూడున్నర గంటలకు మాంగల్యధారణ:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి కళ్యాణంలో మాంగల్యధారణ ఘడియలు వేకువజాము ఖరారు చేసారు.ఈ మేరకు శాస్త్రోక్తంగా వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా ఆలయప్రధానార్చకులు వరదా గురుకుల్ అమ్మవారి పల్లకిపై డాక్టర్ స్వామి నాధన్ గురుకుల్ స్వామి పల్లకిపై ఉంటూ స్వామి వారు అందించిన మాంగల్యాన్ని అమ్మవారి మెడలో ధరింపజేసే కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఉభయదారులు కైకాల వారి సంఘం, తమిళనాడులోని తిరవళ్ళూరు జిల్లాలోని కొళవెళత్తూరుకు చెందిన సెంగుందర్ సంఘానికి చెందిన వారు,ఆలయ కార్యనిర్వహణాధికారి వి కె సాగర్బాబు దంపతులు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. ముఖ్యఅతిధిగా మంత్రి ఆర్కె రోజా బిజెపికి చెందిననాయకులు ఉత్సవాల ఇన్చార్జి లోకేష్రెడ్డి, ఇఇ మురళీధర్రెడ్డి, ఎఇఇ,రాజేశ్వరి ఇన్స్పెక్టర్ రఘునాధరెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్స్ హరియాదవ్, సుదర్శనం పాల్గొన్నారు. కళ్యాణోత్సవం అంగరంగవైభంగా సాగింది. ఈసందర్భంగా డివైయస్పి విశ్వనాధం, సిఐ అంజూ యాదవ్,ఎస్ఐ తిమ్మయ్య వారి సిబ్బంది బందోబస్తుతో పాటు బాల్యవివాహాల నిర్వహణను ప్రత్యేకంగా పర్యవేక్షించారు.



## రుద్రాక్షల పల్లకిలో స్వామి అమ్మవార్ల దర్శనం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం స్వామిఅమ్మవార్లు రుద్రాక్షల పల్లకిలో భక్త జనులకు దర్శనమిచ్చారు.సోమవారం రాత్రి నుంచి పట్టణంలో ఎటు చూసిన భక్తులే స్వామి అమ్మవార్ల వివాహ వేడుకల్లో పరవశించారు. మంగళవారం వేకువ జామున జరిగిన వివాహానికి భారీ ఎత్తున కానుకలు సమర్పించారు. ఉదయం నూతనవధూవరులు భక్తుల నీరాజనాల్ని అందుకుంటూ హారతులందుకుంటూ ముందుకు సాగారు.బాబూ అగ్రహారం, నగరి వీధి, బజారు వీదుల్లో భక్తుల నుంచి హారతులందుకుంటూ ఉదయం 9గంటలకు బిక్షాల గాలిగోపురం పక్కనే ఉన్నఏనుగుల మండపం వద్దకు చేర్చారు. అక్కడ సంప్రదాయ డోలు, సన్నాయి కళాకారులు ఆదమరచి నాట్యాలు చేస్తూ ఆలయానికి చేర్చారు. ఆలయం నుంచి బోయిలు మోసుకుంటూ పట్టణంలో ఊరేగింపు సాగించారు. స్వామి అమ్మవార్లు రుద్రాక్షలపల్లకిల్లో పయనిస్తుండగో రుద్రాక్షల కదలిక శివ శివా అన్నట్లు' వినబడింది. ఉత్సవాల్ని నాలుగుమాడావీధులతో పాటు బాబూఅగ్రహారం మీదుగా సాగించారు.

## ముదిరాజ్లను ఓటు బ్యాంకుగా చూస్తున్న పార్టీలు

### అఖిల భారత ముదిరాజ్ మహాసభ మండిపాటు



**తిరుపతి ప్రెస్క్లబ్,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రాజకీయ పార్టీలన్నీ ముది రాజ్ కులస్తులను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నాయి తప్ప తమ సామాజిక వర్గానికి చేసిన మేలంటూ ఏమీ లేదని అఖిల భారత ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు గూడల వెంకటాచలం ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ జనాభాలో అత్యధికంగా ఉంటూ బిసిల జనాభాలో నాల్గవ స్థానంలో ఉన్న ముదిరాజ్లకు ఏ రాజకీయపార్టీ నుండి ఆదరణ లభించడంలేదని వాపోయారు.ముదిరాజ్లు విద్యపరంగా,ఆర్థికంగా, సామాజికంగా,రాజకీయంగా వెనుకబడిఉన్నారన్నారు. జిల్లాలోని సత్యవేడు నియోజక వర్గం లో 45వేల జనాభా ఉన్నా,స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి అది ఎస్సీ రిజర్వ్గానే ఉందన్నారు. జనాభా దామాషా ప్రకారం అతి తక్కువ జనాభా కలిగిన కొన్ని బిసివర్గాలకు ఎమ్మెల్సీలు,నామినేటెడ్ పదవులు ఇచ్చి గౌరవిస్తున్నారన్నారు. రాష్ట్రంలో 29లక్షలు ఉన్న ముదిరాజ్లకు ఏ పదవి ఇచ్చి మా జాతి గౌరవాన్ని కాపాడారో ఇప్పుడున్న ప్రధాన రాజకీ పార్టీలు చెప్పాలన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో తమను ఏ పార్టీ గౌరవిస్తుందో వారికేపూర్తి సహకారమన్నారు.


వార్త

మనలో లోపాలే లేవనుకోవడానికి మించిన తప్పిదం మరొకటి లేదు.
-కార్లైల్

## ఐరాస ప్రక్షాళనే విశ్వశాంతికి మార్గం!

రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సోమవారం అకస్మాత్తుగా ఉక్రెయిన్‌లో ప్రత్యక్షమయ్యారు. రష్యా, ఉక్రెయిన్‌పై దాడి ఆరంభించి దాదాపు యేడాది కావస్తున్న తరుణంలో సంఘీభావ సంకేతాలు ఇవ్వడంతో జోబైడెన్ ఉక్రెయిన్ రాజధాని కీవ్ చేరుకున్నట్లు చెప్తున్నారు. కీలకమైన యుద్ధ సమయంలో అమెరికా అధ్యక్షుడు ఉక్రెయిన్‌లో పర్యటించడం వెనుక ఆ దేశానికి మద్దతు ఇస్తున్న దేశాలను ఐక్యంగా ఉంచడం కోసం ఈ పర్యటన ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు. రానున్న రోజుల్లో రెండువైపుల నుంచి యుద్ధం తీవ్రతరం అవుతున్న అంచనాలు వెలువడుతున్నాయి.గత యేడాదిగా సాగుతున్న ఈ పోరును అత్యంత కిరాతకం, అన్యాయమైన యుద్ధంగా అభివర్ణించారు. అమెరికా ఉక్రెయిన్‌తో కలిసి ఉండని ప్రకటిస్తూ హోవిట్జర్ షెల్స్ యాంటీ ట్యాంక్ మిసైల్స్ ఎయిర్ సర్వైలెన్స్ రాడార్లు తదితర యుద్ధసామాగ్రితోపాటు 50 మిలియన్ డాలర్ల అదనపు సహాయాన్ని కూడా ప్రకటించారు.తమకు చేసిన వాగ్దానాల మేరకు ఆయుధాలను అందించాలని జెలెన్స్కీ మిత్రపక్షాలను కోరారు. అన్నింటికంటే ముఖ్యంగా యుద్ధ విమానాలను అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇక ఉక్రెయిన్‌కు త్వరగా ఫిరంగిగుళ్లను అందించేందుకు యూరోపియన్ యూనియన్ మార్గాలను అన్వేషించాలని ఈయూ దౌత్యాధికారులు కోరారు. ఇందులో ఏమాత్రం లోపం జరిగినా ఈ యుద్ధంలో ఉక్రెయిన్ ఓటమిపాలయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. మొత్తం మీద ఉక్రెయిన్‌లో జోబైడెన్ పర్యటన యుద్ధమేఘాలను మరింత కమ్ముకునేలా చేస్తాయని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. అయితే ఇంత జరుగుతున్నా విశ్వశాంతికోసమే ఆవిర్భవించిన ఐక్యరాజ్యసమితి యుద్ధనివారణ విషయంలో పటిష్టమైన చర్యలు,చొరవ చూపలేకపోతున్నదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పుడేకాదు ఎన్నో విషయాల్లో ఐక్యరాజ్యసమితి తన నిస్సహాయతను వ్యక్తం చేస్తూ మౌనంగా ఉండిపోవడం వల్ల అసలు ఐరాస లక్ష్యానికి దూరమవుతుందనే వాదనలు వినిపిస్తున్నాయి. భారత సరిహద్దులను ఉల్లంఘించి ప్రాంతాలను చైనా ఆక్రమించినప్పుడు ఐక్యరాజ్యసమితి మౌనం వహించిందనే చెప్పొచ్చు. ఆఫ్ఘాన్ పరిణామాలు, కాశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్ దుశ్చర్యల గురించి స్పష్టంగా తెలిసినా మౌనంగానే ఉండాల్సివస్తున్నది. అన్నింటికంటే ముఖ్యంగా వీటో అధికారం కలిగిన దేశాలు తమ రాజకీయ, ఆర్థిక ప్రయోజనాల కోసం వివిధ సందర్భాల్లో మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్న దేశాలకు తమ మద్దతును అందిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా రోహింగుల సమస్యకు మద్దతు ఉన్నా పరిష్కరించడంలో ఐరాస వైఫల్యాన్ని చైనా, రష్యా, మయన్మార్ మద్దతు ఇవ్వడమే కారణమనేది జగమెరిగిన సత్యం. ప్రపంచ శాంతి లక్ష్యంగా ఆవిర్భవించిన ఐరాస క్రమేణా అందుకు దూరమవుతున్నదేమోననిపిస్తున్నది. రెండోప్రపంచ యుద్ధ సమయంలో వచ్చిన జర్మనీ దాడిని నిరసిస్తూ అప్పటి అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్ట్, బ్రిటన్ ప్రధాని చర్చిల్ సంయుక్తంగా 1941లో అట్లాంటిక్ చార్టర్‌ను ప్రకటించారు. ఐరాస పునాదికి ఇది మొదటి అడుగుగా చెప్పొచ్చు. 1945జూన్26న యాభై దేశాల ప్రతినిధులు అగ్రరాజ్యంలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో ఐరాస్ చార్టర్‌పై సంతకాలు చేశారు. ఎట్టకేలకు 1945 అక్టోబరు 24న న్యూయార్క్‌లో ఐరాస కార్యరూపమైంది.అంతర్జాతీయ శాంతి, యుద్ధనివారణ వంటి సిద్ధాంతాలతో ఈసంస్థ ఆవిర్భవించింది. ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా ఏమేరకు లక్ష్యాన్ని సాధించిందంటే ఆలోచించాల్సిందే. ఐరాసలో మొత్తం 193 సభ్యదేశాలున్నాయి.భద్రతామండలిలో ఐదుశాశ్వత సభ్యదేశాలు, పది తాత్కాలిక సభ్యదేశాలను ఓటుకల్పించారు.రెండో ప్రపంచ యుద్ధం విజేతలు అయిన అమెరికా,యునైటెడ్ కింగ్‌డమ్, రష్యా,ఫ్రాన్స్‌లతోపాటు చైనాకు సైతం భద్రతా మండలిలో వీటో అధికారం కల్పించారు. ఈ అధికారాను ఉపయోగించుకొని ఆ ఐదుదేశాలు ఐరాస రూపొందించిన బిల్లునుకానీ, తీర్మానాన్ని కానీ చెల్లకుండా చేయగలుగుతున్నాయి. సైనిక బలగాలను పంపడానికి,వివిధ దేశాలపై ఆంక్షలు విధించడానికి ఈవీటో అధికారం ఉపయోగపడుతుండడమే ఎన్నోసార్లు రుజువు అయింది. శాంతిభద్రతలు పరిరక్షించడమే ధ్యేయంగా ఆవిర్భవించిన ఐరాసకు ఈ వీటో అధికారం ఆటంకంగా తయారైంది. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా తలెత్తిన ఎన్నో సంక్షోభాలను శాంతియుత మార్గాల ద్వారా పరిష్కరించలేకపోయింది ఐరాస ఎన్నోసార్లు ప్రయత్నం చేసింది. కానీ వాటి అమలుకోసం భద్రతామండలి సభ్యులతో చర్చలు తీసుకోవడానికి నిరాకరించడంతో ఫలితం లేకుండాపోయింది. వీటో అధికారం కలిగిన దేశాలు తమతమ సొంత ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నాయి. రష్యా అత్యధికంగా వీటో అధికారాన్ని ఇప్పటివరకు ఉపయోగించుకున్నది. ఆ తర్వాత స్థానంలో అమెరికా నిలుస్తుందనా ఇటీవల కాలంలో చైనా కూడా ఎక్కువగానే ఉపయోగించుకుంటున్నది. ప్రస్తుత ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేస్తూ ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న దాంబిక వర్గాన్ని నిలువరించలేకపోతున్నది. అలాగే ఇజ్రాయిల్ పూర్తి మద్దతు ఉండగా పాలస్తీనా భూభాగాలపై సాగుతున్న ఇజ్రాయిల్ దాడులను భద్రతామండలి నివారించలేకపోతున్నది. ఆనాడు పరిస్థితులకు అవసరాలను దృష్టిలోఉంచుకొని ఏర్పాటు చేసిన ఐరాసాను ప్రక్షాళన చేయాల్సిన తరుణమిది. అప్పుడే విశ్వశాంతి పరిరక్షణకు ఐరాస అడుగులు వేస్తుంది. లక్ష్యానికి చేరువవుతుంది.

రాజకీయం అనేది గొప్పకళ. పేదల నుండి ఓట్లు, సంపన్నుల నుండి నోట్లు తీసుకొని ఒకరి నుంచి మరొకరిని రక్షిస్తామని చెప్పడమే రాజకీయం.



ఆస్కార్ అమెరింగల్

మానవ మేధాశక్తి విజ్ఞానానికి సంబంధించిన సమస్యలన్నింటినీ పరిష్కరించగలదు. కాని అది మానవతా విలువల విషయంలో ఎదుర్కొనే సమస్యలకు మాత్రం సమాధానం ఇవ్వలేదు.



జిడ్డు కృష్ణమూర్తి

## ప్రజావాక్కు



### ఆగని రుణయాప్‌ల వేధింపులు

మనిషి జీవితంలో డబ్బుకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. అది అవసరాన్ని బట్టి ఎంతటివారినైనా మార్చేస్తుంది. పేద,మధ్య తరగతి ప్రజలు వారితక్షణ, స్వల్పకాలిక అవసరాలకు అప్పులను రుణయాప్‌ల ద్వారా తీసుకుంటున్నారు. సకాలంలో డబ్బులు చెల్లించినా వాళ్లని ఆ సంస్థలు వేధించడం ఏమాత్రం తగ్గడంలేదు.వాటిఆగడాలురోజురోజుకుమరింత పెరుగుతున్నాయి. యాప్‌ల ఉచ్చులో చిక్కుకొని సామాన్యులు, యువత ఎందరో బలవన్మరణాలకుపాల్పడుతున్నారు.తీసుకున్న డబ్బుకు వడ్డీతో సహా చెల్లించినా మరింత మొత్తం చెల్లించాలని బెదిరిస్తుండటంతో మానసికఒత్తిడితో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఆరు వేల రుణానికి 60వేలు చెల్లించినా ఇంకా కట్టాలని బెదిరించడంతో ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలానికి చెందిన భూక్య ఆకాష్ అనే ఇరవై ఏళ్ల యువకుడు పురుగుల మందు తాగిఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించిన తాజా ఘటనే లోన్‌యాప్ వేధింపులకు నిదర్శనం.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### మళ్లీ రాజధాని రచ్చ మొదలైంది

మళ్లీ రాష్ట్రంలో రాజధాని రగడమొదలైంది. ఈ సమస్య కోర్టులో ఉండగానే మంత్రులు తలా ఒకరకంగా హడావుడి ప్రకటనలు చేస్తున్నారు. తాటి చెట్టు ఎందుకు ఎక్కావు అంటే దూడ మేత కోసంఅన్నట్లు పొంతనలేని సమాధానాలు చెబుతున్నారు. గత ప్రభుత్వహయాంలో రాజధాని ఏర్పాటు విషయంలో అక్రమాలు జరిగాయి. కనుక రాజధానిని ఎక్కడో రాష్ట్రానికి మారుమూలన ఉన్న విశాఖపట్నంలో పెడతామంటే కుదరదు. అక్రమాలు జరిగితే తగిన చర్యలు తప్పక తీసుకోవాలి. కానీ లేడికిలేచిందే పరుగు అన్నట్లు ఇలా తొందరపాటు తరలింపుతో వేట కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేయరాదు.

-తిరుమలశెట్టి సాంబశివరావు, నరసరావుపేట

### సముచిత నిర్ణయం!

రాష్ట్రంలో పాలకపక్ష తిరోగమన, నిరంకుశ విధానాలకు అడ్డుకట్ట వేయాలన్న లక్ష్యంతో ఎంతో అనుభవం ఉన్న చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడానికి సీనియర్ నేత కన్నా లక్ష్మీనారాయణ నిర్ణయంతీసుకోవడం తప్పనిసరి. ఆహ్వానించదగిన పరిణామం.ప్రజాస్వామ్యవ్యవస్థల మనుగడప్రశ్నార్థకం అయిన ప్రస్తుత పరిస్థితుల్లోరాష్ట్రంలోని ప్రజాస్వామ్య,మౌలికశక్తులన్నీ తమ సిద్ధాంతాలను పక్కనపెట్టి రాష్ట్ర శ్రేయస్సు కోరి ఐక్యం కావాలి.ఇందుకుసానుకూలంగా ప్రతిఒక్కరూ ముందుకు రావాలి. సర్దుబాటు ధోరణితో లక్ష్య సాధనకు కృషి చేయాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### బెదిరింపులు సరికాదు!

రాష్ట్రంలో అధికారపార్టీఎమ్మెల్యేలు,మంత్రులు ఇటీవల కాలంలో వలంటీర్లను బెదిరిస్తూ మాట్లాడుతున్నారు.ప్రజలు కట్టే పన్నులతో వారికి వేతనాలు ఇస్తున్నారు. వారు అందుకు తగిన సేవలు అందిస్తున్నారు. అధికార పార్టీకి పనిచేయమని, అధికార పార్టీకి మద్దతుగా లేని వారిని గుర్తించి నయానో భయానో వారిని దారికి తీసుకురావాలని హుకుం జారీ చేయడం సిగ్గుచేటు. ప్రజలకు మేలు చేస్తే వారే ఓట్లు వేస్తారు. ఇందుకు వలంటీర్ల ద్వారా బెదిరింపులకు దిగడం వలన ఎటువంటి ప్రయోజనం ఉండదు. ఎన్నికల నాటికి ఎవరు ఏ పార్టీలో ఉంటారో ఎవరికి పార్టీ టికెట్ ఇస్తుందో, ఎవరు జైలుకు పోతారో తెలియదు. వలంటీర్లు కట్టుబానిసలు కాదు. వారికి ఆత్మాభిమానం ఉంది. తగిన సమయంలో బుద్ధి చెప్పగలరు.

-ఉప్పలపాటి రాజా, ఏలూరుజిల్లా

### ప్రభుత్వ స్థలాల కబ్జా!

పేదలకు సెంటు భూమి ఇవ్వాలంటే అధికారులు సవాలక్ష ప్రశ్నలు అడుగుతారు. కాళ్లరిగేలా కార్యాలయాల చుట్టూ తిప్పుకొంటారు. అయితే కొందరు అక్రమార్కులు ప్రభుత్వ భూములను దర్జాగా ఆక్రమించేస్తుంటే చూసి చూడనట్లు వ్యవహరించడం అధికారులకు ఆనవాయితీగా మారింది. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ భూములు బడాబాబుల కబ్జా కోరల్లో చిక్కుకున్నాయి. అధికారుల అండ, పాలకుల దండ ఉంటే చాలు ఆక్రమణకు కాదేది అనర్హం అన్నట్లుగా ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేసి సాగు చేసుకుంటున్నా పట్టించుకునే దిక్కు లేకుండాపోయింది. శివారు ప్రాంతాలు ఇప్పుడు అక్రమాలకు నెలవుగా మారుతున్నాయి. వీటిని కబ్జాదారుల కబంధహస్తాల నుండి విడిపించి అందులో ప్రభుత్వనిధులతో స్కూలు, పార్కులు, ప్రార్థనా మందిరాలు వంటి అభివృద్ధి పనులు చేపట్టాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ధాన్యం రైతులను ఆదుకోవాలి!

రాష్ట్రవ్యాప్తంగా ఇంకా రైతుల వద్ద 40 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. మరో నెలరోజులో దాళ్వాధాన్యం నూర్పిళ్లు మొదలవుతాయి. మిల్లర్లఅక్రమాలకు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం చేతులెత్తేయడంతో చాలా ప్రాంతాల్లో రైతులు దాళ్వా సాగు చేపట్టకుండానే పొలాలను బీడు పెట్టారు. ఇందువలన వ్యవసాయ కూలీలకు పని లేకుండా పోవడం, ప్రభుత్వం పరోక్షంగాఎంతోఆదాయాన్ని కోల్పోతున్నది.పాలకుల అనుభవరాహిత్యం రాష్ట్రాన్ని కోలుకోలేని దెబ్బతీసింది.

-జి. కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# శ్రీభాగ్ ఒప్పందంలో రాజధాని ప్రస్తావన లేదు!

*నాటి సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎటువంటి సవరణ ప్రతిపాదించకుండానే సంపూర్ణంగా మద్దతు ప్రకటించారు. ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఎటువంటి అభ్యంతరం తెలపని జగన్మోహన్‌రెడ్డి తాను ముఖ్యమంత్రి అయిన తర్వాత మూడు రాజధానుల పేరిట 1953 నాటి రాయలసీమ నేతల రాజకీయాలను గుర్తు చేస్తూ మరల రాజధాని విషయం వివాదస్పదం చేశారు. ఈ విషయాలు ప్రస్తావించకుండానే మంత్రి బుగ్గన రాజేంద్రప్రసాద్ శ్రీభాగ్ ఒప్పందంలో విశాఖపట్నం రాజధా నిగా ఉందని పేర్కొనడం ప్రజలను తప్పుతోవ పట్టించడమే అవుతుంది.అయినా శ్రీభాగ్ ఒప్పందం 80ఏళ్లకిందటి మాట. ఇప్పుడు ఆ ఒప్పందాన్ని నేటిరాజధాని ఎంపికతో ముడిపెట్టడం మొకాలికి, బోడుగుండుకి ముడివేసే ప్రయత్నం చేయడమే అవుతుంది.*



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ జర్నలిస్టు

ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రప్రసాద్ విశాఖపట్నం ఏకైక రాజధానిగా ఉంటుందనడమే కాకుండా శ్రీభాగ్ ఒప్పందంలో విశాఖపట్నం ఆంధ్రరాజధానిగా నిర్ణయించారని వ్యాఖ్యానం చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది.ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు ప్రస్తావన వస్తే ముందుగా గుర్తుకు వచ్చేది శ్రీభాగ్ ఒప్పందమే. అయితే నిజానికి శ్రీభాగ్ ఒప్పందంలో ప్రధానంగా ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన అంశంపైనే చర్చ జరిగింది. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోరడంలో ఆంధ్రప్రాంత నాయకుల విభేధాలు తలెత్తకూడదనే లక్ష్యం 1937 నవంబరు 16వ తేదీన ఇరు ప్రాంతాల నాయకులు ఆంధ్రపత్రిక స్థాపకులు కాశీనాథుని నాగేశ్వరరావు ఇంట్లో సమావేశమయ్యారు. కాశీనాథుని నాగేశ్వరరావు భవనం పేరు శ్రీభాగ్. మద్రాసు రాష్ట్రం నుంచి ప్రత్యేక ఆంధ్ర ఏర్పాటుకు సంబంధించి రాయలసీమ తీరప్రాంత జిల్లాలతో సహకరించాలంటే నెరవేర్చాల్సిన షరతులపై వీరు చర్చించారు. ఈ సమావేశంలో ఆనాటి ప్రముఖ నాయకులు కోటిరెడ్డి (కడప), కల్లూరు సుబ్బారావు (అనంతపురం), ఎల్. సుబ్బిరామిరెడ్డి (నెల్లూరు), కొండా వెంకటప్పయ్య (గుంటూరు), పట్టాభి సీతారామయ్య (మచిలీపట్నం), సీతారామిరెడ్డి (కర్నూలు), వెంకటప్పనాయుడు (నెల్లూరు) తదితరులు చర్చలో పాల్గొని ఒక ఒప్పందానికి వచ్చారు. దీనిని శ్రీభాగ్ ఒప్పందం అంటారు. పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం, ఆ తర్వాత ఆంధ్ర ప్రాంతంలో చెలరేగిన అలజడి నేపథ్యంలో నాటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ స్పందించి 1952 డిసెంబరు 19వ తేదీన ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. కొత్త రాష్ట్రానికి ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు విషయమై సాంకేతిక అంశాలను నిర్ణయించడానికి భారత ప్రభుత్వం నాడు రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న కె.ఎన్.వాంఛూను నియమించింది. ప్రధానమంత్రి ప్రకటన అనంతరం మాత్రమే రాజధాని నగరం గురించిన వార్తలు వెలువడ్డాయి. మద్రాసు నుంచి విడిపోయి కొత్తగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు మొదట రాజధానిగా విజయవాడనే నిర్ణయించారు. కాని, రాజధాని విజయవాడలో ఏర్పాటు చేయడం వల్ల ఒక సామాజికవర్గం ప్రాబల్యం పెరగడమేకాకుండా వారు ఆర్థికంగా స్థిరపడతారనే కారణంగా రాయలసీమలో ప్రబలంగా ఉన్న మరో సామాజికవర్గానికి చెందిన కొంతమంది ఆనాటి నాయకులు రాయలసీమలో రాజధాని ఏర్పాటు చేయాలని పట్టుపట్టారు. మద్రాసు నుంచి విడిపోయి కొత్తగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు ముందుగా నిర్ణయించినట్లుగా విజయవాడ కాకుండా కర్నూలులో ఏర్పాటు చేయడంలో వివిధ రాజకీయ కారణాలతోపాటు సామాజిక వర్గాల రాజకీయపోరు కూడా ఉందని నాడు ఆంధ్రపత్రికతో పాటు పలు పత్రికల్లో వార్తాకథనాలు వచ్చాయి.కారణాలు ఏమైనా ఆది నుంచి రాయలసీమ నేతలకు విజయవాడ పట్ల వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. మద్రాసు నుంచి విడిపోయి ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు కేంద్రప్రభుత్వం ప్రత్యేకంగా రాజధాని ఎంపిక నిమిత్తం చేసిన సర్కారియా కమిషన్ కూడా విజయవాడ పేరును రాజధానిగా సూచన చేసింది. కాని రాయలసీమ నేతలు విజయవాడ రాజధానిగా చేయడానికి ఏమాత్రం అంగీకరించకపోగా రాజధానిగా కర్నూలు పట్టణం పేరునుముందుకు తెచ్చారు. చివరకు రాజధాని ఎక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై నాటి మద్రాసు రాష్ట్ర అసెంబ్లీలో ఓటింగ్ వరకు వచ్చింది. 1953 జులై 24న అసెంబ్లీలో విభజన చట్టానికి వివిధ పార్టీలు సవరణలు ప్రతిపాదించాయి. ఈ సవరణల్లో ప్రధానమైన అంశం రాజధాని మార్పునకు సంబంధించినదే. మద్రాసు అసెంబ్లీలోని తెలుగు శాసన




సభ్యుల వరకే ఓటింగులో పాల్గొనాలని సంజీవరెడ్డి చెప్పారు. అన్ని పార్టీలూ అదేమాటకు కట్టుబడి ఉండాలని ఉద్ఘాటించాయి. ఆనాటి మద్రాసు రాష్ట్రంలో తెలుగు శాసనసభ్యులు మొత్తం 138 మంది.గౌతులచ్చన్న తిరుపతి రాజధానిగా ప్రతిపాదించగా ఆయన సవరణకు అనుకూలంగా కేవలం 13మంది సభ్యులు మాత్రమే ఓటేయడంతో అది వీగిపోయింది. ఉత్తరాంధ్ర, సాలూరు నియోజకవర్గ శాసనసభ్యులు కూనిశెట్టి వెంకటనారాయణ దొర కర్నూలు బదులు విశాఖ పట్టణాన్ని రాజధాని చేయాలని ప్రతిపాదించగా ఆ సవరణకు అనుకూలంగా 16ఓట్లు మాత్రమే వచ్చాయి. అదీ వీగిపోయినట్టు ప్రకటించారు. ఇక తరిమెల నాగిరెడ్డి విజయవాడ పేరును ప్రతిపాదించారు. వావిలాల గోపాలకృష్ణయ్య విజయవాడ, గుంటూరుల మధ్య రాజధాని ఉండాలని ప్రతిపాదించారు. చర్చ తర్వాత తరిమెల నాగిరెడ్డి తన ప్రతిపాదనను విరమించుకుని, వావిలాల ప్రతిపాదనకు మద్దతు ప్రకటించారు. వావిలాల ప్రతిపాదనపై ఓటింగ్ జరిగింది. వావిలాల సవరణకు అనుకూలంగా 62 మంది ఓటు వేశారు.వ్యతిరేకంగా 63మంది ఓటు వేశారు. వ్యతిరేకంగా చేసినవారిలో ఐదుగురు ఆంధ్రేతర ఎమ్మెల్యేలు ఉన్నారు. చెన్నపురికి చెందిన ఆంథోనీ పిళ్లై,హూసూరుకు చెందిన మునిరెడ్డి, విలాత్తిక్కులంకు చెందిన శల్లాదొరై, కేరళ ప్రాంతానికి చెందిన మరో ఇద్దరు అనాలోచితంగానో, ఉద్దేశపూర్వకంగానో ఓటింగులో పాల్గొన్నారు. వారిలో ఇద్దరు కాంగ్రెస్ వారు. ఒకరు సోషలిస్టు. ఒకరు ముస్లింలీగ్కు చెందినవారు. వారి ఓట్లను పరిగణనలోకి తీసుకోరాదని అన్ని పక్షాల నాయకులూ కోరారు. నిబంధనల ప్రకారం కేవలం ఆంధ్రప్రాంత సభ్యులు మాత్రమే ఓటింగులో పాల్గొనాల్సి ఉంది. అందువల్ల ఈ అయిదుగురు ఓట్లు మినహాయిస్తే వావిలాల ప్రతిపాదన విజయం సాధించిందని ప్రకటించాలి. కానీ స్పీకర్ వీరి వాదనలు పట్టించుకోకుండా వావిలాల సవరణ వీగిపోయినట్టుగా ప్రకటించారు.నాటి కమ్యూనిస్టు ఎమ్మెల్యే తరిమెల నాగిరెడ్డి, ఈ అన్యాయాన్ని సరిదిద్దాలని కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. వావిలాల సవరణకు ఓటేసిన వారిలో ఆంధ్ర నాయకులున్నారు. రాయలసీమ నాయకులున్నారు. ఉత్తరాంధ్ర వారూ ఉన్నారు. అర్హత లేని సభ్యుల ఓట్లను పరిగణనలోకి తీసుకుని నాటి మద్రాసు రాష్ట్రఅసెంబ్లీలో ఒక ఓటు తేడాతో రాజధాని విజయవాడ నుంచి కర్నూలుకు తరలివెళ్లింది అంటూ నాటి పత్రికల్లో వార్తా కథనాలు వచ్చాయి.తరిమిల నాగిరెడ్డి తదితర సభ్యులు రాజధాని విషయంలో ఉద్యమించాలని నిర్ణయించిన స్థితిలో నాటి ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ కోస్తానేతలను ఢిల్లీ పిలిపించి 'రాజధాని కోసం అంతగా పట్టుపట్టవద్దని' త్వరలో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల పునర్విభజన జరుగుతుంది.అప్పుడు హైదరాబాద్ రాష్ట్రాన్ని, ఆంధ్రరాష్ట్రాన్ని విలీనంచేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడుతుంది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రాజధానిగా హైదరాబాద్ ఉంటుంది అని వివరించి,సమస్య జఠిలం కాకుండా చూశారు. ఆయన చెప్పినట్లుగా భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా తెలంగాణ, ఆంధ్రప్రాంతాలు కలిసి ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దశాబ్దంపాటు సవ్యంగానే కొనసాగినప్పటికీ ఆ తర్వాత ప్రత్యేక తెలంగాణ వాదన ముందుకు వచ్చింది. ప్రత్యేక తెలంగాణ కోరుతూ 1969లో ఒక ఉద్యమం, ప్రత్యేక ఆంధ్ర కావాలంటూ 1972లో మరో ఉద్యమం వచ్చింది. ఆ ఉద్యమాలు సర్దుమణిగినా ప్రత్యేక తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో 2014 జూన్ 2న ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ విడిపోవడంతో మరల నూతన ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవించింది. కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి రాజధాని ఎంపిక విషయంలో రకరకాల ప్రచారాలు జరిగినప్పటికీ నూతన రాష్ట్రానికి విజయవాడ- గుంటూరు నగరాలమధ్యలో అమరావతి పేరిట రాజధాని ఏర్పాటుచేస్తున్నట్టు నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. నాటి సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎటువంటి సవరణ ప్రతిపాదించకుండానే సంపూర్ణంగా మద్దతు ప్రకటించారు. ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఎటువంటి అభ్యంతరం తెలపని జగన్మోహన్‌రెడ్డి తాను ముఖ్యమంత్రి అయిన తర్వాత మూడు రాజధానుల పేరిట 1953 నాటి రాయలసీమ నేతల రాజకీయాలను గుర్తు చేస్తూ మరల రాజధాని విషయం వివాదస్పదం చేశారు. ఈ విషయాలు ప్రస్తావించకుండానే మంత్రి బుగ్గన రాజేంద్రప్రసాద్ శ్రీభాగ్ ఒప్పందంలో విశాఖపట్నం రాజధానిగా ఉందని పేర్కొనడం ప్రజలను తప్పుతోవ పట్టించడమే అవుతుంది.అయినా శ్రీభాగ్ ఒప్పందం 80ఏళ్లకిందటి మాట. ఇప్పుడు ఆ ఒప్పందాన్ని నేటిరాజధాని ఎంపికతో ముడిపెట్టడం మొకాలికి, బోడుగుండుకి ముడివేసే ప్రయత్నం చేయడమే అవుతుంది. ●

# కొవిడ్ తర్వాత విద్యావ్యవస్థలో కొత్త సవాళ్లు

పి.శ్రీలక్ష్మి

కరోనా మహమ్మారి ప్రభావం ముగిసింది. కానీ అందుకు సంబంధించిన ప్రభావం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది.ముఖ్యంగా ప్రపంచ దేశాల్లోని పాఠశాల విద్యపై దాని ప్రభావం మరింతగా కనిపిస్తోంది. ఇది పాఠశాలల్లో పెరుగుతున్న విద్యార్థుల్లో సున్నితత్వం, క్రమశిక్షణ లేకపోవడమే కాకుండా హింసాత్మక ప్రవర్తన కూడా పెరిగింది. తల్లిదండ్రులు ఈ మార్పు గురించి తెలుసుకుని ఆందోళన చెందుతున్నారు. పాఠశాల విద్యలో నెలకొన్న ఈ స్తబ్దత ప్రభుత్వం, రాజకీయ నాయకులు మేల్కొవడానికి కారణం కావాలి. కానీ ఇది జరగడం లేదు. మీరా లెవిన్సన్, గత సంవత్సరం అట్లాంటిక్‌లో ప్రచురించిన వారి వ్యాసంలో ఇలా రాశారు.'కరోనా వైరస్ ఇప్పటి వరకు అమెరికన్ విద్యాచరిత్రలో అతిపెద్ద అంతరాయం కలిగించింది' అమెరికా ప్రజలపై కొవిడ్ పట్టు సడలించినా కానీ పాఠశాల విద్యసాధారణ స్థితికి రాలేదు. ఉపాధ్యాయులు, విద్యార్థుల ప్రవర్తనలో మరిన్ని మార్పులు చోటు చేసుకున్నాయి.పాఠశాలల్లో హాజరు నమోదు తగ్గుదల ఇందుకు నిదర్శనం. కొవిడ్‌కిముందు మొత్తం విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లలో 11 లక్షల మేరతగ్గాయి.ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరని ఈ పిల్లల్లో 26 శాతం మంది ఇంటి విద్యను ఇష్టపడుతుండగా, 14 శాతం మంది పిల్లలు ప్రైవేట్ పాఠశాలల్లో చేరారని ఒక పరిశోధనలో తేలింది. మిగిలిన 34 శాతం మంది పిల్లలను గుర్తించడం కష్టంగా మారింది. వారిలో చాలామంది బడి మానేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి. రాబోయే సంవత్సరాల్లో జననాల రేటు తగ్గడంవల్ల పాఠశాలల్లో నమోదు కూడా తగ్గిపోతుందని, ఆ నిష్పత్తిలో విద్యారంగానికి ప్రభుత్వం ఇచ్చే నిధులు కూడా తగ్గిపోతాయని అమెరికా విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇది విద్యారంగంలో పతనానికి దారితీస్తుంది. 1970 సంవత్సరంలో నేషనల్ అసెస్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రెస్‌ను ప్రవేశపెట్టినప్పుడు ఆ స్కోర్ పెరిగింది. అయితే గణితంలో బాగా స్కోర్ చేసిన తొమ్మిదేళ్ల పిల్లలకు, మహమ్మారి వారి అవకాశాలను దెబ్బతీసిందని, విద్యానైపుణ్యాల క్షీణత దీర్ఘకాలిక పరిణామాలను కలిగి ఉంటుందని, గణిత నైపుణ్యాలను కోల్పోవడం వల్లనే పిల్లల భవిష్యత్తు, ఆదాయం తొమ్మిది ట్రిలియన్ డాలర్లు తగ్గిపోతుందని పరిశోధకులు చెబుతున్నారు. ఈ కారణంగా పాఠశాల విద్యార్థుల్లో గైర్హాజరు ధోరణి పెరిగింది. కొవిడ్ సమయంలో పిల్లలు పాఠశాలకు వెళ్లడం లేదు.ఒక అంచనా ప్రకారం 2021-22 అకడమిక్ సెషన్‌లో 16 కోట్ల మంది విద్యార్థులు చాలాకాలం పాటు పాఠశాలలకు గైర్హాజరయ్యారు. ఆ సమయంలో న్యూయార్క్ నగరంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 41 శాతం మంది విద్యార్థులు దీర్ఘకాలికంగా గైర్హాజరైనట్లు గుర్తించారు. ఇది క్రమశిక్షణలో సమస్యలను కూడా పెంచింది. 80శాతానికి పైగా ప్రభుత్వ పాఠశాలలు మహమ్మారి కారణంగా విద్యార్థుల ప్రవర్తన అధ్వాన్నంగా మారిందని,వారిలో సున్నితత్వం తగ్గిందని గుర్తించారు. కొవిడ్ అసమానతలను కూడా పెంచింది. రాబిన్ లేక్, ట్రావిస్ పిల్లో బ్రూకింగ్ ఇన్స్టిట్యూట్ కథనంలో రాసినట్లుగా 'అమెరికన్ల విద్యార్థుల సంఖ్య పెంచారు. దీనిలో ఎక్కువ, తక్కువ స్కోరింగ్ చేసే విద్యార్థుల మధ్య అంతరం చాలా పెరిగింది. పాఠశాల విద్యార్థుల్లో వచ్చిన ఈ మార్పులను తల్లిదండ్రులు తెలుసుకుని, తదనుగుణంగా తమ ఆలోచనలను సర్దుబాటు చేసుకున్నారు.అమెరికా చరిత్రలో విద్య విషయానికి వస్తే అమెరికన్ ఓటర్లు డెమొక్రాట్‌లపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. కానీ నేట్ మల్కస్ నేషనల్ అఫైర్స్‌లో 2022 సంవత్సరం నుండి అమెరికన్ ఓటర్లు విద్యా విషయాలలో డెమొక్రాట్‌ల వలె రిపబ్లికన్‌లను విశ్వసించడం ప్రారంభించారనిరాశారు.అంటే ప్రస్తుత విద్యాపరిస్థితి తల్లిదండ్రులను పునరాలోచనలో పడేలా చేసింది.కానీ రాజకీయ నాయకత్వం మాత్రం దాని గురించి ఆలోచించకపోవడమే ఆశ్చర్యం కలిగిస్తోంది. అటువంటి పరిస్థితిలో పాఠశాల విద్య అమెరికాలో అత్యంత సమస్యగా మారింది. దానిని తిరిగి చక్కదిద్దడానికి అధ్యక్షుడు బిడెన్ ఒక ప్రణాళికను ప్రకటించాల్సి ఉంది. కానీ ఇలాంటిదేమీ జరగలేదు. బిడెన్ తన స్టేట్ ఆఫ్ యూనియన్ ప్రసంగంలో అలాంటిదేమీ చెప్పలేదు. పాఠశాల విద్యాసంస్కరణల విషయంలోనూ రిపబ్లికన్ పార్టీ జాతి ఆధిపత్యం గురించి మాట్లాడుతుంది. పాఠశాల విద్యలో ఈ స్తబ్దత అమెరికా రాజకీయాలకు ఆందోళన కలిగించే సమయం.అందరికీ ఛార్టర్లు, వోచర్లు, బాత్‌రూమ్‌లు వంటి కొట్టుమిట్టాడుతున్న సమస్యల గురించి చర్చించే బదులు దేశంలో విద్యారంగాన్ని ఎలా మెరుగుపరచుకోవాలో ఆలోచిద్దాం అని నాయకులు నిలబడి చెప్పడం అవసరం. ఒక సర్వేలో 40శాతం కంటే ఎక్కువ మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు కనీసం వారానికి ఒక రోజు ఇంటిలో నేర్చుకునే అవకాశం ఉందని చెప్పారు.ఈ ఆలోచన వస్తేపాఠశాల పాఠ్యాంశాలను మార్చాల్సి ఉంటుంది.పాఠశాలలో విద్యార్థులకు ఒక గంటపాటు ఒక సబ్జెక్టు మాత్రమే బోధించే బదులు వారికి నచ్చిన సబ్జెక్టును చదవమని కొందరు ఈ దిశగా ఆలోచిస్తున్నారు. కొన్ని పాఠశాలలు చిన్న చిన్న గ్రూపులుగా విభజించి మొత్తం తరగతికి బదులు చిన్న తరగతిలో ఒక పిల్లవాడికి బోధించే ప్రయోగాలు చేస్తున్నాయి. ●


# రిజర్వేషన్ల అమలులో వ్యత్యాసమెందుకు?

కె.శ్రవణకుమార్

భారతదేశంలో కులాల ప్రస్తావన ఈనాటిది కాదు. కులం వేర్లు బలంగా నాటుకుపోయిన సమాజం మనది. నేడు దేశంలో రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా కులం పాత్ర ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న అంశం. దేశ జనాభాలో సగానికి పైగా జనాభా కులం ఆధారంగా రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనక్కి నెట్టివేయబడ్డారు. తీవ్రమైన వివక్షను ఎదుర్కొన్నారు. అట్టి ప్రజానీకానికి స్వాంతన చేకూర్చే ఉద్దేశంతో రిజర్వేషన్స్ అనే అంశాన్ని తెరపైకి తెచ్చారు నాటి నాయకులు. అందులో భాగంగానే మొదట షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలకు రిజర్వేషన్స్ కల్పించారు. తర్వాత కాలంలో వెనుకబడిన తరగతులకు, తాజాగా అగ్రకుల పేదలకు రిజర్వేషన్స్ కల్పించడం జరిగింది. అంతా బాగానే ఉన్నప్పటికీ తాజాగా చేసిన 103వ రాజ్యాంగ సవరణ చట్టం 2019 ద్వారా ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించడం చర్చనీయాంశం అయింది. దేశ జనాభాలో 10 శాతం ఉన్న అగ్రకుల పేదలకు 10 శాతం రిజర్వేషన్స్ అమలు చేస్తున్నప్పుడు దేశ జనాభాలో 56 శాతం ఉన్న బిసిలకు మాత్రం 27శాతం రిజర్వేషన్స్ అమలు చేయడం అత్యంత శోచనీయం. ఇది తీవ్రంగా విభేదించాల్సిన అంశం. జనాభా దామాషా ప్రకారం బిసిలకు 56 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలి. కానీ ప్రభుత్వాలు బిసిలను నిర్లక్ష్యం చేస్తూ ఆర్థికంగా, రాజకీయంగా వివక్షకు గురి చేస్తున్నాయి. దేశంలో ప్రస్తుతం జరగాల్సిన జనాభా లెక్కల ప్రక్రియ కులాల ఆధారంగా జరగాలని వెనుకబడిన వర్గాలలో బుద్ధిజీవులడిమాండ్. ముఖ్యంగా బిసిలు అనే పేరుతో వ్యవహరిస్తున్న బ్యాక్వర్డ్ క్లాసెస్‌లో ఎన్ని రకాల కులాలున్నాయి? ఒక్కో కులంలో ఎంత జనాభా ఉంది? అసలు వారి స్థితిగతులు ఎలాఉన్నాయి? వారికి అందాల్సిన అవకాశాలు అందుతున్నాయా? లేదా? ప్రభుత్వాల అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వారికి ఏవిధంగా లబ్ధి చేకూరుస్తున్నాయి. వారి జీవన స్థితిగతులు ఏవిధంగా ఉన్నాయి! విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు అందుతున్నాయా లేదా అనే అంశాలు కేవలం బిసి జనగణన ద్వారా మాత్రమే సంక్షిప్తంగా తెలుసుకునే వీలుంటుంది. కావున ప్రభుత్వాలు బిసిల గణన




డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకొని ఈసారి జరగబోయే జనాభా లెక్కలను కుల ఆధారితంగా జరపాలి. బీహార్ లాంటి రాష్ట్రాలు అన్ని వర్గాలలోని పేద ప్రజలకు, రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు శాస్త్రీయ పద్ధతిలో అర్హత కలిగిన వారికి అందాలనే ఉద్దేశంతో కులాల వారీగా జనగణన ప్రారంభించింది. దీని ద్వారా వెనుకబడిన వర్గాల ప్రజల జీవన స్థితిగతులు తెలుసుకొని వారిని మరింత వృద్ధిలోకి తీసుకురావాలనేది నితీష్ ప్రభుత్వం ఆలోచన. దేశంలో చివరిగా 1931లో కులాల వారీగా జనగణన జరిగింది. ఆ లెక్కలనే స్వాతంత్ర్యానంతరం ప్రజల సంక్షేమ పథకాలకు ప్రభుత్వాలు ఉపయోగించాయి.1979లో జనతా ప్రభుత్వం సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలను గుర్తించి వారి జీవన స్థితిగతులను తెలుసుకునేందుకు బిందేశ్వరి ప్రసాద్ మండల్ నేతృత్వంలో ఒక కమిషన్ నియమించింది.1980లో ఈ కమిషన్ నివేదిక సమర్పించింది.దానిలో దేశంలో వెనుకబడిన వర్గాలప్రజలు 52 శాతంగా పేర్కొంది. వారి జీవనస్థితిగతులు మారేందుకు ఆ వర్గాల ప్రజలకు రాజకీయంగా, విద్య, ఉద్యోగ అవకాశాలలో 27 శాతం రిజర్వేషన్ అమలు చేయాల్సిందిగా పేర్కొంది. కానీఆనాటి రాజకీయ అస్థిరత కారణంగా ఈ కమిషన్ ఇచ్చిన నివేదిక కార్యరూపం దాల్చలేదు. 1992లో బిసిలకు విద్య, ఉద్యోగ, రాజకీయ పరంగా 27 శాతం రిజర్వేషన్స్ కల్పించడం జరిగింది. జనాభా దామాషా ప్రకారం బిసిలకు దక్కాల్సిన అవకాశాలు ప్రభుత్వాలు కల్పించాలి. బిసి కులగణన జరిపి విద్య,ఉద్యోగ,రాజకీయ రంగాలలో బిసిలకు దక్కాల్సిన అవకాశాలను కల్పించాలి.ఇప్పటికీ బిసిలు వెనుకబడిన వర్గాలుగానే మిగిలిపోవడానికి కారణం ప్రభుత్వాల వద్ద సరైన ప్రణాళిక లేకపోవడం. బిసిల జీవనస్థితిగతులకు సంబంధించిన సమాచారం అసంపూర్ణంగా ఉంది. కాబట్టి బిసిల లెక్కలు తేలాలి. అవకాశాలలో వారివాటా వారికివ్వాలి. ఇప్పటికే కేంద్రంలోని ప్రభుత్వాల జాప్యం కారణంగా తీవ్రంగా నష్టపోతున్నారు బిసిలు.బిసి కులగణన ఆలస్యం అయ్యే కొద్దీ వెనుక బడిన వర్గాల నుండి తీవ్రఆగ్రహం ఎదుర్కోవాల్సి ఉంటుందన్న విషయాన్ని కేంద్ర ప్రభుత్వం గ్రహించాలి. జనాభాలో సగానికి పైగా ఉన్న బిసిలు దేశ ఆర్థికరంగానికి వారి కులవృత్తుల ద్వారావెన్నుదన్నుగా ఉన్నారు. అలాంటి ప్రజలను నిర్లక్ష్యం చేస్తే దాని పర్యవసానంగా వచ్చే పరిస్థితులు తీవ్రంగాఉంటాయి.దేశ జనాభా లో 56 శాతం ఉన్న బిసిలకు 27శాతం రిజర్వేషన్స్ అంటే 10శాతం ఉన్న అగ్రకుల పేదలకు మాత్రం 10శాతంరిజర్వేషన్స్ ఏ విధంగా సమర్థనీయమో అందరూఆలోచించాలి.ముఖ్యంగా బిసిలు ఈ విషయంలో పోరాటం తీవ్రతరంచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.●




తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం, ఫిబ్రవరి 22, 2023



## అశ్వినిని అభినందించిన ప్రత్తిపాడు ఎలక్ట్రానిక్ మీడియా



**శంఖవరం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**
ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలుగా నియమితులైన నక్క అశ్విని నాగేశ్వరరావు దంపతులను ప్రత్తిపాడు నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు మంగళవారం శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు. మండల కేంద్రం శంఖవరంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు నక్క అశ్విని, నాగేశ్వరరావు దంపతులను ప్రత్తిపాడు ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో జర్నలిస్ట్ కుటుంబ నేపథ్యం కలిగిన నక్క అశ్విని ట్రస్ట్ బోర్డు సభ్యురాలుగా నియమితులు కావడం జర్నలిస్టులందరికీ దక్కిన గౌరవంగా భావిస్తున్నామన్నారు. అనంతరం మీడియా ప్రతినిధులంతా సత్యదేవుని దర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. ప్రత్తిపాడు ఎలక్ట్రానిక్ మీడియా సంఘం అధ్యక్షుడు వాసు, మీడియా ప్రతినిధులు గంగరాజు, అధికారి, సుబ్బు, బాలు, మధు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం పేరుతో..
# ఆక్రమణ పర్వం.!

- అందరితో పాటు నేను ఆక్రమించుకున్నానంటూ రుబాబు..
- చలివేంద్రానికి పర్మిషన్ లేదంటున్న పంచాయతీ అధికారులు..

**బిక్కవోలు ప్రభాత వార్త పిబ్రవరి 21:**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలంలో ప్రభుత్వ భూములు ఆక్రమించారంటూ పత్రికల్లో వచ్చిన వార్తలను చూసి తెల్లవారేసరికి ఆ ఆక్రమణకు చలివేద్రం పేరు వున్న బోర్డ్ తగిలించారనీ అక్కడి ప్రజల ఆరోపిస్తున్నారు. ఆక్రమణదారులలో ఒక్కరైనా సబ్బెళ్ళ లక్ష్మీనారాయణరెడ్డి వాట్సాప్ గ్రూపులో విలేకరి ని కించపరుస్తూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలు విన్న ప్రజలు ఆటువంటి ప్రభుత్వ స్థలాల్లో చలివేంద్రం పెట్టాలి అంటే ముందుగా గ్రామపంచాయతీ అనుమతి అవసరమనే సంగతే తెలియనట్టు ఉండడం పై గ్రామ ప్రజలు నవ్వుకుంటున్నారు. ఇదిలా ఉండగా చలివేంద్ర విషయమై గ్రామ అధికారులను వివరణ కోరగా దానికి ఎటువంటి పర్మిషన్ ఇవ్వలేదని వారు వివరణ ఇచ్చారు.రోడ్డు వార కాలువ వెంబడే వున్న



ఆక్రమణలు ఎవరైనా తియ్యగలరా? నేను లారీల వ్యాపారం చేస్తానని రోడ్లు బాగులేక చాలా నష్టపోయాను అని రోడ్డు విషయం ఎందుకు వ్రాయడం లేదు అని తిరిగి ప్రశ్నించారు. అంతేకాకుండా మాట్లాడేది ఏమైనా ఉంటే ఆఫీసుకు రమ్మంటూ పబ్లిక్ గానే వాట్సాప్ లో బెదిరించడంపై బిక్కవోలు మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం తగిన చర్యలు తీసుకోవాలి అని పై అధికారులను కోరే ఆలోచనలు ఉన్నారు. ఇటువంటివారిని ఉపేక్షిస్తే ప్రభుత్వ భూములు అన్ని కబ్జా చేసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ మరియు మానవ హక్కుల సంఘాలను కలిసి ఫిర్యాదు చేసే ఆలోచనలో ఉన్నట్టు బిక్కవోలుమీడియా వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తెలిపారు.

### అయుష్మాన్ భారత్ పోర్టల్ లో నమోదు ద్వారా
## ప్రతి కుటుంబానికి 5 లక్షల వరకు ఆరోగ్య భద్రత సాధ్యం
### డి ఎల్ డివో వీణా దేవి



**రాజమహేంద్రవరం ఫిబ్రవరి 21ప్రభాత వార్త బ్యూరో**
ఆయుష్మాన్ భారత్ కింద పేద, బలహీన వర్గాల కుటుంబాలకు ఆరోగ్య పరిరక్షణ కోసం ఆధార్ ఈ కేవైసి తప్పనిసరిగా పూర్తి చెయ్యాలని రాజమండ్రి డివిజన్ డెవలప్మెంట్ అధికారి పి. వీణా దేవి స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం కోరుకొండ , గోకవరం మండలాలకు చెందిన ఆయుష్మాన్ భారత్ నమోదు ప్రక్రియపై సచివాలయ , ఏ ఎన్ ఎమ్, ఆరోగ్య సిబ్బందికి, కోరుకొండ ఎంపిడిఓ కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఎల్ డివో పి. వీణా దేవి మాట్లాడుతూ, మండలం పరిధిలో ఆయుష్ మాన్ భారత్ కింద పోర్టల్ అందుబాటులో ఉన్న కుటుంబాల యొక్క ఆధార్ అనుసంధానం, బయో మెట్రిక్ అథంటిఫికేషన్ ద్వారా నమోదు చెయ్యడం ద్వారా వారికి పూర్తి ఆరోగ్య భద్రత కల్పించడం సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. జాతీయ ఆరోగ్య భద్రత యోజన పథకం కింద ప్రజలకు రూ.5 లక్షల వరకు సంపూర్ణ ఆరోగ్య భద్రత సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. కోరుకొండ మండలం లోని 24 గ్రామాల పరిధిలో 40,975 మంది డేటా కు గాను ప్రస్తుతం 27,728 మంది వివరాలు పోర్టల్ లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. వాటిలో ఇప్పటి వరకు 21779 మంది వివరాలు సేకరించి ఈ కేవైసి చేశారని, ఇంకా అందుబాటులో ఉన్న 2407 మంది వివరాలు సత్వరం నమోదు చేసి, ఈ కేవైసి పూర్తి చెయ్యాలని ఆదేశించారు. వలస వెళ్లిన వారు 1113 మంది, మరణించిన వారు 1010 మంది, ఇతర సచివాలయంలో నమోదు అయిన వారు 49, ఆధార్ మిస్-మ్యాచ్ 640, కనపడని వారు 280 మంది వివరాలు ఉన్నట్లు తెలిపారు. గోకవరం మండలం లోని 20 గ్రామాల పరిధిలో 35,813 మంది డేటా కు గాను ప్రస్తుతం 22,750 మంది వివరాలు పోర్టల్ లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. వాటిలో ఇప్పటి వరకు కేవలం 17,710 మంది వివరాలు సేకరించి ఈ కేవైసి చేశారన్నారు. ఇంకా అందుబాటులో ఉన్న 1516 మంది వివరాలు సత్వరం నమోదు చేసి, ఈ కేవైసి పూర్తి చెయ్యాలని ఆదేశించారు. మండలంలో వలస వెళ్లిన వారు 1, 596 మరణించిన వారు 1111 మంది, ఇతర సచివాలయంలో నమోదు అయిన వారు 47, ఆధార్ మిస్-మ్యాచ్ 255, కనపడని వారు 515 మంది వివరాలు ఉన్నట్లు తెలిపారు. ఆయుష్మాన్ భారత్ - నేషనల్ హెల్త్ ప్రొటెక్షన్ మిషన్ ప్రస్తుతం కొనసాగుతున్న కేంద్ర ప్రాయోజిత పథకాలు - రాష్ట్రీయ స్వాస్థ్య బీమా యోజన మరియు సీనియర్ సిటిజన్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ లను ఉపసంహరిస్తున్న దృష్ట్యా ఆయా కుటుంబాల వివరాల నమోదు ఎంతో మేలు చేకూరుతుందని జిల్లా ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ డా. పి.. ప్రియాంక పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ లు నరేష్ కుమార్, ఎస్ ఎస్ శ్రీనివాస్, వైద్యాధికారులు, సచివాలయ డిజిటల్ సహాయక కార్యదర్శులు, సంక్షేమ సహాయ కార్యదర్శులు, ఏ ఎన్ ఎం లు వాలంటీర్ లు తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న హుండీల
# ఆదాయం రూ.50 లక్షల 81వేల 122లు



### ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు వెల్లడి

**ఆత్రేయపురం, ఫిబ్రవరి 20( ప్రభాత వార్త )**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కి హుండీల ద్వారా 28 రోజులకు గాను 50 లక్షల 81వేల 122 రూపాయలు ఆదాయం, బంగారం 14 గ్రాములు, వెండి 833 గ్రాములు, పలు విదేశీ కరెన్సీ నోట్లు లభించినట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు వెల్లడించారు. ఆలయ ప్రధాన హుండీల ద్వారా 38 లక్షల 18 వేల 493 రూపాయలు, అన్న ప్రసాదం హుండీల ద్వారా 12 లక్షల 62 వేల 629 రూపాయలు లభించాయని అన్నారు. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమానికి పర్యవేక్షకులుగా దేవాదాయ శాఖ తరపున గుర్రం సత్య వరప్రసాద్, ఎన్. వి. ఎన్. ఎస్. వి. ప్రసాదరాజు. సిహెచ్. సత్యనారాయణ, ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, కమిటీ సభ్యులు పి.సురేష్ రాజు, మెర్ల వెంకటేశ్వరరావు, రెడ్డి చంటి రవిదేవి, ఏపుగంటి కనకారావు, శనగల సత్యనారాయణ, మన్యం భాను, రొట్టె రాజబాబు, వాడపల్లి వెంకట సత్య సాయి, పర్యవేక్షకులు ఎం శ్రీదేవి, సిబ్బంది రామానుజన్, రావులపాలెం కెనరా బ్యాంక్ సిబ్బంది,ఆలయ అర్చకులు సిబ్బంది, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.






## స్థానిక సంస్థల శాసన మండలి ఎన్నికకు కుడుపూడి నామినేషన్

**కాకినాడ సిటీ,ప్రిభవరి 21,( ప్రభాతవార్త)**
రాష్ట శాసన మండలి తూర్పు గోదావరి స్థానిక సంస్థల నియోజక వర్గ ఎన్నికలకు వైసిపి పార్టీ అభ్యర్థిగా డా.బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా, అమలాపురంకు చెందిన కుడుపూడి సూర్యనారాయణ రావు మంగళవారం కాకినాడ కలెక్టరు కార్యాలయంలో నామినేషన్ వేసారు. నామినేషన్ పత్రాలు 10 మంది ప్రోపోజర్ల సంతకాలతో రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ కు సమర్పించారు. కుడుపూడితో పాటు మంత్రులు దాడిశెట్టి రాజ, చెల్లుబోయిన వేణుగోపాల్ శ్రీనివాస్, పినిపే విశ్వరూప్ ఎంఎల్సీ తోట త్రిమూర్తులు, ఎంఎల్ఏ పొన్నాడ సతీష్ తదితరులు ఉన్నారు

## జిల్లా నుంచి ఐదుగురు ఏఐసిసి సభ్యులు ఎంపిక

**అమలాపురం, పిబ్రవరి 21,ప్రభాతవార్త**
అఖిల భారత కాంగ్రెస్ కమిటీ నూతన సభ్యులు గా డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి ఐదుగురుకి చోటు దక్కింది.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే నేతృత్వంలో ఈ నూతన సభ్యుల ఎంపిక జరిగింది.జిల్లా నుంచి ఎపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు,ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు కే.బి.ఆర్.నాయుడు,జిల్లా అధ్యక్షుడు కామన ప్రభాకర్ రావు,కాంగ్రెస్ సీనియర్ నేతలు చీకట్ల అబ్బాయి,యార్లగడ్డ రవీంద్ర లు నూతన కమిటీ లో సభ్యులుగా ఎంపికయ్యారు.ఈ నెల 24,25,26 తేదీలలో చత్తీస్ ఘడ్ రాష్ట్రం లో జరిగే ఏఐసీసీ ప్లీనరీ సమావేశంలో జరిగే పార్టీ కీలక నిర్ణయాల్లో ఏఐసీసీ సభ్యుల భాగస్వామ్యం ఉంటుంది.ఈ సందర్బంగా వీరికి పట్టణ కాంగె)స్ పార్టీ హర్షం వ్యక్తం చేసారు. హర్షం తెలిపిన వారిలో పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి ,ఇన్ చార్జ్ అయితాబత్తుల సుభాషిణి, ముషిణి రామకృష్ణ,దేవరపల్లి రాజేంద్ర బాబు,కుడుపూడి శీ)నివాస్, దోనిపాటి విజయ లక్ష్మీ, సుగ్గు ప)సాద్,పేరి శర్మ, మహ్మద్ షకీల,తోపెల్ల సుభ)మణ్యం, గంటి ప)వీణ్, మెల్లేటి వెంకటేశ్వర రావు,దామిసెట్టి జయ, పోలిశెట్టి హరిబాబు,రవి, పసాద్,రెడ్డి బాబు, సాదనాల సత్యనారాయణ,కట్టోజు శీ)ను తదితరులు ఉన్నారు.

## బస్ స్టాండ్ అవసరాలను త్వరగా తీర్చాలి



**ప్రభాత వార్త ఎఫెక్ట్**


రాజానగరం ఆర్టీ'ఛీ'

**ప్రభాత వార్తకు స్పందన**

**రాజానగరం ఫిబ్రవరి 21 (ప్రభాత వార్త)**
ప్రజా సమస్యలు సామాజిక బాధ్యతగా గుర్తించి నిరంతరం ప్రజా సమస్యల ను పత్రిక ద్వారా ప్రజాప్రతినిధులు అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ప్రభాత వార్త పత్రిక ప్రచురించిన వార్తకు స్పందన లభించింది. గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా ఈ నెల 5 వతేదీన వార్త సంచికలో వెలువడిన వార్తకు రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా స్పందించి ఆర్టీసీ చైర్మన్ ను కలసి రాజనగరం బస్టాండ్ యొక్క పరిస్థితిని వివరించి బస్ స్టాండ్ అవసరాలను త్వరగా తీర్చాలని వినతిపత్రం అందజేసినట్లు తెలియజేశారు.ప్రభాత వార్తకు వచ్చిన స్పందనను చూసి రాజానగరం ప్రజలు పలువురు అభినందిస్తున్నారు.

## మున్సిపల్ సిబ్బంది బకాయి జీతాల విడుదల ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**
యానం నియోజకవర్గం యానం పుదుచ్చేరి వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ సిబ్బంది బకాయి వేతనాలను ప్రభుత్వం విడుదల చేసిందని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అందులో భాగంగా యానాం మున్సిపల్ సిబ్బందికి 7 నెలల బకాయి జీతాలు రూ.3.50 కోట్లు విడుదలకు నిర్ణయం తీసుకుందని త్వరలో దానికి సంబంధించిన జిఒ విడుదల అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

## ఈఈఎంటీ పరీక్షలలో జిల్లాలో ద్వితీయస్థానం సాధించిన వెదిరేశ్వరం విద్యార్థి



**రావులపాలెం, ఫిబ్రవరి (ప్రభాతవార్త) :**
ఇటీవల జరిగిన ఎడ్యుకేషనల్ ఎఫినిటీ మెరిట్ టెస్ట్ ( ఈఈఎంటీ) లో రావుల పాలెం మండలం వెదిరేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఎస్.వివేక్ సాయితేజ వర్మ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ద్వితీయ స్థానం సాధించాడని ప్రధానోపాధ్యాయురాలు వి. సత్యశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి, తల్లిదండ్రులను సర్పంచ్ బొక్కా కరుణాకరం, వాడపల్లి దేవస్థానం ఛైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఎంఈఓ ఎం.హరిప్రసాద్, విద్యా కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు అభినందించారు.
ఫోటో 01



## గ్రామాభివృద్దే తన ధ్యేయం....

**అమలాపురం రూరల్, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త):**
తాను గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన రెండు సంవత్సరాల కాలంలో గ్రామాభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నానని కామనగరువు గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు, నియోజకవర్గ సర్పంచుల ప్రతినిధి నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ స్పష్టం చేశారు. గ్రామ సర్పంచ్ గా గెలుపొంది రెండు సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఆమె మాట్లాడారు. కామనగరువు గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న వార్డు సభ్యులు, స్థానికులు, అన్ని శాఖల ఉద్యోగులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. వీరందరి సహకారంతో స్వచ్ఛమైన సుపరిపాలన అందిస్తున్నానని వివరించారు. భవిష్యతులో కూడా మరింత సహకారం అందించాలని ఆమె కోరారు. గ్రామ సర్పంచ్ గా విజయం సాధించి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సర్పంచ్ అరుణకుమారి చంద్రశేఖర్ దంపతులు మంగళవారం కేక్ కట్ చేశారు.



## సస్యరక్షణ చర్యలు పాటిస్తే పామాయిల్ అధికదిగుబడి : డిజిఎం ప్రకాష్

**గండేపల్లి ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):**
సస్య రక్షణ చర్యలు పాటిస్తే పామాయిల్ అధికదిగుబడి సాధించవచ్చునని డిజిఎం ప్రకాష్ రైతులకు సూచించారు.గండేపల్లి మండలం నాయకంపల్లి లో మలిరెడ్డి సత్యనారాయణ పామాయిల్ తోటలో మంగళవారం పామాయిల్ తోటల సాగు,ఎరువులు యాజమాన్యం, తెగుళ్ల నివారణ సస్యరక్షణ చర్యలపై పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ కంపెనీ రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో డీజిఎం ప్రకాష్ మరియు కంపెనీ సిబ్బంది పామాయిల్ రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గండేపల్లి మండలంలో అత్యధికంగా 4500 హెక్టార్ల విస్తీర్ణంలో పామాయిల్ సాగు చేస్తూ అధిక దిగుబడులను సాధిస్తున్నారని తెలిపారు.

## బ్యాంకు ఖాతా నుండి సొమ్ము స్వాహా

**ముమ్మిడివరం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**
యుఎస్ లో ఉంటున్న ఓ ఎన్నారై ఆధార్ కార్డ్ ఆధారంగా ఆయన వేలు ముద్రను కాపీ చేసి తనకున్న బ్యాంకు ఖాతాల నుండి 10000 డ్రా చేసిన ఉద్దంతం ఇది ముమ్మిడివరం మండలం అయినా పురానికి చెందిన మల్లవోలు హరి యూఎస్ లో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా ఉద్యోగం చేస్తున్నారు అక్కడ ఆయనకున్న బ్యాంకు ఖాతాల్లో డబ్బులు లాగేయడం కోసం ఆధార్ అనుసంధాన వేలిముద్ర కాపీ చేసి 10,000 డబ్బులు తీసేసారన్నారు ఓటీపీ ద్వారా హ్యాకర్లు సొమ్ము లాగేస్తున్న సంఘటన లు ఇటీవల తరచూ జరుగుతున్నాయని వేలిముద్ర సైతం హ్యాక్ చేసి బ్యాంకు ఖాతాలో సొమ్ము డ్రా చేసేస్తే రక్షణ ఎలాగని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు దీనిపై నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టర్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు



## భూ రీ సర్వే పనులు త్వరితగతిన పూర్తి చేయాలి : జెసి థ్యాన్‌చంద్

**అంబాజీపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త..**
జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష రీ సర్వేలు, సరిహద్దుల్లో రాళ్లు పాతుట వంటి పలను త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ థ్యాన్ చంద్ చెప్పారు. మండలంలోని పసుపల్లి గ్రామంలో రీ సర్వే సంబంధి%శీ%చి సర్వే రాళ్లు పాతే విధానాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ గ్రామాల్లో సర్వే రాళ్లు పాతే సమయంలో రైతులు, సరిహద్దుదారులు సహకరించాలన్నారు. ఆర్థో రెక్టిఫైడ్ ఇమేజ్ (ఓఆర్ఐ) మ్యాప్ ద్వారా క్షేత్ర స్థాయిలో భూ సర్వే సరిహద్దు రాళ్లను అందించామన్నారు. భూ రీ సర్వేకు రైతులు, భూ యజమానులు సహకరించి సరిహద్దులను చూసుకోవాలన్నారు. ఇన్చార్జి తహసిల్దార్ రియాజ్ హుస్సేన్, ఆర్ఐ ఎం.డి.ఇబ్రహీం, వీఆర్వోలు, భూ సర్వేయర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యాలయంపై దాడి వైసీపీ సైకో పాలనే : టీడీపీ

**అమలాపురం, పిబ్రవరి 21,ప్రభాతవార్త**
గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై వైసీపీ దుండగులు దాడి చేయడాన్ని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తీవ్రంగా ఖండించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇది స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజం అని బాధితులు పైనే కేసులు సైకో పాలనకు నిదర్శనమని దుయ్యబట్టారు.,జగన్ రెడ్డి పాలనలో ఎస్సీ, ఎస్సీ, ఎస్టీ చట్టం సెక్షన్ 307 దుర్వినియోగం చేయడాన్ని ఖండిస్తున్నానని,ఏదైతే స్థానిక సభ్యుడు వంశీ అండ చూసుకుని వైసీపీ రౌడీ మూకలో ప్రశాంతంగా ఉన్న గన్నవరంలో అలజడి రేపేందుకు కుట్రపన్నారన్నారు.కత్తులు,కర్రలు ఇనుప రాడులతో అక్కడున్న ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై దాడి చేశారో, వారందరిని చట్ట ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు.అలాగే పట్టపగలు తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై దాడి చేస్తుంటే చూస్తున్న పోలీసులు, రాబోయే రోజులలో తగిన మూల్యం చెల్లించుకుంటారని తెలిపారు.ఈ



కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, పట్టణ అధ్యక్షులు తిక్కరెడ్డి నేతాజీ,జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ సోంబాబు,జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు పెచ్చేట్టి విజయలక్ష్మి,రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ మాకిరెడ్డి పూర్ణిమ,భాస్కర్ల రామకృష్ణ, వలవల శివరావు, బత్తుల ప్రసాద్,బోనం సత్తిబాబు, పెద్దిరెడ్డి పుల్లయ్య నాయుడు, చింతలపూడి సత్తిబాబు, వంటేద్దు బాబు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకోవడం ద్వారా బీమా సదుపాయం

**పి గన్నవరం ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త )**
జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకోవడం ద్వారా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కార్యకర్తలకు భీమా సదుపాయాన్ని కల్పిస్తున్నారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వాసంశెట్టి కుమార్ అన్నారు. పి.గన్నవరం మండలంలోని లంకల గన్నవరం గ్రామంలో, పి. గన్నవరం గ్రామంలోని బోడపాటి వారి పాలెం వద్ద మండల జనసేన పార్టీ అధ్యక్షుడు సాధనాల జెడి ఆధ్వర్యంలో జనసేన



నాయకులు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పసలపూడి రామకృష్ణ, జనసేన నాయకులు యర్రంశెట్టి రమణ, యడ్ల ఏసు, గనిశెట్టి శ్రీనివాస్, యల్లమిల్లి చిట్టిబాబు, చిన్నమిల్లి కొండయ్య, తాటికాయల వెంకటేష్, ఏడిద సుభాష్, సాధనాల కాశీ కృష్ణ, కునపరెడ్డి సత్యనారాయణ, సుంకర నందు, నెరుడుమిల్లి రఘు, బండి నాగు, పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన వెంకన్న కల్యాణోత్సవాలు

### సర్వవాహనోత్సవం సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**
యానం నియోజకవర్గం యానాంలో కొలువైన చారిత్రక శ్రీభూసమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కల్యాణమహోత్సవాలు మంగళవారం నుంచి వైభవంగా ప్రారంభమయ్యాయి. వచ్చే నెల 16వరకు జరిగే వివిధ వాహనోత్సవాలకు కల్యాణోత్సవ కమిటీ ఏర్పాట్లు చేసింది. కల్యాణోత్సవాలలో భాగంగా బెజవాడ బాపన్నయుడు వారి మనుమలచే రాత్రి నిర్వహించిన సర్వవాహనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వాహనోత్సవానికి ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పరిపాలనాధికారి మునిస్వామి, ఎస్పీ రఘునాయగం, డిప్యూటీ తహిశీల్దార్ సత్యనారాయణన్, యానం కాపు సంఘం ప్రెసిడెంట్ కాటం శెట్టి వెంకట రామమూర్తి తదితరులు పాల్గొని స్వామివారికి



విశేషపూజలు నిర్వహించారు. ఉదయం ఆలయ అర్చకులు పెద్దింటి రఘురామవినోద్ ఆద్వర్యంలో విశ్వక్సేన పూజ, పుణ్యావచనము, రాట ముహుర్తం తో పాటు ఉదయం 8.18 నిమిషాలకు స్వామివారిని, పెండ్లికుమారుడిని చేయుట. స్వామివారికి నీరాజన మంత్రపుష్పాలు, ప్రసాద వితరణ నిర్వహించారు. కల్యాణోత్సవాల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# వైసీపీ హయాంలో పెరిగిన దౌర్జన్యాలు, దాడులు

**కడియం, పిబ్రవరి21(ప్రభాతవార్త):**
వైసీపీ హయాంలో దౌర్జన్యాలు, దాడులు పెరిగాయని పోలీసులు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారని టిడిపి బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాస్ విమర్శించారు. గన్నవరంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై వైసీపీ వర్గీయుల దాడిపై శ్రీనివాస్ మండిపడ్డారు. వేమగిరిలో మంగళవారం స్థానిక



తెలుగు దేశం నేతలతో కలిసి శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పార్టీలపై దాడులు, బెదిరింపులు, విధ్వంసాలకు తెగబడుతోందని ఇది వైసిపి దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అని అన్నారు. గన్నవరంలో విధ్వంసానికి పాల్పడిన వైకాపా శ్రేణులను వదిలేసి, టీడీపీ వారిని పోలీసులు అరెస్టులు చేయటం దుర్మార్గమన్నారు. పోలీసులు స్వతంత్ర ప్రతిపత్తిని వదిలి, అధికార వైపాకాకు అనుకూలంగా వ్యవహరించడం తగదన్నారు. రాజకీయాల్లో భౌతిక దాడులను అందరూ ముక్తకంఠంతో ఖండిస్తున్నారని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పితాని శివరామకృష్ణ. జోగిచక్రవర్తి,మండల వాసంశెట్టి నాగబాబు గుత్తుల ముత్యం,గుత్తుల శేషగిరి, ఈడుపుగంటి రమేష్,చెల్లబోయిన శ్రీను(చిన్న),మమిడిశెట్టి మణికంఠ, కొప్పిశెట్టి నాగేశ్వరావు, తంపర శ్రీనివాసు,గుత్తుల పురుషోత్తం, పితాని నారాయణ జోగు వెంకటేశ్వరరావు,పితాని గోవిందు తదితరులు ఉన్నారు.



## పేదలకు అందుబాటులో నాణ్యమైన వైద్యం

**కడియం,పిబ్రవరి21(ప్రభాతవార్త)**
పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు అన్నారు. మంగళవారం ఆయన కడియం గవర్నమెంట్ హాస్పిటల్ నందు హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు దొడ్డా బుజ్జి తో కలిసి ఇటీవల నాబార్డ్ నిధులతో నాడు నేడు పనులను, ఆంధ్ర పేపర్ మిల్ సి.ఎస్.ఆర్ నిధులతో కొనుగోలు చేసిన పలు హెల్త్ కేర్ మిషన్ లను పరిశీలించారు. అనంతరం బాబు మాట్లాడుతూ, వైద్య రంగంలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని,ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ను, డాక్టర్లను సిబ్బందిని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాపిరెడ్డి సూరిబాబు, శివాలయం చైర్మన్ ఆర్.ఎస్ ఎన్.మూర్తి, పసల నాయుడు, తదితరులు పాల్గొన్నారు

## నేటి నుంచి శ్రమలకల ధ్యానాలు ప్రారంభం

### అగాపే ప్రేయర్ హౌస్ పాస్టర్ మట్ట సునీత సుదర్శన్

**గోకవరం ఫిబ్రవరి 21 ప్రభాత వార్త**





గోకవరం :నేటి నుంచి శ్రమలు కాల ధ్యానాలు మొదలయ్యాయని గోకవరం డ్రైవర్స్ కోలని సంఘ కాపరి దైవజనులు మట్ట సునీత సుదర్శన్ అన్నారు. 40 రోజులపాటు క్రైస్తవులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఉపవాసం ఉంటూ రోజంతా దేవుని ఆరాధిస్తూ భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహిస్తారని దైవజనులు తెలిపారు గుడ్ ఫ్రైడే మంచి శుక్రవారం అదే రోజు యేసు ప్రభువుకు సిలువ వేయడంతో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు యేసుక్రీస్తు సిలువ పైనే ఉండడంతో అదే రోజు క్రైస్తవులంతా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు కన్నీటి ప్రార్థనలు చేస్తూ భక్తితో ఏసుప్రభువును ఆరాధిస్తారు. మరలా ఏసుక్రీస్తు సమాధి నుంచి లేచి భూమిపైకి పునః ప్రారంభించడంతో ఈస్టర్ పండుగను ఎంతో ఘనంగా క్రైస్తవులు జరుపుకుంటారు. పాపుల కోసం యేసు బతికి వచ్చాడని అందరి నమ్మకం సిలువపై ఏడు మాటలు చెప్పిన యేసు గుడ్ ఫ్రైడే రోజు క్రైస్తవుల ఏడు మాటలు కన్నీటితో జ్ఞానిస్తారు. ప్రతిరోజు 40 రోజులపాటు గోకవరం డ్రైవర్ కోలని చర్చ్ లో రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు ప్రత్యేక ప్రార్థనలు జరుగుతాయని సంఘ కాపరి మట్ట సునీత సుదర్శన్ తెలియజేశారు



## టీబీ పేషెంట్లకు ఆసరాగా పౌష్టికాహార కిట్లు

**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త.**
అమలాపురం ఏరియా హాస్పిటల్ లో సోమవారం ముక్తభారత్– నిక్షయ్ మిత్ర వారి సహకారంతో సీఎం జగన్ ఫాలోవర్స్ మానవతా దృక్పథంతో టీ బి పేషెంట్ల కు వారి ఆరోగ్యం మరింత మెరుగు పడటానికి దోహదపడేలా పౌష్టికాహార కిట్లను వైసిపి నాయకులు వంటెద్దు వెంకన్న నాయుడు, అమలాపురం వాస్తవ్యులు సామాజిక సేవకురాలు జల్లి సుజాత, నెల్లి సావిత్రి మేఘన చేతుల మీదుగా పౌష్టికాహార కిట్లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎం. దుర్గారావు , డిజిఎఎస్ డాక్టర్ పద్మశ్రీ, డిస్టిక్ టీ బి కంట్రోల్ ఆఫీసర్ పీకే శ్రీనివాస్ , సూపర్డెంట్ డాక్టర్ శంకర్రావు, పెట్టా సత్యనారాయణ, మొరం నాని పెట్ట సత్యనారాయణ , అత్తిలి గణేష్ తదితరులు పాల్గొన్నారు..

# తెలుగుదేశానికి తప్పని సీట్ల పంపకం...

## కోనసీమలో 'దండోరా' వర్గానికి కుర్చీ వేయాల్సిందే...

**అంబాజీపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త..**
భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు గుడుస్తున్నా ఇప్పటికీ కోనసీమ ప్రాంతంలో ఉన్న దండోరా సామాజిక వర్గానికి చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కలేదు. రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ ఎన్నో రాజకీయ పార్టీలు అధికారం చెలాయించినా కోనసీమ ప్రాంతంలోని మాదిగ సామాజిక వర్గం చట్టసభల్లో ప్రవేశానికి మోకాలడ్డుపెట్టాయి. సుదీర్ఘకాలంగా ఉన్న రాజకీయ రిజర్వేషన్ సమస్యను పరిష్కరించుకునేందుకు 'మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి' ని ఏర్పాటు చేసుకుని ఆ వర్గం దశాబ్దాల కాలంగా పోరాడుతోంది. మాదిగ సామాజికవర్గంను ప్రతీ రాజకీయ పార్టీ ఓటు బ్యాంక్ గానే పరిగణించింది తప్పా రాజకీయ పునరావాసం కల్పించలేదు. అప్పట్లో ఎస్సీ వర్గీకరణను ప్రోత్సాహించిన తెలుగుదేశం పార్టీకి అధికశాతం మంది మాదిగ సామాజిక వర్గీయులు మద్దతు పలికారు. తెలుగుదేశం పార్టీయే తమను రాజకీయ అందలం ఎక్కిస్తుందని ఎదురుచూసారు. టీడీపీని తమకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలంటూ ఆశించారు.. కోరారు.. విన్నవించుకున్నారు.. డిమాండ్ చేసారు. కోనసీమలో ఎస్సీ సామాజిక సమీకరణలో బాగంగా మాల సామాజిక వర్గీయులు దండోరా వర్గీయులకంటే అధికశాతం ఉండడమే కారణంగా చెబుతుంటారు. అమలాపురం పార్లమెంటు పరిధిలో అమలాపురం,పి.గన్నవరం, రాజోలు అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు అమలాపురం పార్లమెంటు స్థానను ఎస్సీ రిజర్వుడ్ కు కేటాయించారు. పార్లమెంటు పరిధిలో 12 లక్షల ఓటర్లుకుగాను సుమారు 1.20 వేల మంది మాదిగలు, 2 లక్షల మంది మాలలు ఓటర్లుగా ఉన్నారు. పార్లమెంట్ పరిధిలోని రామచంద్రాపురం, మండపేట,ముమ్మిడివరం, కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గాలలో సుమారు 15 నుండి 20 వేలు వరకు మాదిగ ఓటర్లుండగా, ఎస్సీ రిజర్వడ్ స్థానాలైన పి.గన్నవరంలో సుమారు 21 వేలు, రాజోలులో 9 వేలు, అమలాపురంలో 13 వేలమంది మాదిగ ఓటర్లుగా ఉన్నారు. కోనసీమలో మాల, మాదిగల మధ్య ఉన్న స్వల్ప తేడాను సాకుగా చూపుతూ అన్ని రాజకీయ పార్టీలు మాలలకే అధిక ప్రాధాన్యతనిస్తూ వస్తున్నాయి.2009లో నూతనంగా ఏర్పడిన పి. గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గంలో 2009,2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసిన భారతీయ జనతా పార్టీ మాదిగ వర్గానికి చెందిన కొల్లి సూర్యరావును ఎమ్మెల్యే అభ్యర్ధిగా నిలబెట్టింది. ఆ రెండు ఎన్నికల్లో బిజెపి ఓటమి పాలు కాగా 2014లో జరిగిన ఎన్నికల్లో జనసేన పార్టీ సహకారంతో టిడిపి, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా టిడిపికి చెందిన మాల సామాజిక వర్గీయుడు దివ%శీ%గత నాయకుడు పులపర్తి నారాయణమూర్తికి సీటు కేటాయించి గెలిపించారు. పార్టీల మధ్య పొత్తులో భాగంగా గెలిచే అవకాశాలున్నప్పుడు మాలలకు సీట్లు ఇస్తున్నారని, ఒంటరిగా పోటీ చేయిస్తున్నప్పుడు మాత్రమే బిజెపికి మాదిగలు గుర్తొస్తారని ఆ వర్గీయులు ఇప్పటికీ మధనపడుతుంటారు. కోనసీమలో సుదీర్ఘకాలంగా ఉన్న మాదిగల రాజకీయ సమస్యను పరిష్కరించిన పార్టీగా వైఎస్ఆర్సీపీ క్రెడిట్ కొట్టేసింది. అల్లవరం మండలం గోడి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు బొమ్మి ఇజ్రాయేల్ ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించి ఆ వర్గాన్ని వైసీపీ దగ్గరకు చేర్చుకుంది. దశాబ్దాల కాలంగా టిడిపినే నమ్ముకుని ఆ పార్టీకి మద్దతునిస్తున్న దండోరా వర్గానికి రాబోయే ఎన్నికల్లో అమలాపురం పార్లమెంటు స్థానంతో పాటు పి.గన్నవరం, అమలాపురం, రాజోలు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ఏదో ఒక సీటును తెలుగుదేశం పార్టీ కచ్చితంగా కేటాయించవలసిన పరిస్థితి ఏర్పడింది. అలాగే జనసేన, బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కూడా మాదిగ సామాజిక వర్గీయులకు తగిన న్యాయం చేయాలని ఆ వర్గం కోరుకుంటుంది. తెలుగుదేశం పార్టీలో దీర్ఘకాల%శీ%గా పనిచేస్తున్న అయినవిల్లి మండలంనకు చెందిన టిడిపి హెచ్.ఆర్.డి సభ్యులు, దళితరత్న నేదునూరి వీర్రాజు, మామిడికుదురు మండలంనకు చెందిన నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు చుట్టుగుళ్ళ కిషోర్, అంబాజీపేట మండలం కె. పెదపూడి చెందిన పెదపూడి శ్రీనివాసరావుతోపాటు మరి కొంతమంది దండోరా నాయకులు పి.గన్నవరం ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని ఇప్పటికే టిడిపి అధిష్టానానికి ఎవరు స్థాయిలో వారు దరఖాస్తు పెట్టుకున్నారు. కాలం కలిసి వచ్చి టిడిపి,జనసేన, బిజెపిలు ఉమ్మడిగా కలిసి పోటీ చేస్తే పొత్తులో భాగంగా పి.గన్నవరం సీటు బిజెపి సీనియర్ నాయకుడుగా తనకే దక్కుతుందని, పుల్లేటికుర్రు గ్రామానికి చెందిన దండోరా నాయకుడు కొల్లి సూర్యారావు ఆశపడుతున్నారు. దండోరా వర్గ%శీ%నకు ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని కేటాయించడంతో ఉమ్మడి తూర్పు జిల్లాలోని మాదిగ సామాజిక వర్గం వైసీపీకి బాసటగా నిలిచే అవకాశం ఉంది.ఏదిఏమైనా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఎస్సీ రిజర్వడ్ స్థానాల టిక్కెట్ల కేటాయింపులో తెలుగుదేశం పార్టీ ఆచితూచి వ్యవహరించాల్సిఉంది. వైసీపీ సేఫ్ జోన్ లో ఉన్నా ,జనసేన,బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఏ మేరకు దండోరా వర్గ%శీ%నకు న్యాయం చేస్తాయో ఏడాదిన్నర కాలం వేసి చూడాల్సిందే.



## చెత్తను విభజించి ఇవ్వడం తప్పనిసరి

### -ప్రజలకు ఎడిసి నాగ నరసింహారావు సూచన

### - పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ

**కాకినాడ సిటీ, ఫిబ్రవరి 21,(ప్రభాతవార్త)**

నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు మంగళవారం పారిశుధ్య పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఒకటవ సర్కిల్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ, రమణయ్యపేట పరిసర ప్రాంతాల్లో ఇంటింటికి చెత్త సేకరణను పరిశీలించారు. ప్రజలు తడి-పొడి చెత్తను వేరువేరుగా ఇస్తున్నారో లేదో తనిఖీ చేశారు. సేకరించిన చెత్తను హూపర్ టిప్పర్ వాహనాలలో తరలిస్తున్న విధానాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎడిసి నాగ నరసింహారావు మాట్లాడుతూ ప్రజలు తడి పొడి చెత్తను వేరువేరుగా విభజించి మాత్రమే పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని స్పష్టం చేశారు. చెత్తను రోడ్ల పైన, డ్రైనేజీలలోను వేయొద్దని కోరారు. అలా వేస్తే జరిమానాలు విధించడంతోపాటు చర్యలు కూడా తీసుకుంటామన్నారు. ప్రజల సహకారం కూడా ఉన్నప్పుడే మెరుగైన పారిశుధ్య నిర్వహణ సాధ్యమని ఏడిసి నాగ నరసింహారావు స్పష్టం చేశారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.





## నీలకంఠేశ్వర స్వామి ఆలయం వద్ద కొనసాగుతున్న శివరాత్రి ఉత్సవాలు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త.**

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం కిర్రాబు గ్రామ సమీప మడేరు వాగు ఒడ్డున ఉన్న నీలకంటేశ్వరస్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయని, 21వ తేదీ విగ్రహ ప్రతిష్ట జరిగి ఏడాది అయిన సందర్భంగా పూజలు జరిగాయని రాజవొమ్మంగి ఎంపీపీ గోము వెంకటలక్ష్మి తెలిపారు. ఉత్సవాలలో గిరిజన సాంప్రదాయ కోలాట, భజనలు చేస్తున్నట్లు సర్పంచ్ బొర్రా బుజ్జమ్మ అన్నారు. అన్నదాన కార్యక్రమాలు కూడా పంచాయతీ పరిధిలో అందరి సహకారంతో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోము. వెంకటలక్ష్మి, సర్పంచ్ బొర్రా. బుజ్జమ్మ, ఉప సర్పంచ్ కొట్టే పెద్దబ్బాయి, బొడారపు. ఆనందరావు, తమరపు రాజు, లోసుల కృష్ణ, రెడ్డి. గంగాభవాని, లోసుల రాజబాబు బచ్చలి వెంకట్రావు పాల్గొన్నారు.

## ఉచిత దంత వైద్య శిబిరం

**కొత్తపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

అమలాపురం ప్రసిద్ధి చెందిన ఆయుష్ డెంటల్ కేర్ ప్రముఖ దంత వైద్యులు జి. సజన్ ఆనంద్ పర్యవేక్షణలో ఈ నెల ఫిబ్రవరి 22 వ తేదీన కొత్తపేట పభుత్వ పెన్షనర్ల సంఘ భవనం నందు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నారు. ఈ శిబిరంలో దంతాలకు సంభందించిన అన్ని సమస్యలకు అత్యాధునిక సాంకేతిక చికిత్స లతో వైద్య సేవలు అందించబడును. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు' రిటైర్డ్ ఉద్యోగులకు, ఆర్టీసీ ఉద్యోగులకు మరియు వర్కింగ్ జర్నలిస్ట్ కుటుంబ సభ్యులతో సహా ఈహెచె ఎస్ - డబ్ల్యూ జే హెచ్ ఎస్ స్కీం ద్వారా నగదు రహిత దంత వైద్య చికిత్స లు అందించబడునని మేనేజరు కె.శ్యామ్ తెలిపారు.



## బొమ్మి ఇజ్రాయెల్‌కు ఎమ్మెల్సీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేసిన దళిత సంఘాలు

**మామిడికుదురు.ఫిబ్రవరి21 ప్రభాతవార్త.**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి ఎమ్మెల్సీ పదవిని బొమ్మి ఇజ్రాయెల్ కు ఇవ్వడం పట్ల రాజోలు నియోజకవర్గ దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. మామిడికుదురు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సామాజిక భవనంలో దళిత సంఘాల నాయకుల సమావేశం మండల మాలమహానాడు కన్వీనర్ బొంతు మణిరాజ్ అధ్యక్షతన బుధవారం జరిగింది. సమావేశంలో నాయకులు మాట్లాడుతూ బొమ్మి ఇజ్రాయెల్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగా మిగిలిన రాజకీయ పార్టీలు కూడా దండోరా నాయకులకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చే దిశగా ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్లి శ్రీనివాస్, దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకృష్ణ, రాజోలు నియోజకవర్గ దండోరా జేఏసీ నాయకులు చుట్టుగుళ్ళ సత్యనారాయణ, నియోజకవర్గ దండోరా నాయకులు తెన్నేటి నాగేశ్వరరావు, అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎంఎస్పీ పార్టీ జిల్లా అధికార ప్రతినిది నూటి కుర్తి సత్యనారాయణ,ఆకుమర్తి సురేంద్ర, మండల అంబేడ్కర్ యువజన సంఘ ప్రధాన కార్యదర్శి మట్టా సత్తిబాబు, ఉపాధ్యక్షులు కుసుమ పెరుమళ్ల కుమార్, విప్పర్తి రెడ్డి,లూటుకూర్తి శ్రీను, చిలకపాటి శ్రీనిబాబు, శెట్టిం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్సీ ఎంపికలో అగ్నికుల క్షత్రియులకు అన్యాయం..

### తాలూక అగ్నికుల క్షత్రియ సంఘం నేత సాయిబాబు

**అమలాపురం, పిబ్రవరి 21,ప్రభాతవార్త**



ఎంఎల్సీ అభ్యర్థుల ఎంపిక పై అదికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో బిన్నాబిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.అమలాపురం తాలూకా అగ్నికుల క్షత్రియ సంక్షేమ సంఘం అత్యవసర సమావేశం అధ్యక్షుడు పెమ్మాడి సాయి బాబు అధ్యక్షతన స్థానిక సంఘ కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశంలో అధ్యక్షుడు సాయి బాబు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల్లో ఉన్న అగ్నికుల క్షత్రియులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు.దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో అగ్నికుల క్షత్రియులకు పదవుల విషయంలో న్యాయం జరిగిందని ,కానీ ఇప్పుడు తమ అగ్నికుల క్షత్రియు సామాజిక వర్గాన్ని పదవులకు దూరంగా పెట్టారని అన్నారు.వృత్తి రీత్యా తాము తీరప్రాంతాల్లోనే ఉంటున్నాం అని అందుబాటులో లేకపోవడం వల్లనే ఏమో తెలియని పరిస్థితి కనిపిస్తోందని ఆయన వాపోయారు.బీసీల్లో ఉన్న శెట్టిబలిజలతో సమానంగా తమ అగ్నికుల క్షత్రియ సామాజికవర్గానికి ఓట్లు ఉన్నాయని , కానీ పదవుల విషయంలో మమ్మల్ని గుర్తించడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తమ సామాజిక వర్గాన్ని గుర్తించి పదవుల విషయంలో అవకాశం కల్పించాలని మేమంతా జగన్ వెంటే ఉన్నామని ఆయన పేర్కొన్నారు.కోనసీమ జిల్లాకు రెండు ఎమ్మెల్సీ పదవులు కేటాయించారని అయితే బీసీలు అంటే తామే అంటూ శెట్టిబలిజలు పదవులు తీసుకుంటున్నారని , బీసీలు అంటే కేవలం శెట్టిబలజలేనా అని ప్రశ్నించారు.ఏపదవి ఇచ్చినా బీసీలం మేమే అంటూ శెట్టిబలిజలు తీసుకుంటున్నారని కానీ బీసీ కేటగిరిలో ఉన్న తమకు ఏ పదవి విషయంలోనూ మమ్మల్ని గుర్తించడంలేదని సాయి ఆరోపించారు.వైఎస్సార్ పార్టీ కి గత ఎన్నికల్లో ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్, మంత్రి విశ్వరూప్ గెలుపుకు మా సామాజిక వర్గం చాలా కృషిచేసిందని అయినా గాని బీసీల్లో అత్యధిక ఓటింగ్ ఉన్న అగ్నికుల క్షత్రియులమైన తమకు పదవుల కేటాయింపు విషయంలో అన్యాయం జరుగు తోందన్నారు.ఎమ్మెల్సీ పదవుల విషయంలో బీసీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన అధిష్టానం బీసీలోనే ఉన్న అగ్నికుల క్షత్రియులను విస్మరించడం బాధ కలిగిస్తోందని ఎమ్మెల్సీ పదవుల విషయంలో అగ్నికుల క్షత్రియులకు అన్యాయం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధిష్టానం గుర్తించి జగన్ వెన్నంటి ఉన్న తమ అగ్నికుల క్షత్రియుల గుర్తించాలని కోరారు.



## ఎమ్మెల్సీ అభ్యర్ధి ఇజ్రాయేల్‌కు వెల్లువెత్తిన అభినందనలు..

శాసనసభ్యుల కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్నికైన బొమ్మి ఇజ్రాయిల్ కు మంగళవారం అభినందనలు వెల్లువెత్తాయి. అల్లవరం మండలం గోడి గ్రామంలోని ఆయన గృహానికి సందర్శకులు పోటెత్తి ఇజ్రాయిల్ కు శుభాకాంక్షలు తెలిపారు.. ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇజ్రాయిల్ కు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు..

- అల్లవరం, (ప్రభాతవార్త)



## విద్యార్థులు ఆత్మన్యూనతను వీడాలి..

### ఎస్సై శ్రీను నాయక్

**అల్లవరం, పిబ్రవరి 21, ప్రభాత వార్త:**

విద్యార్థులు ఆత్మన్యూనతను వీడి తమపై తమకు నమ్మకాన్ని స్థిరపరచుకోవాలని దానికి అవసరమైన ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలని అల్లవరం ఎస్ఐ శ్రీను నాయక్ సూచించారు. ఓడలరేవులోని జడ్పీ హైస్కూల్ లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన నేపథ్యంలో విద్యార్థులతో మాట్లాడి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. అదేవిధంగా విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లల పరిస్థితులపై ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ ఉండాలని, వారిలో కనిపించే మార్పులను ఆధారంగా వారితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు కూడా పిల్లల పట్ల మంచి సత్సంబంధాలు కలిగి ఉండడం ద్వారా వారి ఇబ్బందులను తెలుసుకోగలుగుతారని సూచించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన తమకు సమాచారం ఇవ్వాలని వారికి ఎస్సై శ్రీను నాయక్ సూచించారు.

## ఎమ్మెల్సీ అభ్యర్ధులుగా ఎస్సీ బీసీలకు ప్రాధాన్యం

### ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు

**గోకవరం:ఫిబ్రవరి 21ప్రభత వార్త**



గోకవరం :రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికలు ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో 18 స్థానాలకు గాను 14 స్థానాలను బీసీ ఎస్సీ లకు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో 5 సంవత్సరాలు కాలంలో 48 ఎమ్మెల్సీ స్థానాలకు గాను18 స్థానాలు బీసీ ఎస్సీలకు మాత్రమే కేటాయించడం జరిగిందని మిగిలిన30 స్థానాలు ఓసిలకు కేటాయించారు అన్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో రాష్ట్ర ముఖ్యమంత్రి నాలుగు సంవత్సర కాలంలో బీసీ ఎస్సీలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందని తెలిపారు మిగిలిన స్థానాలు ఓసిలుకి కేటాయించడం జరిగిందని తెలిపారు సీఎం బీసీ ఎస్సీలకు స్థానిక సంస్థలు ఎమ్మెల్సీ అభ్యర్థులు ఎంపికలో అన్ని వర్గాల వారికి పెద్దపీట వేసి బీసీలు అంటే బ్యాక్వర్డ్ క్లాస్ కాదని బీసీలు అంటే బ్యాక్ బోన్ అని మరోసారి రుజువు చేశారు అన్నారు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలుతోపాటు తాను నమ్ముకున్న నాయకులకు కార్యకర్తలకు మాట తిప్పము మడం తిప్పము దర్మెళ్ళ అన్ని వర్గాలకు చెందిన వారికి సముచిత స్థానం కల్పించారు ఆన్నారు బిసి ఎస్సీలు అంతా సీఎం జగన్మోహన్ రెడ్డికి మరోసారి కృతజ్ఞతలు తెలుపుకోవాలని కోరారు మరల జగన్మోహన్ రెడ్డి బీసీ ఎస్సీలు అంతా అండదండలుగా ఉంటూ రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని అలాగే జగ్గంపేట నియోజకవర్గం శాసనసభ్యులుగా జ్యోతుల చంటిబాబు ని ఎస్సీ బీసీలు అన్ని వర్గాలవారు ఐక్యతతో వారిని గెలిపించుకోవాలని కోరారు

## టిడిపి పార్టీ కార్యాలయంపై వైసీపి రౌడీమూకల దాడి ప్రజాస్వామ్యంపై దాడే : బండారు

### గవర్నర్ కలుగజేసుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి...

**కొత్తపేట ఫిబ్రవరి21 ప్రభాతవార్త**

రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి అస్తవ్యస్తం చేస్తున్నారని,రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు సత్యానందరావు దుయ్యబట్టారు, కృష్ణా జిల్లా గన్నవరంలో పార్టీ కార్యాలయంపై దాడి ఘటనతో మరోసారి ఈ విషయం బట్టబయలైందని పేర్కొన్నారు. తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలతో రాష్ట్రం రావణకాష్టంలా మారుతున్నదని అన్నారు.స్వర్గీయ నందమూరి తారక రామారావు కుటుంబంలోని మహిళలపై గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తే దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. గన్నవరం టిడిపి కార్యాలయం పై రౌడీ మూకలు విచక్షణా రహితంగా దాడి చేయడం, టిడిపి పార్టీ కార్యాలయంలోని సామాగ్రిని ధ్వంసం చేసి మారణహెూమం సృష్టించడం రాష్ట్రంలో అరాచక పాలనకు పరాకాష్టని పట్టపగలు టిడిపి పార్టీ కార్యాలయంపై దాడి చేయడంతోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలపై కత్తులు, కర్రలతో విచాక్షణారహితంగా కొట్టి తిరిగి టిడిపి నేతలపైన కేసులు పెట్టడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. టీడీపీ నేతలుపై అక్రమ కేసులు పెట్టడాన్ని సత్యానందరావు తీవ్రంగా ఖండించారు. అసలు మనం ఎక్కడ ఉన్నాం ..ఆటవిక యుగంలో ఉన్నామా ? కిరాతక పాలనలో ఉన్నామా ? అని ప్రశ్నించారు. ఇటీవల చంద్రబాబు నాయుడు తూర్పు గోదావరి జిల్లా అనపర్తి పర్యటనలోనూ ఆటంకాలు కల్పించిన, పర్యటనకు వచ్చిన భారీ ప్రజా స్పందన చూసి ఓర్వలేక వైసిపి పార్టీ ఇలాంటి నీచపు రాజకీయాలు చేస్తోందని, ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, ప్రశ్నించిన వారిపై దాడులు నిర్వహిస్తూ రాష్ట్రాన్ని రావణకాష్టం లాగా తయారు చేసి ప్రజలను, ప్రతిపక్ష పార్టీలను భయ భ్రాంతులకు గురి చేయాలని వైసిపి నాయకులు ప్రయత్నిస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాల దృశ్యా రాష్ట్ర గవర్నర్ కలుగచేసుకుని శాంతి భద్రతలు కాపాడి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. వైసీపీ నాయకులు చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని దీనికి తగిన మూల్యం చెల్లించుకుంటారని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం పల్లి యేసు,గుర్రాల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

**ముమ్మిడివరం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**

అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవ కార్యక్రమాని మంగళవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ కృష్ణ దేవరాయ మహిళా జూనియర్ కళాశాల, రఘు పతి వెంకటరత్నం నాయుడు మహిళా డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ గంధం శ్రీరామమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మాతృ భాష యొక్క గొప్పతనాన్ని వివరించారుఅంతరించిపోతున్న మాతృభాషను కాపాడుకోవటానికి అందరు కృషిచేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మళ్ళడి నర్సింహ, సబ్బతి రాజేంద్ర ప్రసాద్,ఉంగరలగౌరి, వనచర్ల సురేష్ పాల్గొన్నారు.

## వైయస్ జగన్ పాలనలో సామాజిక న్యాయం

### బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు పెద్దపీట పై హర్షం

**సఖినేటిపల్లి, ఫిబ్రవరి 21,ప్రభాత వార్త:**



అంబేద్కర్ భావజాలంతో దేశంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ కృషి చాలా గొప్పదని నెడ్ క్యాప్ డైరెక్టర్,వైకాపా యువజన విభాగం కార్యదర్శి పాటి శివకుమార్ అన్నారు. శాసనమండలిలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సంబంధించి వైయస్ జగన్ కల్పిస్తున్న ప్రాధాన్యత ఆయా వర్గాల అభివృద్ధి పట్ల ఉన్నచిత్తశుద్ధిని, దూరదృష్టిని తెలియచేస్తోందన్నారు.తాజాగా 18 స్థానాలలో శాసనమండలి అభ్యర్థులను ప్రకటిస్తే అందులో పదకొండు మంది బీసీలు, ఇద్దరు ఎస్సీలు, ఒకరు ఎస్టీ అంటే 14 స్థానాలు బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు ఇచ్చారన్నారు. ఈ విధంగా కేటాయించి బీసీలంటే బ్యాక్ వార్డ్ కాదు బ్యాక్ బోన్ అని తాను నిత్యం చెప్పే నినాదాన్ని సి ఎమ్ నిజం చేశారన్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## స్టూడెంట్స్ క్రికెట్ టోర్నమెంట్

**ఆత్రేయపురం, ఫిబ్రవరి 20( ప్రభాత వార్త )**

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం ర్యాలి శ్యామ్ జాదు గర్ మ్యాజిక్ ఫ్యామిలీ నిర్వహిస్తున్న మ్యాజిక్ వారోత్సవాలలో భాగంగా చిన్నారులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి విజేతలకు బహుమతులను ముఖ్య అతిథి ఇంజనీర్ బళ్ళ శ్రీకాంత్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ ఈ వారోత్సవాలను 16 వ తేదీ అంబాజీపేట లో కోనసీమ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి కమల కుమారి ప్రారంభించాగా ఈ నెల 23న అంతర్జాతీయ ఇంద్రజాల దినోత్సవం వరకు వివిధ కార్య క్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. కార్య క్రమం లో శ్రీకాంత్, తేజశ్రీ, అన్నపూర్ణ మండలంలోని విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా చెస్ కన్వీనర్ గా సురేష్:



రాష్ట్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పడిన జిల్లాలకు చెస్ అసోసియేషన్ కన్వీనర్ల నియామకం జరిగింది. కోనసీమ జిల్లాకు తాడి వెంకట సురేష్ ను కన్వీనర్ గా నియమించినట్లు రాష్ట్ర చెస్ అసోసియేషన్ ప్రతినిధులు తెలియజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ జిల్లా చెస్ అసోషియేషన్ ఏర్పాటుచేసి మరింత మంది చెస్ క్రీడాకారులను తయారు చేస్తామని తెలిపారు.

## టి.డి.పి. కార్యాలయంలో కార్యకర్తల పై దాడిని ఖండించిన రాష్ట్ర టి.డి.పి ఎస్సీ సెల్ సెక్రెటరీ గునుపే భరత్.

**గోకవరం ఫిబ్రవరి 21ప్రభుత వార్త**



గోకవరం వై.సీ.పీ కార్యకర్తలు టీ.డీ.పీ కార్యకర్తలపై దాడి చేసి కార్యాలయ ఫర్నిచర్ ధ్వంసం చేసి, కార్లు పై పెట్రోల్ పోసి దహనం చేసి రాళ్లు వర్షం కురిపించి అంతటితో ఆగకుండా టి.డి.పి నేత పట్టాభి పైన రాష్ట్ర కార్యదర్శి బీసీ నేత దొంతు చిన్న పైన దాడి చేశారు .
రాష్ట్రంలో పోలీసు శాఖ తీరు చూస్తుంటే వై.సీ.పీ.లో విలీనం చేశారని గూండాలకు పోలీసులు పూర్తి స్వేచ్ఛ నిచ్చినట్లు అనుమానంగా ఉందని. రౌడీలు దాడి చేస్తూ ఉంటే పోలీసులు మౌనం గా చూస్తున్నారు. అక్కడున్న రౌడీ మూకలు కార్యాలయం పై దాడి చేసి ఫర్నిచర్, కంప్యూటర్లు , అద్దాలు పగులగొట్టి పలు వాహనాలకు నిప్పు పెట్టినా సరే పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారు. దొంతు నాని ఇంటికి మరణాయుధాలతో వెళ్లి చంపుతామని బెదిరించారు. పట్టాభిని రాత్రంతా పోలీసులు ఇబ్బందులకు గురి చేశారు వంశీ టి.డి.పి పార్టీ నుండి గెలిచి ఎమ్మెల్యే అయ్యి ఇప్పుడు వై.సీ.పీ రంగు పులుము కొని అరాచకాలు సృష్టించడానికి సిగ్గుండాలని, రాష్ట్రంలో టి.డి.పి.కి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక అనగ తొక్కలని చూస్తున్నారనీ అది వై.సి.పి వల్ల జరిగే పని కాదని, నిన్న దాడి చేసిన వారిపై నాన్ బెయిల్బుల్ కేసులు పెట్టి అరెస్టు చేయాలని , లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నిరసనలు చేపడతామని గునిపే భరత్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## 23న విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక : చైర్మన్ రాక

**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త.**
ఏపీఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక చైర్మన్ బి. సత్యనారాయణ 23న గురువారం కోనసీమలో పర్యటించనున్నారని ఏపీఈపీడీసీఎల్ డివిజనల్ ఈఈ మోకా రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వేదిక చైర్మన్ విశ్రాంత న్యాయమూర్తి సత్యనారాయణ, వేదిక సభ్యులు ఎస్.హరిబాబు, డాక్టర్ ఆర్. సురేంద్రకుమార్లు మంగళవారం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకూ ముమ్మిడివరంలోని శ్రీనివాసా ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థు లతో అవగాహన సదస్సు, అనంతరం ఈదరప ల్లిలో ఏపీఈపీడీసీఎల్ ఈఈ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల సమస్యలపై పరిష్కార వేదిక నిర్వహిస్తారని ఈఈ రవి కుమార్ తెలియజేశారు.

## ఏఐసిసి సభ్యునిగా యార్లగడ్డ రవీంద్ర



**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త.**
అఖిల భారత కాంగ్రెసు కమిటి సభ్యునిగా ఎన్నికైన యార్లగడ్డ రవీంద్ర కు బాబూ జగజ్జీవన్ రామ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మడికి శ్రీరాములు మరియు కమిటి సభ్యులు సుభా కాంక్షలు తెలియజేసారు. గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెసు పార్టీకి సేవలందించిన రవీంద్ర గారికి మంచి గుర్తింపు దక్కిందని ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు కొనియాడారు.



## ఆర్ధీక సంఘ నిధులు
## విడుదల చేయాలని డిమాండ్

**అల్లవరం, పిబ్రవరి 21, ప్రభాతవార్త;**
పంచాయతీలకు పదిహేనో ఆర్థిక సంఘ నిధులు వెంటనే విడుదల చేయాలని సర్పంచులు డిమాండ్ చేశారు. అల్లవరం మండలం పరిషత్తు కార్యాలయ సమావేశపు మందిరంలో మంగళవారం సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు సాధనాల వెంకట్రావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈసందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పదిహేనో ఆర్థిక సంఘ నిధులు విడుదల చేయాలని, దీనివల్ల పంచాయతీ అభివృద్ధికి ఆటంకంగా మారుతోందని అన్నారు. వేసవికాలంలో తాగునీటి సమస్య, పారిశుధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నందున పెండింగ్ బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సర్పంచులు దాకారపు చిరంజీవి, తిక్కిరెడ్డి శ్రీనివాస్, సుందరనీడి సాయిబాబు, ఆర్ లక్ష్మీపతిరాజు, రొక్కాల విజయలక్ష్మి, రాకాపు విజయలక్ష్మి, బమ్మి బాలవేణి తదితరులు పాల్గన్నారు.



## గ్రామీణ తపాలా శాఖల్లో
## లక్ష్యాలను పూర్తి చేయాలి

**అల్లవరం, పిబ్రవరి 21, ప్రభాతవార్త;**
అమలాపురం సబ్ డివిజన్ పరిధిలోని తంతి తపాలా శాఖ ద్వారా నూతన ఖాతాలను తెరిచి నిర్దేశించిన లక్ష్యాలను గ్రామీణ తపాలా ఉద్యోగులు పూర్తిచేయాలని అమలాపురం పోస్టల్ సూపరెంటెండెంట్ ఎస్.శ్రీధర్ అన్నారు. అల్లవరం మండల పరిషత్తు కార్యాలయ సమావేశపు మందిరంలో మంగళవారం గ్రామీణ తపాలా ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. పోస్టల్ పథకాల్లో అధిక వడ్డీలు ఇస్తారని, పోస్టల్‌శాఖ ద్వారా ఖాతాలు తెరవడం ద్వారా ప్రయోజనాలను ప్రజలకు వివరించి ఎక్కువ ఖాతాలు తెరిపించాలని ఆయన సూచించారు. ఈనెల 20 నుంచి 24 వరకు పోస్టల్ ఖాతాదారుల మేళా జరుగుతోందని, ఉద్యోగులు కొత్త ఖాతాలు ఎక్కువ తెరిపించాలని సూచించారు. పోస్టల్ ఇన్‌స్పెక్టర్ వి.వంశీకృష్ణ, సబ్ డివిజన్ మెయిల్ వార్సిల్ బసవా అనిల్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో అల్లవరం, బెండమూర్లంక, పేరూరు, సమనస గ్రామాల పరిధిలోని గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గన్నారు.



## అగ్నిప్రమాద
## బాధితులకు సాయం

**అల్లవరం, పిబ్రవరి 21, ప్రభాతవార్త**
అల్లవరం మండలం సామంతకుర్రు గ్రామంలో చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన నక్కా లక్ష్మమ్మ కుటుంబానికి దుస్తులు, నిత్యావసర సరుకులను షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం మండల శాఖ అందజేసింది. శ్రీ మోసుగంటి గంగయ్య మెమోరియల్ ట్రస్టు తరపున రూ.2,000 ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో మోసుగంటి వెంకటేశ్వరరావు, ఉప్పే నరసింహారావు, జె.లోవరాజు, సీహెచ్ ఏడుకొండలు, బి.నకులరాజు, కె.వెంకటేశ్వరరావు, ఎస్.సత్యనారాయణ, కె.సత్తిబాబు, కె.విజయకుమార్, ఎన్.ప్రసాద్, డి.రత్నకుమార్, పి.నాగరాజు తదితరులు పాల్గన్నారు.

# నేడు ప్రపంచ కవలల దినోత్సవం

**కొత్తపేట ఫిబ్రవరి21 ప్రభాతవార్త:**
సృష్టిలో మనిషిని పోలిన మనుషులు ఏడుగురు ఉంటారని మన పెద్దలు చెప్పేవారు. కవల పిల్లలను చూస్తె ఆ విషయం నమ్మవచ్చని అనిపిస్తుంది. రామాయణ కాలం నుండె ఈ కవలల గురించి పురాణాల ద్వారా మనం వింటున్నాము. రామ-లక్ష్మణులు పేర్ల మాదిరే మన వాళ్ళు కవల పిల్లలకు రామలక్ష్మణులు అని పేర్లు పెట్టేవారు. తొలిసారి 1976 సంవత్సరం ఫిబ్రవరి 22వ తేదీన ప్రపంచ కవలల దినోత్సవంగా నిర్వహించారు. అప్పటి నుండి ఆ వేడుక నిర్వహించడం చేస్తున్నారు. ఇది చాలా గొప్ప విషయం. . కొత్తపేట గ్రామానికి చెందిన వర్షిని, వర్ధిని తెలుగుదేశం నాయకులు గుబ్బల మూర్తి- ఝాన్సీ దంపతులకు కవలల సంతానం కలిగి ఉన్నారు. ఒకే కాన్పులో ఇద్దరూ పిల్లలు జన్మిస్తె అ ఇద్దరు పిల్లలను కవలలు అంటారు. వీళ్ల పోలికలు ఒకేలా ఉంటే మోనోజోగోటెక్ అని, పోలికలు వేరేగా ఉంటే డైజోగోటిక్ అంటారు.పురాణాలలో కవలలు రామాయణంలో లవకుశ లు, మహాభారతంలో పాండురాజు కుమారులు నకులుడు, సహదేవుడు గా పిలవబడే వారు. కవల పిల్లలు కలిగిన తల్లిని ఉదయాన్నే చూస్తే ఎంతో మంచి జరుగుతుందని పెద్దలు అంటారు. ప్రపంచంలో మనిషిని పోలిన మనుషులు ఉంటారంటారు. ఆ విషయం తెలియదు కానీ, సృష్టిలో కవలలకు మాత్రం ఎప్పుడూ ఒక ప్రత్యేక స్థానం ఉంటుంది. కొత్తపేట గ్రామానికి చెందిన ఈ కవలలు వర్షిని, వర్ధిని ఒకేలా అలంకరించుకుని, నడచి వస్తుంటే వారిని చూడకుండా ఉండగలమా.! ఏమాత్రం పోలికలు తేడాలు లేని వారిని చూస్తే కళ్ళు తిప్పుకోగలమా.! కవల పిల్లలను చూస్తే ప్రతి ఒక్కరి మనసుకు ఎంతో ఆనందం. అటువంటి కవల పిల్లలను కన్న తల్లిదండ్రులకు ఎంత ఆనందమో చెప్పగలమా.! కొత్తపేట వాస్తవ్యుడు గుబ్బల మూర్తికి ఇద్దరు కవల పిల్లలు. ఇద్దరూ అమ్మాయిలే. వారి పేర్లు వర్షిణి, వర్ధిణి. మా ఇంటి మహారాణులు మా అమ్మాయిలే అని గుబ్బల మూర్తి ఆనందంతో చెప్పారు. ఈ కవలలు వర్షిని, వర్ధిని కొత్తపేట భాష్యం స్కూలులో 9వ తరగతి చదువుతున్నారు. ఈ కవల పిల్లలను చూసి ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు స్థానికులు మురిసిపోతారని మూర్తి అన్నారు.



## గన్నవరంలో టీడీపీ ఆఫీసుపై జరిగిన దాడే
# జగన్ రెడ్డి సైకో ఇజానికి నిదర్శనం : జ్యోతుల నవీన్



**కాకినాడ సిటీ,పిభ్రవరి 21(ప్రభాతవార్త)**
గన్నవరం తెలుగుదేశం పార్టీ ఆఫీసుపై సైకో జగన్ రెడ్డి అనుచర గణం చేసిన అరాచకం రాష్ట్ర ప్రజలే కాకుండా యావత్ దేశ ప్రజలు ఆంధ్రప్రదేశ్ లో ఇంత అరాచక పాలన సాగుతోందని తెలుసుకున్నారని తమ పార్టీ ఆఫీసుపై దాడి చేసి దాడిలో గాయపడిన టిడిపి నాయకులు కార్యకర్తలపై వైసీపీ పోలీసులు కేసులు పెట్టడం జగన్ రెడ్డి నిరంకుశ పాలనకు నిదర్శనం అని తెలుగుదేశం పార్టీ కాకినాడ పార్లమెంట్ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ దుయ్యబట్టారు. గన్నవరం తెదేపా పార్టీ కార్యాలయంపై జరిగిన దాడిపై జ్యోతుల నవీన్ స్పందించారు. తెలుగుదేశం పార్టీ లో పుట్టి పెరిగి అదే పార్టీ ఆఫీసు లో అధికారం చలాయించిన వల్లభనేని వంశీ అదే పార్టీ ఆఫీసుపై దాడి చేయించడం తల్లి పాలు తాగి రొమ్ము రొమ్ము గుద్దడం అని పార్టీ ఆఫీసుపై వంశీ దాడి చేశారనడానికి పోలీసులే ప్రదాన సాక్షం అని సైకోలు, రాక్షసులు వైసీపీ పార్టీ లోనే ఉన్నారని గన్నవరం లో జరిగిన ఘటనపై అసలు మనం ప్రజా పాలనలో ఉన్నామా, రాక్షస పాలనలో ఉన్నమా అనే అనుమానం ప్రతి ఒక్కరికీ కలుగుతుందని, టిడిపి పార్టీ ఆఫీసుపై జరిగిన దాడి ప్రతి ఒక్కరూ ఖండించాలని వైసీపీ నాయకులు ప్రతిపక్షాలపై దాడులు చేస్తుంటే ప్రజలు వెంటనే స్పందిస్తున్నారు తప్ప పోలీసులు అంతా అయిపోయిన తర్వాత రావడం జగన్ రెడ్డి పాలనకు నిదర్శనం అని ఇప్పటికైనా రాష్ట్ర డిజిపి స్పందించి జరిగిన దాడిని నిష్పక్షపాతంగా విచారణ చేసి దాడి చేయించిన వారిని చేసిన వారిని కఠినంగా శిక్షించాలని నవీన్ డిమాండ్ చేశారు.

# మాతృభాషను వారసత్వ సంపదగా అందించాలి ...

## రాష్ట్ర దృశ్య కళల అకాడమీ చైర్ పర్సన్ సత్య శైలజ.





**అమలాపురం, పిబ్రవరి 21,ప్రభాతవార్త**
అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం అమలాపురం ఘనంగా నిర్వహించారు.మాతృభాష అమృత తుల్యమని, బాల్యం నుండి పిల్లలకు మాతృభాష పట్ల ఆసక్తిని, అభిరుచిని కలిగించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైన, ఉపాధ్యాయులపైన ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దృశ్య కళల అకాడమీ చైర్ పర్సన్ కుడుపూడి సత్య శైలజ అన్నారు.స్థానిక ఎస్. కె .బి .ఆర్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో ,అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా, మంగళవారం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వడలి రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన తెలుగు వైభవం సాహితీ సదస్సుకు ముఖ్యఅతిథిగా కుడిపూడి సత్య శైలజ విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యం నుండి అమ్మ భాషను, అమ్మ భాషలో ఉన్న వివిధ సాహితీ ప్రక్రియలను అభ్యసిస్తే, పరిపూర్ణ వ్యక్తిత్వం కలుగుతుందని అన్నారు.సభకు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వడలి రాధాకృష్ణ అధ్యక్షత వహించారు.రాష్ట్ర ప్రభుత్వ సాహిత్య పురస్కార గ్రహీత ,తెలుగు విభాగాధిపతి డాక్టర్ ఎస్.ఆర్.ఎస్ కొల్లూరి మాట్లాడుతూ మాతృమూర్తి, మాతృభాష సర్వదా ప్రాతః స్మరణీయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో కుడిపూడి భరత్ భూషణ్, తెలుగు అధ్యాపకులు పెమ్మరాజు గోపాల్, డాక్టర్ కె.టి.పద్మజ, వై అంజలి పాల్గొని ప్రసంగించారు .అలాగే స్థానిక మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు పుత్సా రాజేశ్వరి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో విశ్రాంత తెలుగు పండితులు రేమెళ్ళ రామ సూర్యనారాయణ మాతృభాష ప్రాశస్త్యం గురించి, వైభవం గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ ప్రాథమిక విద్యను మాతృభాషలోనే చదవాలని, అప్పుడే మాతృభాష మృత భాషగా మారకుండా ఉంటుందని రేమెళ్ళ అన్నారు. ఈ సమావేశంలో విశ్రాంత తెలుగు ఉపాధ్యాయిని వేదనభట్ల సాయిలక్ష్మి అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఆవిర్భావం వెనుక ఉన్న చరిత్రను సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి యర్రమిల్లి అనంతలక్ష్మి, మాజీ అధ్యక్షురాలు పేరి లలిత, యర్రమిల్లి రామ తులసి, శిష్టా లక్ష్మి, దువ్వూరి సుబ్బలక్ష్మి, సీతా మహాలక్ష్మి, పుత్సా కృష్ణ కామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే రామకృష్ణ పరమహంస జన్మదిన సందర్భంగా స్థానిక రామకృష్ణ సమితిలో వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటుచేశారు.

## సేకరించిన భూములను
# జాయింట్ కలెక్టర్ పరిశీలన

**అల్లవరం, పిబ్రవరి 21, ప్రభాతవార్త**
ఓడలరేవు గ్రామంలోని ఓఎన్జీసీ క్షేత్రం నిర్మాణం కోసం ఏపీఐఐసీ సేకరించిన భూములను జిల్లా సంయుక్త కలెక్టర్ ధ్యానచంద్ర మంగళవారం పరిశీలించారు. ఈభూములు రిజిస్ట్రేషన్ చేయడానికి నిషేదింపబడిన జాబితా నుంచి తొలగించే విషయంలో చేపట్టే చర్యల్లో భాగంగా ఈ పరిశీలన చేసినట్లు అధికారులు తెలిపారు. జాయింట్ కలెక్టర్ వెంట తహసీల్దార్ ఎన్ఎస్ఎస్ ప్రసాద్, ఆర్ఐ దుర్గాశ్రీనివాస్ తదితరులు పాల్గన్నారు.






## సీనియర్ జర్నలిస్ట్ ముక్కామలకు
## మధుశ్రీ పురస్కారం

**అమలాపురం, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త**
కవి, సీనియర్ పాత్రికేయుడు ముక్కామల చక్రధర్ అరుదైన పురస్కారానికి ఎంపికయ్యారు. విశిష్ట కవి మధు నాపంతుల సత్యనారాయణ మూర్తి పేరు మీద కవులకు అందించే మధుశ్రీ కథా గౌరవం పుర స్కారం ఈ సంవత్సరం ముక్కా మల చక్రధర్ ను వరించింది. తాను రచించిన కేరాఫ్ కూచి మంచి అగ్రహం కథా సంకలనం ద్వారా ముక్కామల ఈ పుర స్కారానికి ఎంపికయ్యారు. మార్చి 5 న మధు నాపంతుల సత్యనారాయణ మూర్తి స్వగ్రా మం, ఫ్రెంచ్ యానంలోని పల్లి పాలెం నందు జరిగే ప్రత్యేక కార్యక్రమంలో పురస్కారాన్ని మరియు 10 వేల రూపాయల నగదు బహుమనాన్ని ముక్కా మలకు అందజేయనున్నారు. సాహితీ రంగంలో పేరెన్నిక గన్న మధు నాపంతుల సత్యనారా యణ మూర్తి పేరుమీద అందించే అరుదైన పురస్కారం పొందిన ముక్కామల కి ఈ సందర్భంగా పలువురు అభినందించారు.



## తైక్వాండోలో ఆదిత్య విద్యార్థి దివ్యకు బంగారు పతకం

**గండేపల్లి ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):**
గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల కు చెందిన తృతీయ సంవత్సరం ఈసీఇ చదువుచున్న కే.దివ్య కాకినాడలో నిర్వహించిన సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆదిరెడ్డి రమేష్ తెలిపారు. మార్చి నెలలో చెన్నై లో నిర్వహించు సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక కావడం అభినందనీయం అని డా. రమేష్ అన్నారు. ఈ సందర్భంగా చి.దివ్య ను ను డీన్ డా. పి.ఎస్.వి.వి. ఎస్.ఆర్. కుమార్, ఈ సి ఇ. విభాగాధిపతి డా. జి.రామకృష్ణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ టి. ఎన్.వి. ఎస్.రామచంద్రన్, ఫిజికల్ డైరెక్టర్స్ డా. ఎన్. రవి,శంకర్ రావు, తదితరులు అభినందించారు.



## ఆదిత్య ఐ.టి విభాగంలో
## విజయవంతంగా ముగిసిన వర్క్ షాప్

**గండేపల్లి ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):**
గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల కు చెందిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐ.టి) విభాగం లో అరురోజుల పాటు నిర్వహించిన ఎ.డబ్ల్యు.ఎస్.క్లౌడ్ కంప్యూటింగ్ అనే వర్క్ షాప్ విజయవంతంగా ముగిసినట్లు విభాగాధిపతి డా. ఎం. వి.రాజేష్ తెలిపారు. ఏ పి ఎస్ ఎస్ డి సి కి చెందిన వి.అనిల్ నేతృత్వంలో విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందించారు ఐ టి రంగంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి నూతన టెక్నాలజీని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని అందిపుచ్చుకోవాలి అని తెలిపారు. అమెజాన్ వెబ్ సర్వీసు యొక్క అవశ్యకత మరియు అవకాశాలను గురించి వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా ఎం.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఇటువంటి వర్క్ షాప్ ల ద్వారా లేటెస్ట్ టెక్నాలజీని అందిపుచ్చు కోడానికి ఎంతో మేలు చేస్తాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీన్. డా. ఎస్.రమాశ్రీ, వర్క్ షాప్ కో కన్వీనర్ డి.చిరంజీవి,ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ఇస్రోలో కీలక శాస్త్రవేత్తగా ఉమాదేవి



అంతరిక్ష రంగంలో.. ఇస్రో చేస్తున్న అద్భుతాల గురించి పరిచయం అవసరం లేదు. అటువంటి సంస్థలో ఇంటర్న్‌షిప్‌తో మొదలైన ఆమె ప్రయాణం నేడు కొత్త శిఖరాల చేరుకుంది. భూటాన్‌లో ఇస్రో కొత్తగా స్థాపించిన గ్రౌండ్ స్టేషన్‌కి సారథిగా బాధ్యతలు తీసుకున్నారు తెలుగు తేజం.. షాద్‌నగర్ ఆడపడుచు గొట్టిముక్కల ఉమాదేవి. ఇస్రోలో కీలక శాస్త్రవేత్తగా తనదైన ముద్రవేసిన ఆమె ప్రయాణాన్ని తెలుసుకుదాం..

మానాన్న గోపాలవరావు మాజీ ప్రధాని పివి నరసింహారావు వద్ద 15 ఏళ్లపాటు పిఎస్‌గా పనిచేశారు. అమ్మ లక్ష్మీబాయి. నేను హైదరాబాద్‌లోనే పుట్టి పెరిగా. మాడపాటి బాలికల ఉన్నత పాఠశాలలో చదువుకున్నా. కమలానెహ్రూ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా చేశా. రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకర్‌గా బంగారు పతకాన్ని అందుకున్నా. ఇంటర్న్‌షిప్ కోసమని బాలానగర్‌లోని పరిశ్రమల్లో ప్రయత్నిస్తున్నప్పుడు ఇస్రోకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్‌సి)కు వెళ్లా. అక్కడున్నవారు ఓ మంచి ఉద్యోగం ఉంది దరఖాస్తు చేసుకొమ్మని సలహా ఇవ్వడం.. 1984లో విధుల్లో చేరిపోవడం చకచకా జరిగిపోయాయి. ఆ తర్వాత ఇంజినీరింగ్ గ్రాడ్యుయేషన్ (ఏఎంఐఇటిఇ) పూర్తి చేసి అక్కడే ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్నా. అప్పటికి ఇస్రో అంతర్జాతీయంగా తన సేవలని విస్తరించేందుకు ముమ్మరంగా ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా భారతీయ రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాలకోసం కొత్త గ్రౌండ్‌స్టేషన్ సిస్టమ్‌లు ఏర్పాటు చేసి నిపుణుల కోసం చూస్తోంది. ఎన్ఆర్ఎస్‌సిలో నాకున్న అనుభవం, పరిజ్ఞానంతో ఆ అవకాశాన్ని అందుకుని గ్రౌండ్ స్టేషన్‌లోని శాటిలైట్ డేటా రిసెప్షన్ సిస్టమ్ విభాగంలో ఉన్నతోద్యోగినిగా చేరిపోయాను. అధికారుల ప్రోత్సాహం.. నూతన ఆవిష్కరణలపై ఉత్సుకతతో కెరియర్‌లో ఎన్నో విజయాలు సాధించా.

**కొత్త బాధ్యతలు...** భూటాన్‌కు ఉపగ్రహ సేవలతోపాటు సైన్స్ అండ్ టెక్నాలజీ సహకారం అందిస్తోన్న ఇస్రో తాజాగా అక్కడో గ్రౌండ్ స్టేషన్‌ను స్థాపించింది. ఆ స్టేషన్‌కి సారథ్యం వహించే బాధ్యతలని నాకప్పగించారు. అంటార్కిటికాలోని గ్రౌండ్ స్టేషన్‌ని ఆధునికీకరించే పనులూ మొదలుపెట్టాం. ఇందుకోసం భూటాన్, గడ్డకట్టే చలిలో అంటార్కిటికా వెళ్లి స్వయంగా ఆ పనులు పర్యవేక్షించా. భవిష్యత్తులో అంటార్కిటికా, తెలంగాణలోని షాద్‌నగర్ గ్రౌండ్ స్టేషన్‌కి మధ్య మెరుగైన అనుసంధానం కోసం పనులు చేపట్టాం. ఇక్కడి నుంచి విదేశీ అంతరిక్ష సంస్థలు సైతం సేవలు పొందే వీలుంది. దీని ద్వారా ఇస్రోకు వాణిజ్యపరంగా మరింత రాబడీ రానుంది. అంటార్కిటికాలోని భారతి స్టేషన్‌లో ట్రై-బ్యాండ్ గ్రౌండ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసినందుకూ, షాద్‌నగర్ గ్రౌండ్ స్టేషన్‌లో ఎర్త్ అబ్బర్వేషన్ శాటిలైట్‌ల కోసం ఇంటిగ్రేటెడ్ మల్టీమిషన్ గ్రౌండ్ సెగ్మెంట్‌ను ఏర్పాటు చేసినందుకూ మా బృందంతో కలిసి ఎక్స్‌లెన్స్ అవార్డులని అందుకున్నా. ఇక స్పేస్ సిస్టమ్ మేనేజ్‌మెంట్‌లో నా సేవలకు ఆస్ట్రోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా నుంచి వ్యక్తిగతంగా ఎక్స్‌లెన్స్ అవార్డు అందుకున్నా.

**ఆ బాధ కుంగతీసినా...** నా విజయాలకు కారణం నాభర్త శ్రీనివాస్, తల్లిదండ్రులే. వారి ప్రోత్సాహంతోనే ఇవన్నీ సాధ్యమయ్యాయి. అమ్మానాన్నలు ఇద్దరూ రెండేళ్ల వ్యవధిలోనే చనిపోయారు. ఆ సమయంలో మానసికంగా చాలా కుంగిపోయాను. అప్పటికి మా పిల్లలు స్కూల్‌కి వెళ్తున్నారు. ఆ బాధని దిగమింగుకుని ఇటు కెరియర్‌ని, అటు ఉద్యోగాన్ని సమన్వయం చేసుకున్నా. పరిశోధనైనా, ఆవిష్కరణైనా, మరే బాధ్యతైనా.. చిత్తశుద్ధి, అంకితభావం, అభిరుచితోనే సాధించవచ్చు. సమయ నిర్వహణ, పనితీరు, షెడ్యూల్‌కు తగిన మార్పులు చేసుకోవడంతో కుటుంబ బాధ్యతలను సైతం చక్కగా సమన్వయం చేసుకోవచ్చు. ❑

# మనకు మనమే పోటీ !



మహిళలు గాజు తెరలను బద్దలుకొట్టుకుని పైపైకి దూసుకుపోవాలంటే ప్రయాణంలో అలసిపోకూడదు. అందుకే ముందు మనతో మనం పోటీ పడాలి అంటారు కెరియర్ నిపుణులు అందుకోసమే ఈ సూచనలు.

❖ జీవితంలో ఉన్నతంగా ఎదగాలంటే.. కాలంతో పాటు మనమూ మారాలి. మార్పుని అంగీకరించాలి. నిర్వహణా సామర్థ్యాలు పెంచుకోవాలి. నిజానికి మహిళలకు ఈ విషయం తెలిసినా.. సరైన ప్రణాళిక లేక సమన్వయ లోపం వారిని ఇబ్బంది పెడుతుంది. పెద్ద పెద్ద లక్ష్యాలను చేరుకునేందుకే ప్రణాళికలు అనే అపోహవీడి.. ప్రాధాన్యతా క్రమంలో వాటిని తయారు చేసుకోండి. మూస ధోరణులకు చెల్లు చీటీ చెప్పి.. ఆలోచనలో, ఆహార్యంలో, పనితీరులో.. మార్పు చేసుకోగలిగితే.. మీకు మీరే సాటి.

❖ కెరియర్‌లో ఓటమి ఎదురైతే ఇక ఏమీ చేయలేం అనుకోవద్దు. అలాగని ప్రతిసారీ జరిగిన తప్పుని పొరబాట్లని కప్పి పుచ్చుకోవద్దు. ప్రతి పనికీ ప్లాన్ బి ఉంచుకోగలిగితే. వైఫల్యాలు తగ్గుతాయి.

❖ ఇతరులతో పోటీ పడటం వల్ల కొన్నిసార్లు అనారోగ్యకరమైన పోటీ, ప్రతికూల ఆలోచనలు, మానసిక ఆందోళన తలెత్తుతాయి. వీటిని అధిగమించాలంటే ఏ ఉద్యోగంలో అయినా తోటివారి నుంచి పోటీ తప్పదనే విషయాన్ని అంగీకరించాలి. అలాగని దాన్ని అసూయగానో, విద్వేషంగానో మార్చుకోవద్దు. ఎదుటివారి బలాల్ని అంగీకరించగలగాలి. అవి మనలో ఎందుకు లోపించాయో సమీక్ష చేసుకోవాలి. అప్పుడే ముందుకు సాగిపోగలరు. ❑

# చేపల ఇగురు



కావలసినవి

.. . పచ్చి చిన్న చేపలు - కెజి, కారం-మూడు టీస్పూన్లు, కరివేపాకు-రెండు రెమ్మలు, అల్లం-రెండు అంగుళాల ముక్క, పుల్లటి పచ్చిమామిడికాయ-ఒకటి, పచ్చికొబ్బరి తురుము-కప్పు, పసుపు-చిటికెడు, పచ్చిమిర్చి- నాలుగు, ఉప్పు- రుచికి సరిపడా, గార్నిష్‌కోసం: ఆవాలు-టీస్పూను, ఉల్లిపాయ ముక్కలు-పావుకప్పు, కరివేపాకు-రెమ్మ, ఆయిల్-రెండు టేబుల్ స్పూన్లు.

**తయారీ విధానం :** మామిడికాయ తొక్కతీసి ముక్కలుగా తరిగిపెట్టుకోవాలి. చేపలను శుభ్రం చేసి నీచు వాసనలేకుండా ఐదారుసార్లు కడిగి పక్కన పెట్టుకోవాలి. అల్లంని తొక్కతీసి పేస్టుచేయాలి. పచ్చికొబ్బరి తురుములో పసుపువేసి మెత్తగా రుబ్బుకోవాలి. బాణలిలో మామిడికాయ ముక్కలు, కరివేపాకు, అల్లం పేస్టు, మిరపకాయలు,కారం, రుచికి సరిపడా ఉప్పు, కప్పు నీళ్లుపోసి ఉడికించాలి. మామిడికాయ ముక్కలు డికిన తరువాత శుభ్రం చేసి పెట్టుకున్న చేపలను వేయాలి. చేపలు ఉడికిన తరువాత కొబ్బరి పేస్టు వేసి మరో 10 నిమిషాలు ఉడికించి దించేయాలి. ఇప్పుడు తాలింపు బాణలిలో అయిల్ వేసి వేడెక్కనివ్వాలి, ఆయిల్ వేడెక్కిన తరువాత ఆవాలు, ఉల్లిపాయ ముక్కలు, కరివేపాకు వేసి వేయించాలి. ఉల్లిపాయలు బ్రౌన్ రంగులోకి మారాక తాలింపుని ఉడికిన చేపల కూరలో వేసి కలుపుకుంటే చేపల ఇగురు రెడీ. ❑

# పెదాలు నల్లబడుతున్నాయా?



ఎస్పిఎఫ్ 15 లేదా అంతకంటే ఎక్కువ ఉన్న లిప్‌బామ్‌ను రోజూ బయటికి వెళ్లే ముందు పెదాలకు రాసుకోవాలి. తద్వారా అతినీల లోహిత కిరణాల ప్రభావం అధరాల పై పడకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే పెదాలకు అడ్డుగా మాస్క్ ధరించడం లేదా స్కార్ఫ్‌తో కవర్ చేసుకోవడం వంటి జాగ్రత్తలు పాటించడం మంచిది.

◗ విటమిన్-ఎ పిగ్మెంటేషన్ సమస్యను తగ్గించడంలో సహకరిస్తుంది. అందుకే ఈ పదార్థం ఉన్న లిప్‌టామ్‌లు, లప్‌క్రీమ్‌లు తరచూ ఉపయోగించడం వల్ల ఫలితం ఉంటుంది. అలాగే 'ఎ' విటమిన్ నిండి ఉన్న చిలగడదుంప, క్యారట్, పాలకూర, బ్రకలీ.. వంటివి రోజువారీ ఆహారంలో చేర్చుకోవడమూ ముఖ్యమే.

◗ లిప్ పిగ్మెంటేషన్ని దూరం చేసుకొని పెదాలకు సహజసిద్ధమైన రంగును అందించాలంటే ఈ మిశ్రమం చక్కగా పనిచేస్తుంది. కొబ్బరి నూనె, నిమ్మరసం కొద్ది మొత్తాల్లో తీసుకొని కలుపుకోవాలి. దీన్ని పెదాలపై అప్లై చేసుకొని కొన్ని నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి. ఇలా రోజుకు రెండుసార్లు కొన్ని రోజుల పాటు చేస్తే ఫలితం కనిపిస్తుంది.

◗ రాత్రి పడుకునే ముందు పెదాలకు ఆలివ్ ఆయిల్ రాసుకున్నా ఫలితం ఉంటుందంటు న్నారు నిపుణులు ఇది పొడిబారి పోయి పాలిపోయిన పెదాలకు తేమనందిస్తుంది. తద్వారా అధరాలు మృదువుగా మారడంతో పాటు మంచి రంగులోకి వస్తాయి.

◗ మెలనిన్ స్థాయుల్ని అదుపు చేసే శక్తి కలబందకు ఉందని చెబుతోంది ఓ అధ్యయనం. అందుకే కలబంద గుజ్జును రోజూ రాత్రి పూట పెదాలపై రాసుకొని కాసేపు మర్దన చేసు కోవాలి. తద్వారా చర్మానికి తేమ అంది పెదాలు మృదువుగా మారతాయి.

◗ కొంతమందికి పదే పదే పెదాలను నాలుకతో అద్దడం, పంటితో కొరకడం అలవాటు! దీనివల్ల కూడా పెదాలు పొడిబారి రంగు మారిపోయే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. కాబట్టి ఈ అలవాటును పూర్తిగా మానుకోవడం మంచిదంటున్నారు.



◗ తేనెను పెదాలపై రాసుకొని ఆరే వరకు అలాగే ఉంచుకోవాలి. లేదంటే పడుకు నే ముందు అప్లై చేసుకొని రాత్రంతా ఉంచుకొని మరుసటి రోజు చల్లటి నీళ్లతో కడిగేయాలి. ఇలా సమస్య తగ్గే వరకూ క్రమం తప్పకుండా చేయాల్సి ఉంటుంది. ◗ పెదాలకు తాత్కాలికంగా రంగులద్దడానికి లిప్‌స్టిక్‌ని ఉపయోగి స్తుంటాం. నిజానికి ఇందులో బోలెడన్ని రసాయనాలుంటాయి. అందుకే వాటికి బదులు ఇలా ఇంట్లోనే లిప్‌స్టిక్‌ని తయారుచేసుకోవచ్చు. ◗ ఇందుకోసం. .స్ట్రాబెర్రీ, రాస్బెర్రీ సమపాళ్లలో తీసుకొని దీనికి కొద్దిగా కలబంద గుజ్జు చేర్చి మెత్తగా మిక్సీ పట్టుకోవాలి. ఈ మిశ్రమాన్ని తరచూ పెదాలకు రాస్తుంటే కొన్ని రోజుల్లోనే ఫలితం కనిపిస్తుంది. పైగా పెదాలు దొండపండులా తయారవుతాయి కూడా! ◗ నిమ్మరసం, బీట్‌రూట్ రసం.. వంటివి పెదాలపై నేరుగా ఉపయోగించడం వల్ల లిప్ పిగ్మెంటేషన్ని దూరం చేసుకోవచ్చు. ◗ పడుకునే ముందు బీస్‌వ్యాక్స్, షియా బటర్.. వంటి సహజసిద్ధమైన ఉత్పత్తుల్ని అప్లై చేసుకోవడం వల్ల పెదాలకు పోషణ లభిస్తుంది. సమస్య కూడా తగ్గుముఖం పడుతుంది. ఇలా సహజసిద్ధమైనవి కాకుండా బయటి నుంచి ఎలాంటి ( కీమ్‌లు, లిప్‌బామ్/ లిప్ జెల్.. వంటివి వాడాలను కున్నా.. ముందుగా నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. ❑

# ఇవి గుప్పెడుంటే చాలు..

**ఖాళీ కడుపుతో ఆఫీసుకి పరుగులు.. ఒక్కోసారి ఊసుపోకా ఆకలనిపిస్తుం టుంది. హ్యాండ్ బ్యాగులో ఈ విత్తనాలుంచుకోండి. ఆకలి బాధుండదు. ఆరోగ్యానికి తోడు అందాన్నీ పరిరక్షిస్తాయివి.**



**గుమ్మడి..** విటమిన్ కె, ఇనుము, సోడియం, కార్బోహైడ్రేట్లు, పీచు, ప్రొటీన్లు వీటిలో మెండుగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు శరీరకణాలను రక్షించి, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. పీచు జీర్ణశక్తిని మెరుగుపరిచి శరీరంలోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు బయటికి పంపుతాయి. దీంతో అధికబరువూ దూరం. మెగ్నీషియం రక్తంలో చక్కెర స్థాయులను సమన్వ యం చేసి, మధు మేహాన్ని దరిచేరనీ యదు. రక్త పోటును తగ్గించి హృద్రోగాలు రాకుండా చూస్తుంది. ఈ గింజల్లోని అమైనోయాసిడ్స్, జింక్, కాపర్, సెలీనియం మెదడుకు విశ్రాంతినిస్తాయి. దీంతో ఒత్తిడి, ఆందోళన వంటివి ఎదురుకావు.

**పుచ్చ గింజలు..** మెగ్నీషియం, జింక్, ఐరన్, మంచి కొవ్వులు పుష్కలంగా ఉండే వీటిలో కెలోరీలు తక్కువ. దీంతో అధిక బరువు సమస్య ఉండదు. చర్మాన్ని మెరిపిస్తాయి. వీటిలోని ప్రొటీన్లు జుట్టు రాలడం, చివర్లు చిట్లడం వంటి సమస్యలను అరికట్టి, ఒత్తైన శిరోజాలను అందిస్తాయి. ఇంకా వ్యాధినిరోధక శక్తిని పెంచి అనారోగ్యాలను దూరంగా ఉంచుతాయి. విటమిన్ బి నరాల వ్యవస్థను సక్రమంగా జరిగేలా చేసి మెదడును ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ గింజలు నెలసరిలో వచ్చే మూడ్ స్వింగ్స్‌నీ దూరం చేయడంతోపాటు జీవక్రియలు సక్రమంగా జరగడానికీ దోహదపడతాయి.

**సబ్జా....** యాంటీ ఆక్సిడెంట్స్, పీచు, ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్, కార్బొహైడ్రేట్లు, కాల్షియం, ఇనుము, మెగ్నీషియం, జింక్ బి1, బి3 విటమిన్లు ఎముకల బలహీనతను నిరోధిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయులను అదుపులో ఉంచుతాయి. వీటిలోని కెలోరీలు తక్షణ శక్తిని అందిస్తాయి. ❑

# వేగంగా ఆఫీస్ పని!



**కొందరు ఆఫీసు పనిని ఎంతో తేలిగ్గా చేసేస్తారు. మరికొందరు దాన్నో బరువుగా భావిస్తూ ఒత్తిడిని పెంచుకుం టారు. మీరు కూడా ఆఫీసు పనిని చకచకా పూర్తిచేయాలను కుంటున్నారా? అయితే ఈ మార్పులని ఆహ్వానించండి..**

❖ ఎక్కువ గంటలు పనిచేయాలనే లెక్కల కంటే.. చేసే పనిని ఎంత స్మార్ట్‌గా, నాణ్యంగా పూర్తిచేస్తామన్నదే ముఖ్యం. ఏది ముఖ్యమో నిర్ధరించుకుని.. ప్రాధాన్య క్రమంలో పూర్తి చేయండి. నర్విరామంగా పనిచేసినా.. పనిలో నాణ్యత దెబ్బతినే అవకాశం ఉంది. రెండు గంటలకోసారైనా చిన్నపాటి విరామాలు తీసుకోవడం వల్ల ఒత్తిడి దరి చేరదు.

❖ తినీ తినక.. హడావుడిగాఆఫీసుకెళ్లిన కొద్దిసేపటికే ఆకలి మొదలవుతుంది. ఇలాంటప్పుడు ఖాళీ కడుపుతో ఉండిపోయినా, జంక్‌ఫుడ్ తినడం మొదలుపెట్టినా జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపిస్తాయి. అందుకే కాసిని నట్స్, ఎండు ద్రాక్ష, ఖర్జూరం వంటివి దగ్గర ఉంచుకోండి. ఇవి మీకు తక్షణశక్తిని ఇవ్వడంతో పాటూ ఆకలినీ తగ్గిస్తాయి.

❖ డెస్క్‌టాప్ మీద అయినా, డెస్క్ మీద అయినా.. అవసరం లేని ఫోల్డర్లూ, కాగితాలూ, ఫైల్స్ వంటివన్నీ ఎప్పటకప్పుడు తీసేయండి. ఇంటిని అందంగా చక్కదిద్దుకున్నట్టే డెస్క్‌నీ అందంగా సర్దేయండి. మనసు ప్రశాంతంగా ఉంటుంది.ఓ చిన్న మొక్కను మీ టేబుల్‌పై పెట్టండి. ఆహ్లాదంగా అనిపిస్తుంది.

❖ ఆఫీసుకు వెళ్లింది మొదలు.. గంటలతరబడి కూర్చుని పనిచేస్తుంటాం. దానివల్ల బరువు పెరగడం ఒక్కటే కాదు. శక్తి కూడా తగ్గుతుంది. దాంతో కాసేపు కూర్చోగానే త్వరగా అలసిపోతుంటాం. ఏ కొద్ది సమయం చిక్కినా నాలుగు అడుగులు వేయడానికి ప్రయత్నించండి. వాడే కంప్యూటర్ ఎత్తు, మనం కూర్చునే విధానం అన్నీ సరి చూసు కోవాలి. లేదంటే దీర్ఘకాలం లో చూపు తగ్గడం, నడుం నొప్పి, కాళ్లవాపులు వంటివి ఎదురు కావొచ్చు. ❑

# తరిగిన కూరగాయలను ఇలా భద్రపరచండి

రోజూ ఉదయం వంట చేయడానికి ముందు కాయగూరలు కట్ చేయాలంటే కాస్త ఎక్కువ సమయం పడుతుందని ముందే కట్ చేసి పెట్టుకుంటారు కొంతమంది. అయితే అలా కట్ చేసిన కూరగాయల్లో కొన్ని రకాలు తాజాగానే ఉన్నా.. మరికొన్ని మాత్రం పాడవుతుంటాయి. ఈ క్రమంలో కట్ చేసిన కూరగాయలు ఏ విధంగా భద్రపరచుకోవాలో ఓసారి చూద్దాం రండి..

**దుంప జాతికి చెందినవైతే...** బంగాళాదుంపలు, ముల్లంగి, క్యారట్.. మొదలైన కూరగాయల్ని కట్ చేసి ఎక్కువ రోజులు ఫ్రిజ్‌లో భద్రపరచడం వల్ల అవి వాటి మృదుత్వాన్ని కోల్పోతాయి. అలాగే వాటి రంగు కూడా మారిపోతుంది. దుంప జాతి కూరగాయల్లో ఉండే తేమ శాతం తొందరగా తగ్గిపోవడం వల్ల వాటి రుచి కూడా తగ్గిపోతుంది. అందుకే ఇటువంటి దుంప జాతి కూరగాయల్ని కట్ చేసిన తర్వాత వాటిని ఒక గిన్నెలో నీరు పోసి వదులుగా మూతపెట్టి భద్రపరచాలి. అయితే ఇంత జాగ్రత్తగా ఉంచినా అవి కేవలం ఒక రోజు మాత్రమే తాజాగా ఉంటాయి. కాబట్టి వండుకోవడానికి ఒక రోజు ముందు మాత్రమే వాటిని కట్ చేసుకోవడం ఉత్తమం. ఈ పద్ధతి పాటించడంలో ఏమాత్రం ఇబ్బంది ఉన్నా కట్ చేసిన ఈ కాయగూర ముక్కల్ని ఒక తడి టవల్‌లో చుట్టి కూడా ఫ్రిజ్‌లో భద్రపరుచుకోవచ్చు.

**ఆకుకూరలు...** ఆకుకూరలు ఫ్రిజ్‌లో భద్రపరచడానికి ముందే వాటి ఆకులను కొమ్మల నుంచి వేరు చేయాలి. ఈ విధంగా వేరు చేసిన ఆకుల్లో కూడా ఎండిపోయినవి, వాడిపోయినవి, కుళ్లినట్లు ఉన్నవాటిని వేరుచేసి పక్కకు తీసేయాలి. ఇప్పుడు మిగతా తాజా ఆకుల్ని ఫ్రిజ్‌లో పెట్టిచ్చు. దీనికోసం ఒక పేపర్ టవల్ లేదా పలుచని కాటన్ వస్త్రం తీసుకుని అందులో ఈ ఆకులు వేసి చుట్టేసి ఫ్రిజ్‌లో భద్రపరుచుకోవాలి. అయితే ఈ ఆకుకూరలు సాధారణంగా రెండు రోజులు మాత్రమే తాజాగా ఉంటాయి.

**క్యాబేజీ, క్యాలీఫ్లవర్, బ్రకలీ...** క్యాబేజీ వంటి కాయగూరల్ని కట్ చేసిన వెంటనే ఒక ప్లాస్టిక్ కవర్‌లో వేసి వెంటనే ఫ్రిజ్‌లో భద్రపరుచుకోవాలి. ఇక క్యాలీఫ్లవర్, బ్రకలీ వంటి కూరగాయలైతే కట్ చేసినప్పటికీ వాటిలోని తేమని అంత తొందరగా కోల్పవు. అందుకే క్యాలీఫ్లవర్‌ని గాలి చొరబడని డబ్బాలో వేసి భద్రపరుచుకోవాలి. బ్రకలీ కట్ చేసిన తర్వాత నెట్‌తో ఉన్న కవర్స్‌లో వేసి ఫ్రిజ్‌లో పెట్టుకుంటే ఎక్కువ సమయం తాజాగా ఉంటాయి.

**వంకాయలు...** సాధారణంగా వంకాయలు కట్ చేసిన కాసేపటికే రంగు మారిపోవడం మనం గమనిస్తూ ఉంటాం. అయితే వాటి మీద పసుపు, నిమ్మరసం కలిపిన నీటిని చల్లితే అవి రంగు మారకుండా తాజాగా ఉంటాయి. అలాగే కట్ చేసిన వంకాయల్ని ఫ్రిజ్‌లో భద్రపరుచుకోవాలనుకుంటే వాటిని గుండ్రంగా కోసుకుని ఆ ముక్కల్ని పేపర్ టవల్స్ మధ్య వేసి ఒక డబ్బాలో పెట్టి ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి. ఇలా చేస్తే వంకాయ ముక్కలు రెండు రోజులపాటు తాజాగా ఉంటాయి.

**వీటిని ఇలా..** కట్ చేసిన కీరాదోస ముక్కలను ఎక్కువ సమయం బయట ఉంచకూడదు. అందుకే గాలి తగలని బ్యాగ్స్ లేదా డబ్బాల్లో వేసి వీటిని భద్రపరుచుకోవాలనుకుంటే వాటిని గుండ్రంగా కోసుకుని ఆ



ముక్కల్ని పేపర్ టవల్స్ మధ్య వేసి ఒక డబ్బాలో పెట్టి ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి. ఇలా చేస్తే వంకాయ ముక్కలు రెండు రోజులపాటు తాజాగా ఉంటాయి.

**వీటిని ఇలా...** ● కట్ చేసిన కీరాదోస ముక్కలను ఎక్కువ సమయం బయట ఉంచకూడదు. అందుకే గాలి తగలని బ్యాగ్స్ లేదా డబ్బాల్లో

వేసి వీటిని భద్రపరుచుకోవాలి. ఇలా చేస్తే కీరాదోస ముక్కలు 3 రోజుల వరకు తాజాగా ఉంటాయి.

● కట్ చేసిన టమాటా ముక్కలు ఎక్కువ సమయం నిల్వ ఉండవు. అందుకే ఒకవేళ వాటిని భద్రపరచాలనుకుంటే ఒక గిన్నెలో వాటిని వేసి పైన వదులుగా మూత పెట్టాలి. అయితే ఇలా భద్రపరచినవి కేవలం 24గం. మాత్రమే తాజాగా ఉండటానికి అవకాశం ఉంటుంది. ●. పొట్టు తీసేసి కట్ చేసిన వెల్లుల్లి ముక్కలు, అల్లం ముక్కల్ని విడివిడిగా గాలి తగలని కంటెయినర్లలో భద్రపరుచుకోవాలి. ఇవి దాదాపు 5 రోజుల వరకు తాజాగా ఉంటాయి. ● మిరపకాయలు కట్ చేసుకున్న తర్వాత వాటిని కూడా గాలి తగలకుండా భద్రపరుచుకోవాలి.వాటికి తడి తగిలితే జిగురుగా మారి తొందరగా పాడైపోతాయి. ❑

## చెలి చిట్కా



డీప్ ఫ్రిజ్‌లో ట్రేలు పెట్టేటప్పుడు అడుగున ఓ పాలిథీన్ కవరు ఉంచండి. ఐస్ అయ్యాక తీయడం తేలిక.

# వినాయకుడికి విద్యకు సంబంధం

ఆధ్యాత్మికం

చదువంటే గణపతికి ఇష్టం. నారదుడు, బృహస్పతి ద్వారా కేవలం అరవై నాలుగు రోజుల్లో విద్య నేర్చిన ఘనుడు, ఆయన సామర్థ్యం గురించి ఓ చిన్న ఇతివృతం ఉంది. వేదవ్యాసుడు భారతం రాయాలనుకున్నప్పుడు వేగంగా రాసే లేఖకుడు ఉంటే బావుండునని అనుకున్నాడట. గణపతి దగ్గరకు వచ్చాడట. లక్ష శ్లోకాలు చెబుతాను వేగంగా రాసిపెడతావా! అని అడిగాడట. అలాగే రాస్తాను కానీ, మీరు వెంట వెంటనే చెబుతుండాలి. చెప్పడం ఆపితే నేను మాయం అవుతా! అన్నాడట గణపతి. 'సరే! నేను చెప్పే శ్లోకాలను అర్థం చేసుకుని రాయగలిగితే నేనూ వేగంగా చెబుతా! అన్నాడట వ్యాసుడు. అలా సరస్వతి నది తీరాన మహాభారత రచన మొదలైంది. వ్యాసుడు ప్రతి వంద శ్లోకాల మధ్యలో అతి కఠినమైనవి చెబుతుండేవాడట. వినాయకుడు వాటిని అర్థం చేసుకుని రాసేలోపు మిగతా వంద గుర్తు తెచ్చుకునేవాడట. చివర్లో మరో పది శ్లోకాలు చెప్పాల్సి ఉండగా అనుకోకుండా వ్యాసుడి కవిత్వ ధార ఆగిపోయింది. తన నిబంధన ప్రకారం వినాయకుడు మాయమయ్యాడు. తన రచన ఆ మేరకు అసంపూర్ణంగా మిగిలిపోయిందని విచారించాడట వ్యాసుడు. సరే తానే రాస్తానని తాళపత్రాలు తీసి చూస్తే ఏముంది? ఆయన చెప్పాల్సిన పది శ్లోకాలు అక్కడే ఉన్నాయట. అంటే ఆ శ్లోకాలన్నీ విఘ్నాధిపతికి ముందే తెలిసుండాలి. అంటే వ్యాసుడు తన రచన ఎలా ముగిస్తాడో ముందుగానే వూహించాడు! వ్యాసుడు గణపతికి కృతజ్ఞతతో 'నీ పుట్టిన రోజున పుస్తకాలను ఉంచి పూజించే విద్యార్థులు సర్వ శుభాలూ పొందుతారు. వారికి సకల విద్యలు అబ్బుతాయి. అని ఆశీర్వదించాడట. నాటినుంచి వినాయక చవితినాడు చేసే పూజలో పిల్లలు తమ పుస్తకాలను, కలాలను ఉంచి, పుస్తకాలకు పసుపు కుంకుమలు అలంకరించి పూజించడం ఆచారంగా మారింది. ❑




# దాదాసాహెబ్ ఫాల్కే అవార్డులు -2023 విజేతలు

ఇండియన్ సినీ పరిశ్రమ వద్ద ఉన్నటువంటి ప్రతిష్టాత్మక అవార్డుల్లో దాదా సాహెబ్ ఫాల్కే అవార్డులుకూడ ఒకటి.. ఫాదర్‌ఆఫ్ ఇండియన్ సినిమాగా పిలుచుకునే ఇండియన్ సినిమా తొలి ఫుల్‌లెంగ్త్ చిత్ర దర్శకుడు దుందిరాజ్ గోవింద్ ఫాల్కే స్మారకార్థం ఏటా అందించే అత్యుత్తమ పురస్కారాలు ఇవి.. ఈ ఏడాదికి సంబంధించి అట్టహాసంగా ఈ వేడుకలు ముంబై తాజ్ ల్యాండ్స్ ఎండ్‌లో తాజాగా జరిగాయి.. ఈ ఈవెంట్‌లో ఎందరో నటీనట దిగ్గజాలు పాల్గొన్నారు.. ఈ ఏడాదిలో ఈ ప్రతిష్టాత్మక పురస్కారాలు పొందిన చిత్రాలు, నటులు , ఇతర వివరాలు ఇలా ఉన్నాయి.

ఉత్తమ చిత్రం : 'ది కశ్మీర్ ఫైల్స్', ఫిల్మ్ ఆఫ్‌ది ఇయర్ : 'ఆర్‌ఆర్‌ఆర్', ఉత్తమ నటుడు:రణబీర్ కపూర్ (బ్రహ్మాస్త్ర పార్ట్‌-1: శివ) ఉత్తమ నటి: అలియాభట్ (గంగూబాయి ఖతియావాది), విమర్శకుల ఉత్తమ నటుడు: వరుణ్‌దావన్ (బేడియా), విమర్శకుల ఉత్తమ నటి: విద్యాబాలన్ (జల్సా), ఉత్తమ దర్శకుడు: ఆర్ బాల్కీ (చుప్), ఉత్తమ సినిమాటోగ్రాఫరన : పిఎస్ వినోద్ (విక్రమ్ వేద)-హిందీ, మోస్ట్ ప్రామిసింగ్ యాక్టర్: రిషబ్ శెట్టి (కాంతారా), ఉత్తమ సహాయనటుడు: మనీష్ పాల్ (జగ్గగ్ జీయో), ఉత్తమ నేపథ్య గాయకుడు: సాచెత్ టాండన్ (మైయా మైను-జెర్సీ), ఉత్తమ నేపథ్య గాయని: నీతి మోహన్ (మేరీ జాన్-గంగూబాయ్ కతియవాది), ఉత్తమ వెబ్‌సిరీస్: రుద్ర: ది ఎడ్జ్ ఆఫ్ డార్క్‌నెస్ (హిందీ), అత్యంత విలక్షణ నటుడు: అనుపమ్‌ఖేర్ (ది కశ్మీర్ ఫైల్స్), టెలివిజన్ సిరీస్ ఆఫ్ ది ఇయర్ : అనుపమ, టెలివిజన్ సిరీస్‌లో ఉత్తమ నటుడు: ఫనా (ఇష్క్ మే మర్జావాన్) కోసం జైన్ ఇమామ్, టెలివిజన్ సిరీస్‌లో ఉత్తమ నటి: తేజస్వి ప్రకాష్ (నాగిన్), అదేవిధంగా వివిధ కేటగిరీల్లో ఆయా ఉత్తమ పురస్కారాలను ఆయా నటీనటులు, సాంకేతిక నిపుణులు అందుకున్నారు.

## పునీత్‌రాజ్‌కుమార్, ఎస్‌కె భగవాన్‌లకు 'దాదా' అవార్డు అంకితం



శాండల్‌వుడ్ నటుడు, దర్శకుడు రిషబ్‌శెట్టి 'కాంతార' చిత్రంలో బ్లాక్‌బస్టర్ విజయం అందుకున్నారు. తన నటనకు మోస్ట్‌ప్రామిసింగ్‌యాక్టర్ విభాగంలో దాదా సాహెబ్‌ఫాల్కే అవార్డును ఆయన గెలుచుకున్నారు. గత రాత్రి ముంబైలో జరిగిన కార్యక్రమంలో ఈ ప్రతిష్టాత్మక అవార్డును రిషబ్‌శెట్టి అందుకున్నారు. అయితే ఈ అవార్డును దివంగత లెజెండ్స్ నటుడు పునీత్‌రాజ్ కుమార్, దర్శకుడు ఎస్‌కె భగవాన్‌లకు అంకితం చేస్తు న్నట్టు ఆయన ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన కామెంట్ చేస్తూ.. 'నా ఈ చిన్న కలను సపోర్ట్‌చేసి మా కాంతార టీమ్, సాంకేతిక నిపుణులు, నాజీవితానికి మూలస్తంభం ప్రగతి శెట్టి లేకుండా ఇది అసాధ్యం ' అంటూ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన నోట్ సోషల్‌మీడియాలో వైరల్‌గామారింది.. వర్క్ ఫ్రంట్‌లో , కాంతారకు సీక్వెల్ అతి త్వరలోనే జరుగుతుందని ఆయన ప్రకటించారు. నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు తెలియాల్సి ఉంది.

## 'సంస్కారవంతమైన సినిమా ఇది'

యూత్ మెసేజ్, ఫ్యామిలీ కథా చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన స్టార్ డైరెక్టర్ ఎస్వీ కృష్ణారెడ్డి తాజాగా తెరకెక్కిస్తున్న చిత్రం 'ఆర్గానిక్ మామ హైబ్రిడ్ అల్లుడు'.. నటకిరీటి రాజేంద్రప్రసాద్ , మీనా ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. కె. అచ్చిరెడ్డి సమర్పణలో అమ్ము క్రియేషన్స్ , ప్రఖ్యాత బ్యానర్ కల్పన చిత్ర పతాకంపై శ్రీమతి కోనేరు కల్పన నిర్మిస్తున్న ఈచిత్రంలో బిగ్‌బాస్ ఫేం సోహెల్ మృణాళిని హీరో, హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇతర ముఖ్యపాత్రల్లో దాదాపు సినీ పరిశ్రమలోని ప్రముఖ నటులు అందరూ నటిస్తుండటం విశేషం.. అలాగే తన చిత్రాలకు కథ, స్క్రీన్‌ప్లే , సంగీతం, దర్శకత్వం వహించే కృష్ణారెడ్డి ఈచిత్రానికి మాటలు కూడ రాయటం మరో విశేషం.. మార్చిలో విడుదలకు సిద్ధమవుతోంది.. ఈసినిమాకు సంబంధించిన పలు విశేషాలను యూనిట్‌మీడియాతో పేర్కొంది. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, నటుడిగా తనను ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. నేను ఇంతకాలం కొనసాగటానికి నేను నమ్ముకున్న



కామెడీనే అన్నారు.. ఇటీవల వాల్తేరు వీరయ్య వంటి హిట్ ఇచ్చారు. మాయలోడు, రాజేంద్రుడు గజేంద్రుడుతో నా కామెడీకి బ్రాండ్‌ను క్రియేట్ కావటంలో ముఖ్యపాత్ర వహించిన వారిలో ముఖ్యులు ఎస్వీకృష్ణారెడ్డిగారు అన్నారు సాక్షాత్తూ నాటి ప్రధాని దివంగత పీవి నరసింహారావుగారు దిస్ బాయ్ ఈజ్ స్ట్రెస్ రిలీజర్..అన్నారంటే ఎంత గొప్ప విషయంఅన్నారు.. అలాగే ప్రఖ్యాత యూనివర్సిటీ అయిన ఆంధ్రా యూనివర్సిటీవారు 42 సంవత్సరాల వయసులోనే నాకు డాక్టరేట్ ఇవ్వటం మర్చిపోలేని అనుభూతి అన్నారు. ఈసినిమాకూడ సంస్కారవంతమైన కేటగిరి సినిమాగా రూపొందించి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నామన్నారు. ఇది వందశాతం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అన్నారు. సినీ పరిశ్రమలో యాక్టర్ కావటానికి నటన తెలిస్తే చాలు అన్నారు. కానీ సక్సెస్‌ఫుల్ యాక్టర్ కావాలంటే తప్పకుండా క్యారెక్టర్ కావాలన్నారు. అది ఉంటే ఇక తిరుగుండదు అని ఈతరం ఆర్టిస్టులకు చెబుతున్నానని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు ఎస్వీకృష్ణారెడ్డి మాట్లాడుతూ, వినోదం తర్వాత నేను చేసిన కంప్లీట్ కామెడీ మూవీ అన్నారు. నాకు చాలా సంతృప్తినిచ్చిన సినిమా అన్నారు. ఎంటర్‌టైన్‌మెంట్‌కు మంచి డైలాగులకు స్కోప్ ఉన్నా సినిమా అన్నారు. నటి మీనా, హీరో సోహైల్, నటి హేమ, చిత్ర సమర్పకుడు, ప్రముఖ నిర్మాత అచ్చిరెడ్డి మాట్లాడుతూ సినిమా చాలా బాగా వచ్చిందన్నారు. మార్చిలో విడుదల చేయటానికి నిర్మాత కల్పనగారు సన్నాహాలు చేస్తున్నారన్నారు. అందరూ చెప్పినట్టు ఇది ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అన్నారు. కార్యక్రమంలో తుమ్మలపల్లి రామసత్యనారాయణ తదితరులు ప్రసంగించారు.

## 'మెకానిక్' విజయం సాధించాలి: దిల్‌రాజు

మణి సాయి తేజ టైటిల్ రోల్ ప్లేచేస్తున్న చిత్రం 'మెకానిక్'. మోషన్ పోస్టర్‌ను ప్రముఖ నిర్మాత దిల్‌రాజు విడుదల చేశారు. ఎంతో బిజీ షెడ్యూల్‌లో ఉండి కూడ తన విలువైన సమయాన్ని కేటాయించి తమ చిత్రం మోషన్ పోస్టర్‌ను విడుదల చేసిన దిల్‌రాజుకు యూనిట్ కృతజ్ఞతలు తెలిపింది. టీనా శ్రీ క్రియేషన్స్ పతాకంపై మున్నా నిర్మాతగా, కొండ్రాసి ఉపేందర్, నందిపాటి




శ్రీధర్‌రెడ్డి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈచ్త్రిరం ద్వారా ముని సహేకర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రం కంప్లీట్ కమర్షియల్ ఎలిమెంట్స్‌తో గ్రామీణ ప్రాంతంలో జరిగే ఒక బర్నింగ్ ప్రాబ్లమ్ నేపథ్యంలో వినోదానికి పెద్దపీట వేస్తూ సందేశాత్మకంగా తెరకెక్కుతోంది.. మణిసాయి తేజ సరసన రేఖ నిరోష హీరోయిన్‌గా నటిస్తోంది. షూటింగ్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు వేగంగా జరుపుకుంటూ విడుదలకు సిద్ధమవుతోంది.. తనికెళ్ల భరణి, నాగమహేష్, సూర్య, చత్రపతి శేఖర్,సంధ్యా జనక్, సునీత మనోహర్, సమ్మెట గాంధీ, వీరశంకర్, ల్యాబ్ శరత్, తదితరులు నటిస్తున్నారు.

## సీనియర్ ఎడిటర్ జిజి కృష్ణారావు కన్నుమూత



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఎన్నో ఆణిముత్యాల్లాంటి సినిమాలకు ప్రాణంపోసిన ప్రముఖ సీనియర్‌ఎడిటర్ జిజి కృష్ణారావు మంగళ వారం ఉదయం బెంగళూరులో ఆయన నివాసంలో కన్నుమూశారు. .తెలుగులో దిగ్గజ దర్శకులు బాపు, దాసరి నారాయణరావు, కె.విశ్వనాద్ వంటి వారి వద్ద ఎన్నో సినిమాలకు ఆయన ఎడిటర్‌గా పనిచేశారు. మొత్తం 300 పైగా చిత్రాలు తెలుగు, సహా పలు భాషల్లో ఆయన ఎడిట్ చేశారు.. సాగర సంగమం, సప్తపది, చిన్నబ్బాయి, మిలన్, శుభసంకల్పం, శుభలేఖ, శంకరాభరణం, సర్దార్ పాపారాయుడు, సీతామాలక్ష్మి, నాలుగుస్తంభాలాట. శ్రీరామ రాజ్యం వంటి ఎన్నో అపురూప అద్భుత చిత్రాలకు ఆయన ఎడిటర్‌గా పనిచేశారు. సినీరంగంలో ఆయన సేవలకు గుర్తింపుగా మూడు పర్యాయాలు నంది పురస్కారాలను అందుకున్నారు.. జిజి కృష్ణారావు మృతిపట్ల టాలీవుడ్ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

## హాలీవుడ్ అవార్డ్స్ ప్రజెంటర్‌గా



మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన ఆర్‌ఆర్‌ఆర్ చిత్రం పాన్‌వరల్డ్ స్థాయిలో హిట్ కావటంతో వీరిద్దరికీ గ్లోబల్‌గా భారీఫేమ్ వచ్చింది. వీరు చేసిన నాటు నాటు పాట ఏకంగా ఆస్కార్ వరకు వెళ్లి తెలుగు ఫిల్మ్‌ఇండ్రస్టీకి ఎంతో ప్రతిష్టాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. కాగా రామ్ చరణ్ తాజాగా శంకర్ దర్శకత్వంలో ఓ భారీ చిత్రం చేస్తున్న సంగతి తెలి సిందే.. ఇదిలా ఉండగా తాజాగా హాలీవుడ్ క్రిటిక్స్ అసోసియేషన్ (హెచ్‌సిఎ) ఫిల్మ్ అవార్డుల వేడుకకు చరణ్ ఈ నెల 24న పాల్గొననున్నారు. అయితే ఇందులో అవార్డు ప్రజెం టింగ్‌లో అనేకమంది హాలీవుడ్ నటులతోపాటు ఆయన కూడ ఓ ప్రెజెంటర్‌గా పాల్గొననుండటం ఇపుడు క్రేజీగా మారింది.. అంతే కాదు చెర్రీ పేరు సోషల్‌మీడియాలో, సినీవర్గాల్లో ఒక్కసారిగా వైరల్‌గా మారింది.

## 'బలగం'లో పాత్రలు పరిచయం



దిల్ రాజు ప్రొడక్షన్స్ శిరీష్ సమర్పణలో హర్షిత్‌రెడ్డి, హన్షిత నిర్మిస్తున్న చిత్రం 'బలగం'.. ప్రియదర్శి, కావ్యా కళ్యాణ్‌రామ్, సుధాకర్‌రెడ్డి, మురళీధర్‌గౌడ్ ప్రధాన తారా గణంగా నటిస్తున్నారు.వేణు ఎల్దండి దర్శకత్వం వహించారు. ఈసినిమా ప్రమోషనల్ యాక్టివి టీస్ జోరుగా సాగుతున్నాయి. త్వరలోనే బలగం సినిమాను రిలీజ్ చేయటానికి నిర్మాత దిల్‌రాజు ప్లాన్ చేస్తున్నారు. హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఈసినిమాలోని పాత్రలను పరిచయం చేశారు. దిల్‌రాజు మాట్లాడారు. ఈసినిమా షూటింగ్ పూర్తయిం దని, త్వరలోనే రిలీజ్ చేస్తామన్నారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్‌కు మంచి స్పందన వస్తోంద న్నారు. సినిమా ఆర్గానిక్‌గా ఆడియెన్స్‌లోకి వెళ్లిపోయిందన్నారు. వేణు తన ఐడియాను ప్రాపర్‌గా మ్యూజిక్ డైరెక్టర్ బీమ్స్‌కి చెప్పటం అలాగే దానికి అద్భుతమైన లిరిక్స్‌ను కాసర్ల శ్యామ్ అందిం చారన్నారు. దర్శకుడు వేణు ఎల్దంగి మాట్లాడుతూ, దర్శకుడిగా అవకాశం ఇచ్చిన దిల్‌రాజుగారికి థాంక్స్ అన్నారు. త్వరలోనే బలగం సినిమాను మీ ముందుకు తీసుకువస్తున్నామన్నారు. ఈసినిమాలో నారాయణ పాత్రలో మురళీధర్, హీరో మేనత్త పాత్రలో విజయలక్ష్మి, హీరో తల్లిపాత్రలో స్వరూప, హీరో బాబాయ్‌పాత్రలో మొగిలి ఇలా అందరూ దాదాపు కొత్తవారినే పరిచయం చేశామన్నారు.



న్యూ ఫొటోలుక్: రకుల్ ప్రీత్‌సింగ్

## డిఫరెంట్ మూవీగా 'గేమ్ ఆన్'

గీతానంద్,నేహాసోలంకి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం గేమ్‌ాన్.. ఏ కస్తూరి క్రియేషన్స్ ప్రొడక్షన్ , గోల్డెనన వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై దయానంద్ దర్శకత్వంలో రవి కస్తైరి ఈసినిమాను నిర్మిస్తున్నారు. మంగళవారం టీజర్ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ నటుడు విశ్వక్‌సేన్ టీజర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో హీరో గీతానంద్, నటుడు ఆదిత్య మీనన్, దర్శకుడు దయానంద్, నిర్మాత రవి కస్తూరి, మ్యూజిక్ డైరెక్టర్ నవాబ్ గ్యాంగ్, అశ్విన్-అరుణ్, సినిమాటోగ్రాఫర్ అరవింద్ విశ్వనాథన్ తదితరులు




పాల్గొన్నారు. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, కొత్తవాళ్లను ఎంకరేజ్ చేయటంతో టాలీవుడ్, తెలుగు ప్రేక్షకులు ఎపుడు ముందుంటారని అన్నారు. 2013-14 కాలంలో తాను దయానంద్ అందరం 5డీ కెమెరాలతో షార్ట్‌ఫిలింస్ చేసి మా ఐడియాస్‌ను షేర్ చేసుకునేవాళ్లమన్నారు. ఇపుడు తను కూడ సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాడని అన్నారు. గీతాసింగ్, దయానంద్‌లకు ఈ గేమ్ ఆన్ సినిమా చాలా పెద్ద విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.

## 'సార్' లాంటి సినిమా తీయటం ఆషామాషీ కాదు: నారాయణమూర్తి

ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ సంయుక్తంగా తెలుగు, తమిళ భాషల్లో నిర్మించిన చిత్రం సార్.. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో రూపొందిన ఈచిత్రానికి సూర్యదేవర నాగవంశీ , సాయిసౌజన్య నిర్మాతలు. స్టార్ హీరో ధనుష్, సంయుక్తమీనన్ జంటగా నటించారు. ఈచిత్రం ఇటీవల విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. ఈసందర్భంగా తాజాగా విజయోత్సవం వేడుకను నిర్వహించారు. పీపుల్‌స్టార్ ఆర్.నారాయణ



మూర్తి మాట్లాడుతూ, ఇలాంటి మంచి చిత్రాన్ని ఒక గొప్ప చిత్రాన్ని ఆదరిస్తున్నప్రేక్షకులకు ధన్య వాదాలు అన్నారు. గుండెలను హత్తుకునేలా సినిమా ఉంటే సూపర్‌హిట్ చేస్తామని మరోసారి ప్రేక్షకులు నిరూపించారన్నారు.. ఇంత మంచి సినిమా తీసిన దర్శకుడికి నా అభినందనలు అన్నారు. ఇలాంటి సినిమాలను తీయటం ఆషామాషీ కాదన్నారు. దానికి గుండె ధైర్యం కావాల న్నారు. ఇది ఆర్ట్ ఫిల్మ్ కాదని, కానీ ఆర్ట్ ఫిల్మే అన్నారు. ఇది కమర్షియల్ కాదు కానీ కమర్షియల్ సినిమానే అన్నారు. అలా దర్శకుడు మాయ చేశారన్నారు. ఇది ప్రజల సినిమా అన్నారు. నిర్మాత నాగవంశీ, దర్శకుడు వెంకీ అట్లూరి, నటీనటులు సంయుక్త మీనన్, సుమంత్, సముద్రఖని, సాయికుమార్, తనికెళ్ల భరణి, హైపర్ ఆది తదితరులు పాల్గొన్నారు. సాయికుమార్ మాట్లాడుతూ, నారాయణమూర్తిగారు ఈ వేడుకకు రావటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి మంచి సినిమాలో భాగమైనందుకు గర్వకారణంగా ఉందన్నారు.ఈచిత్రాన్ని ఆశీర్వదించిన ప్రేక్షక దేవుళ్లకు అందరికీ ధన్యవాదాలు అన్నారు. సినిమా చాలా బాగుందని, అన్నిప్రాంతాల నుంచి ఫోన్లు వస్తున్నాయన్నారు. ఇది ప్రతి టీచర్, ప్రతి స్టూడెంట్, ప్రతి పేరెంట్ చూడాల్సిన సినిమా అన్నారు. విద్య నేపథ్యంలో వచ్చిన గొప్ప చిత్రాల్లో ఒకటని కొనియాడారు. సినిమా చూసిన ప్రతి ఒక్కరికీ నచ్చిందన్నారు. ఇంత మంచి కథను తెరకెక్కించిన దర్శకుడు వెంకీకి, ఇలాంటి అద్భుతమైన కథకు మద్దతుగా నిలిచిన నిర్మాతలు వంశీగారికి, సాయిసౌజన్యగారికి అభినందనలు అన్నారు. కార్యక్రమంలో డిపిఓ యువరాజ్ తదితరులు మాట్లాడారు. నారాయణ మూర్తిచే కలిసి మూవీ టీం కేక్ కట్ చేసి సినిమా బ్లాక్‌బస్టర్ సక్సెస్ సెలబ్రేట్ చేసుకున్నారు.

## హరీశ్ శంకర్‌చే 'రిచి గాడి పెళ్లి' ట్రైలర్

కెఎస్ ఫిల్మ్స్ వర్క్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న చిత్రం రిచిగాడి పెళ్లి. పేరుతో రూపొందుతున్న ఈచిత్రం ఇటీవల షూటింగ్ పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది.. నవీన్ నేని, ప్రణీత పట్నాయక్ ప్రధాన తారాగణంగా కెఎస్ హేమరాజ్ ఈచిత్రానికి దర్శకత్వం వహించారు. తాజాగా



ఈసినిమా ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ విడుదల చేశారు. రిలీజ్ చేసిన ఈ ట్రైలర్ చూస్తుంటే చిన్నపుడు బల్లల మీద అడుకున్న చిన్నచిన్న ఆటలను ఆధారం చేసుకుని తీసిన సినిమా అని అర్ధమవుతుంది.. ఆ చిన్న ఆట వల్ల వాళ్ల జీవితాలు ఎలా మలుపులు తిరిగాయనేదే ఈచిత్రం కథాంశంగా తెలుస్తోంది. దర్శకుడు కెఎస్ హేమరాజ్ రిచిగాడి పెళ్లి అనేది మానవ సంబంధాలకు అద్దంపట్టే కథ అన్నారు. ప్రతి పాత్రలో వేరియేషన్ ఉండేలా డిజైన్ చేశామన్నారు. ఆయన అన్నట్టుగానే ట్రైలర్‌ను డిజైన్ చేసింది యూనిట్.. ఈట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. త్వరలో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## 'పరేషాన్' టీజర్ రిలీజ్

మసూద మూవీతో బిగ్‌హిట్ అందుకున్న యంగ్ హీరో తిరవీర్ ఇపుడు రూపక్ రోనాల్డ్‌సన్ దర్శకత్వం వహించిన పరేషాన్ అనే హిలేరియస్ ఎంటర్‌టైనర్‌తో వస్తున్నారు.. వాల్తేరు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సిద్ధార్థ్ రాళ్లపల్లి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈసినిమా షూటింగ్ మొత్తం పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమవుతోంది.. తాజాగా ఈచిత్రం టీజర్‌ను విడుదల చేశారు..



టీజర్ లాంచ్ ఈవెంట్‌లో దర్శకుడు శైలేష్ కొలను, వినోద్, శాంటో, ప్రవీణ్, మల్లిక్, ఉదయ్‌తో పాటు చిత్ర బృందం పాల్గొన్నారు. ఈచిత్రం తెలంగాణలోని ఒక పల్లెటూరి నేపథ్యంలో సాగుతుంది.. అక్కడ స్నేహితుల గ్యాంగ్, వారి జీవితాల్లో అస్తవ్యస్తమైన పరిస్థితులు, సిల్లీ సంఘటనలు చిక్కులు తెచ్చిపెడతాయి.. తిరువీర్ గర్ల్‌ఫ్రెండ్ పాత్రలో పావని కరణం కన్పించింది. వారు ఎదుర్కొనే సమస్యలు హిలేరియస్‌గా ఉన్నాయి. దర్శకుడు రూరల్ రోనాల్డ్‌సన్ పరేషాన్ చిత్రాన్ని యూనిక్‌గా ట్రీట్ చేశ్రారు. టీజర్ మంచి కంటెంట్‌తో కూడిన ఎంటర్‌టైనర్‌గా కన్పిస్తోంది. ఈసందర్భంగా శైలేష్ కొలను మాట్లాడతూ, పావని చాలా అద్భుతమైన నటి అన్నారు. హిట్ 2 తన స్క్రీన్ ప్రజెన్స్ బ్రిలియంట్ అన్నారు. తిరువీర్‌కు ఏపాత్ర చేసినా దాన్ని నమ్మించగలిగే నటుడు అన్నారు. తనతో కలిసి పనిచేయాలని ఉందన్నారు. పరేషాన్ టీం అందరికీ ఆల్‌ది బెస్ట్ అన్నారు. కార్యక్రమంలో తిరువీర్, పావని, చిత్ర దర్శకుడు రూపక్, వాల్తేరు ప్రొడక్షన్స్ నిర్మాతలు, ప్రవీణ్ తదితరులు ప్రసంగించారు.

# యేడాదిగా ఎటుచూసినా విధ్వంసమే

## 7వేల మంది మృత్యుఒడిలోకి



**మాస్కో, ఫిబ్రవరి 21:** ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధాన్ని ప్రారంభించి యేడాది కావస్తోంది. ఫిబ్రవరి 24, 2022 తెల్లవారుజామున సైనికచర్య ప్రారంభమైంది. ఈ చర్యతో ప్రపంచదేశాలు ఉలిక్కిపడ్డాయి. కొద్ది రోజుల్లో ముగుస్తుందిలే అనుకున్న ఆ దాడికి యేడాది పూర్తవుతున్నా, ముగింపు మాత్రం దొరడం లేదు. ఈ క్రమంలో ఎన్నో బాంబులు మోగాయి. క్షిపణులు పేలాయి. ఇళ్లు, జీవితాలు కూలాయి. అప్పటికే ఆఫ్ఘనిస్థాన్ మానవ సంక్షోభంతో తల్లడిల్లిన అంతర్జాతీయ సమాజం ముందు ఉక్రెయిన్ సంక్షోభం వచ్చిపడింది. ఈ యుద్ధం కారణంగా ఇప్పటి వరకూ ఉక్రెయిన్‌లో వేల సంఖ్యలో సామాన్య ప్రజలు ప్రాణాలు వదిలారు. సుమారు 80 లక్షల మంది సొంత ప్రాంతాలను వీడారు. అన్నింటిని వదిలి కొందరు దేశం దాటగా, మరికొందరు స్వదేశంలోనే కాస్త సురక్షిత ప్రాంతానికి వెళ్లారు. ఇలా వెళ్లే క్రమంలో గమ్యం చేరుకోకముందే బాంబుల మోతలో కొందరు మరణించారు. పరాయి దేశం వెళ్లిన యువతుల అక్రమ రవాణా గురించి వార్తలు వినిపించాయి. ఇంకా దారుణం ఏంటంటే, మగవారు యుద్ధం కోసం ఉక్రెయిన్‌లో ఉండిపోతే వారిని వదల్లేక, వారిని మళ్లీ చూస్తామో లేదోనని కుటుంబసభ్యులు దుఃఖించిన దృశ్యాలు ఇంకా ఎవరూ మరవనేలేదు. ఈ క్రమంలో యుద్ధం రెండో యేడాది కొనసాగేలా కనిపిస్తోంది. ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కమిషన్ గణాంకాల ప్రకా రం, ఫిబ్రవరి 13 వరకు ఉక్రెయిన్‌లో 7,199 మంది సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోయారు. 11,800 మంది గాయపడ్డారు. ఈ యుద్ధంతో సరఫరా గొలుసు దెబ్బతిన్నది. దాంతో అంతర్జాతీయగా ఆహార, ఇంధన ధరలు భారీగా పెరిగాయి. ఇప్పుడు ప్రపంచంలో నెలకొన్న మాంద్యం భయాలకు ఈ యుద్ధమే కీలక కారణం. ఇక రోజుల్లో ముగుస్తుందనుకున్న యుద్ధం ఇన్ని నెలలు కొనసాగడానికి ప్రధాన కారణం అమెరికా దాని మిత్రదేశాల నుంచి ఉక్రెయిన్‌కు అందుతున్న భారీ సాయము. ఇప్పటి వరకు ఒక్క అమెరికానే 50 బిలియన్ డాలర్ల ఆర్థిక మద్దతు ఇచ్చింది ఇంకా ఇస్తామంటూ తాజా కీవ్ పర్యటనలో అధ్యక్షుడు బైడెన్ హామీ ఇచ్చారు. యుకే, జర్మనీ, కెనడా తదితర దేశాలు తమ వంతు సహకారం అందిస్తున్నాయి. ఇదిలా ఉండగా, రానున్న రోజుల్లో దాడుల పరంగా రష్యా మరింత దూకుడు పెంచొచ్చని అంచనాలు వెలువడుతున్నాయి. మరోవైపు ఎలాంటి దాడులనైనా ఎదుర్కోవడానికి తాము సిద్ధమని, రష్యా ఆధీనంలోని ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకుంటామని ఉక్రెయిన్ చెబుతోంది.

# 26/11 ఉగ్రవాదులు

## లాహోర్‌లోనే తిరుగుతున్నారు జావెద్ అక్తర్



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 21:** ప్రముఖ కవి, సినీ గేయ రచయిత జావెద్ అక్తర్ పాకిస్థాన్‌ను ఆ దేశంలోనే విమర్శించారు. 26/11 ముంబై ఉగ్రపేలుళ్ల ఘటనను గుర్తుచేసుకున్న ఆయన, ఆ దాడికి పాల్పడిన ఉగ్రవాదులు ఇంకా లాహోర్‌లో స్వేచ్ఛగా తిరుగుతున్నారంటూ దుయ్యబట్టారు. ఇందుకు సంబంధించిన విడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రముఖ ఉర్దూ కవి ఫైజ్ అహ్మద్ స్మారకార్థం ఇటీవల లాహోర్‌లో ఫైజ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జావెద్ అక్తర్‌కు ఆహ్వానం లభించడంతో ఆయన పాక్‌లో పర్యటించారు. ఈ ఫెస్టివల్‌లో పాల్గొన్న ఆయన, అక్కడ విలేకరులతో మాట్లాడుతూ భారత్-పాక్ సంబంధాలు, ముంబై ఉగ్రవాదుల ఘటనను ప్రస్తావించారు. 'ఒకరిపై ఒకరు నిందలు వేసుకున్నంత మాత్రాన సమస్య పరిష్కారం కాదు. పైగా ఉద్రిక్తతలు మరింత పెరుగుతాయి. వాటిని తగ్గించాల్సిన అవసరముంది. మేం ముంబైకి చెందిన వాళ్లం. మా నగరంలో ఉగ్రవాదులు ఎంతటి భీభత్సాన్ని సృష్టించారో మా కళ్లారా చూశాం. వారు నార్వే లేదా ఈజిప్టు నుంచి వచ్చిన వారు కాదు. వాళ్లు ఇంకా మీ దేశంలోనే స్వేచ్ఛగా తిరుగుతున్నారు కదా. అలాంటప్పుడు భారత్ దాని గురించి ఫిర్యాదులు చేసినప్పుడు మీరు దాన్ని ప్రతికూలంగా తీసుకోవాల్సిన అవసరం లేదు'అని అక్తర్ వ్యాఖ్యానించారు. ఇక భారత ఆర్టిస్టులను పాక్‌లో గౌరవించకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. 'నుస్రత్ ఫతే అలీ ఖాన్, మెహదీ హసన్ లాంటి పాక్ కళాకారుల గౌరవార్థం మేం పెద్ద కార్యక్రమాలు చేపడుతున్నాం. కానీ లతా మంగేష్కర్ కోసం పాక్ ఎప్పుడైనా ఫంక్షన్ ఏర్పాటు చేసిందా?' అని ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన విడియోలను కొందు సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా, ప్రస్తుతం ఆ విడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. 2008 నవంబరు 26న పాక్ కేంద్రంగా పనిచేసే ఉగ్రవాద సంస్థకు చెందిన 10 మంది ముష్కరులు ముంబైలోకి చొరబడి నరమేధం సృష్టించిన విషయం విదితమే.

ఈ ఘటనలో 166 మంది ప్రాణాలు కోల్పోగా, 300 మందికి పైగా గాయపడ్డారు. ఈ దాడుల్లో 9 మంది ఉగ్రవాదులను భద్రతా సిబ్బంది హతమార్చారు. మరో ఉగ్రవాది అజ్మల్ కసబ్‌ను ప్రాణాలతో పట్టుకోగా, నాలుగేళ్ల తర్వాత 2012లో అతడిని ఉరితీశారు.

## వృద్ధులకు రూ.3 వేల పెన్షన్ మహిళలకు 33 శాతం రిజర్వేషన్

### నాగాలాండ్‌లో కాంగ్రెస్ ఎన్నికల హామీ

**కోహిమా, ఫిబ్రవరి 21:** నాగాలాండ్‌లో శాంతి, సుస్థిరత, సర్వతోముఖాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే అన్నారు. నాగాలాండ్‌లోని దిపూపార్ గ్రామం పబ్లిక్ గ్రౌండ్స్‌లో జరిగిన ఎన్నికల ప్రచారసభలో ఖర్గే ప్రసంగించారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. నాగాలాండ్‌ను గత 20 యేళ్లుగా ఎన్‌డిపిపి,ఎన్‌పిఎఫ్, బిజెపి దోచుకున్నాయని ఖర్గే ఆరోపించారు. ధనవంతులు మరింత ధనవంతులవుతున్నారని, క్రిష్టియన్లపై దాడులు జరుగుతున్నాయని.. మతం, కులం పేరుతో ప్రజలను విడగొడుతున్నారని ఆయన విమర్శించారు. గత తొమ్మిదేళ్ల మోడీ పాలనలో దేశంలో విద్వేషాలు, భయాలతో కూడిన వాతావరణం నెలకొన్నదన్నారు. ఈశాన్య నాగాలాండ్‌లో శాంతి, సుస్థిర అభివృద్ధికి కాంగ్రెస్ అన్ని చర్యలు తీసుకుంటుందని ఖర్గే హామీ ఇచ్చారు. ఇప్పుడు జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే..వృద్ధులకు నెలకు రూ.3000 చొప్పున పెన్షన్ ఇస్తామని, స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని, గ్రామీణ ఉపాధిహామీ కార్డుదారులందరికీ 100 శాతం చెల్లింపులు జరిగేలా చూస్తామని, ఉన్నత విద్య కోసం విద్యార్థులకు జీరో వడ్డీతో రుణాలు అందిస్తామని ఖర్గే హామీ ఇచ్చారు. మొత్తం 60మంది సభ్యులుండే నాగాలాండ్ అసెంబ్లీకి ఫిబ్రవరి 27న ఎన్నికలు జరగనున్నాయి. మార్చి 2న ఫలితాలు వెల్లడి కానున్నాయి.



## నడిరోడ్డుపై మహిళపై కత్తులతో దాడి

**చండీగఢ్, ఫిబ్రవరి 21:** పంజాబ్ ఫిరోజ్‌పుర్‌లోని బజ్ చౌక్‌లో అత్యంత దారుణ ఘటన వెలుగుచూసింది. 50యేళ్ల మహిళపై నలుగురు వ్యక్తులు కత్తులతో దాడి చేశారు. బైక్‌పై వచ్చి పట్టపగలే నడిరోడ్డుపై ఈ కిరాతక చర్యకు పాల్పడ్డారు. పోలీసులు అక్కడే ఉన్నా ఏమీ చేయలేక భయంతో పారిపోయారు. ఈ ఘటనకు సంబంధించిన విడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. దుండగుల దాడిలో తీవ్రంగా గాయపడిన మహిళ రోడ్డుపైనే కుప్పకూలింది. స్థానికులు ఆమెను ఆసుపత్రికి తరలించారు. అయితే ఈమె ఓ హత్య కేసుకు సంబంధించి కోర్టులో వాంగ్మూలం ఇచ్చి ఇంటికి తిరిగివస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే నలుగురు వ్యక్తులు వెనకాల నుంచి దాడి చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఓ నిందితుడ్ని పోలీసులు అరెస్టు చేశారు. మహిళపై దాడి జరిగినప్పుడు ఇద్దరు పోలీసులు కత్తులు చూసి భయంతో వారు వాహనంలో పారిపోయారని ప్రత్యక్షసాక్షులు తెలిపారు.



## కర్నాటకలో ఫోటోల వివాదంలో చిక్కుకున్న ఇద్దరు మహిళా అధికారులపై బదిలీ వేటు

**బెంగళూర్, ఫిబ్రవరి 21:** సోషల్ మీడియాలో ఫోటోలు పోస్ట్ చేసి వివాదానికి కారణమైన మహిళా ఉన్నతాధికారులపై కర్నాటక ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇద్దరు మహిళా అధికారులను ప్రస్తుత స్థానాల నుంచి బదిలీ చేసింది. ఇంకా ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. ఫేస్‌బుక్‌లో ఫోటోలు పోస్ట్ చేసిన ఐపిఎస్ అధికారిణి రూపా మౌద్గిల్‌తోపాటు ఆమె భర్త మునీశ్ మౌద్గిల్‌ను కూడా బదిలీ చేసింది. ఇప్పటివరకూ రెవెన్యూ విభాగంలో కమిషనర్‌గా పని చేసిన ఆయణ్ని డిపిఎఆర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమించింది. ఇద్దరు మహిళా అధికారులపై చర్యలుంటాయని ఆ రాష్ట్ర హోంమంత్రి అరగా జ్ఞానేంద్ర సోమవారం హెచ్చరించగా..మరుసటి రోజే(మంగళవారం) వారిని బదిలీ చేయడం గమనార్హం. ఐఎఎస్ అధికారిణి రోహిణీ సింధూరీ ఫోటోలను ఐపిఎస్ అధికారిణి రూపా డి. మౌద్గిల్ ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేయడం వివాదాస్పదమైన విషయం తెలిసిందే. రెచ్చగొట్టేలా ఉన్న ఆ ఫోటోలను గతంలో సింధూరీనే ముగ్గురు మగ ఐఎఎస్ అధికారులకు షేర్ చేశారని రూపా ఆరోపించారు. రూపా ఆరోపణలపై స్పందించిన సింధూరీ..ఆమె మానసిక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు, నిరాధార ఆరోపణలు చేస్తున్నార్షు అంటూ ఎద్దేవా చేశారు. ఆ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందితాశర్మకు ఇరువురు అధికారులు ఒకరిపై ఒకరు ఫిర్యాదులు కూడా చేసుకున్నారు. ఈ పరిణామాలపై స్పందించిన ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై..అఃలభారత సర్వీస్ నిబంధనలకు కట్టుబడి ఉండాలంటూ ఇద్దరు అధికారులకూ సూచించారు. వీరిద్దరి విషయంలో సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించిన కర్నాటక ప్రభుత్వం ప్రస్తుతానికి బదిలీ వేటు వేసింది. తదుపరి చర్యలు ఎలా ఉంటాయన్నది ఆసక్తి రేకెత్తిస్తోంది.

## ప్రపంచదేశాల్లో 67.81 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

### 67.91 లక్షలకు చేరుకున్న మరణాలు

జెనీవా, ఫిబ్రవరి 21: ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కొత్తకేసులతోనే చిన్న దేశాలు మరింతగా సతమతం అవుతున్నాయి. ప్రపంచదేశాల్లో మంగళవారం నాటికి మొత్తం 67.81 కోట్లమందికికరోనాసోకి వారిలో 67.91 లక్షలమందిచనిపోయారు. మరో 40,677 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.15 కోట్లకుపైగా నమోదు కాగా మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.58 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.14 లక్షలమంది చనిపోయారు. మరో 6455 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.14కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.85 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 12.43 కోట్లకుపైగా నమోదుకాగా మరో 16.08 లక్షలమందిచనిపోయారు. మరో 7813 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.95 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.78 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.40కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.35 లక్షలమందిచనిపోయారు. మరో 15,582 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.79 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.49 లక్షలమంది చనిపోయారు. మరో 10,209 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.61 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,47,760 మందిపరిస్థితి విషమించింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాదితులుంటే వారిలో 2,58,570 మందిచనిపోయారు. రికవరీలు 12.07 కోట్లవరకూ ఉన్నాయి.మరో 4,57,760 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 25,968 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,19,492 మందిపరిస్థితి మరింతగా విషమించింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 95

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,85,132

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి21:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 95 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,85,132కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,52,450 మంది కోలుకోగా 1921 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,761కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,37,409కి చేరగా,79,88,875 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,30,405కి చేరింది.అందులో 67,57,566మంది కోలుకున్నారు. 71,581మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,73,443చేరింది. అందులో 40,32,963మంది కోలుకున్నారు. 40,310మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,782కి చేరింది.అందులో 35,56,683 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



## టర్కీలో మరోసారి భారీ భూకంపం

### ముగ్గురు మృతి, 200 మందికిపైగా గాయాలు

ఇస్తాంబుల్, ఫిబ్రవరి21: రెండు వారాల కిందట సంభవించిన భారీ భూకంపం ధాటికి అతలాకుతలమైన తుర్కియేలో మరోసారి భూకంపం వచ్చింది. హతాయ్ ప్రావిన్సులో శక్తిమంతమైన భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 6.4 తీవ్రతతో భూకంపం వచ్చినట్లు యూరోపియన్ మెడిటేరియన్ సిస్మాలాజికల్ సెంటర్ తెలిపింది. తుర్కియే విపత్తు నిర్వహణ సంస్థ కూడా దీనిని ధృవీకరించింది. భూకంప కేంద్రం దక్షిణ టర్కీ నగరం అంటాక్యా సమీపంలోని 10 కిలోమీటర్ల లోతున ఉన్నట్లు గుర్తించారు. దీని ప్రభావం సిరియా, ఈజిప్టు, లెబనాన్‌లోనూ కనిపించింది. తాజా భూకంపం కారణంగా ఇప్పటికే బలహీనపడిన భవనాలు కూలిపోయాయి. హతాయే మేయర్ లుత్ఫు సవస్ మాట్లాడుతూ ఇప్పటికే బలహీనపడిన కొన్ని భవనాలు కూలిపోయి శిథిలాల కింద పలువురు చిక్కుకున్నట్లు నివేదికలు అందాయన్నారు. ఇప్పటి వరకు ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని, 200 మంది గాయపడ్డారని టర్కీ హోంశాఖ మంత్రి సులేమాన్ సోయ్‌లూ చెప్పారు. టర్కీ విపత్తు నిర్వహణ సంస్థ మాత్రం ఒకరు మాత్రమే చనిపోయారని, చాలా భవనాలు కూలిపోయినట్లు స్థానికులు చెప్పినా రెండు వారాల కిందట సంభవించిన భూకంపం తర్వాత భయంతో పట్టణవాసులు వేరే చోటకు వెళ్లిపోయారని చెప్పింది. భూమి మళ్లీ కంపించడం మొదలైనప్పుడు నా కాళ్ల కింద భూమి చీలిపోతుందని నేను అనుకున్నాను అని సెంట్రల్ అంటాక్యాకు చెందిన మునా అల్ ఒమర్ అనే ఓ మహిళ కన్నీరు పెట్టుకుంది. ఓ పార్కులో టెంట్ వేసుకుని తన ఏడేళ్ల కుమారుడితో బిక్కుబిక్కుమని గడుపుతోంది. ఇక ఫిబ్రవరి 6న సంభవించిన భూకంపం కారణంగా టర్కీ, సిరియాలో 47 వేల మందికిపైగా మృతి చెందారు. ఒక్క టర్కీలో 41,156 మంది ప్రాణాలు కోల్పోగా లక్షల మంది గాయపడ్డారు. 3,85,000 భవనాలు కూలిపోయాయి. భూకంపంతో అతలాకుతలమైన టర్కీకి ప్రపంచ దేశాలు ఆపన్నహస్తం అందిస్తున్నాయి. సహాయక చర్యల కోసం బలగాలను పంపి సామగ్రిని కూడా అందచేస్తున్నాయి. భారత్ నుంచి ఎమర్జెన్సీ సిబ్బంది, వైద్యబృందాలు, ఎన్‌డిఆర్‌ఎఫ్ టీమ్స్ టర్కీలోని దక్షిణ ప్రాంతానికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి. కాగా, భూకంపం బాధితుల్లో 3,56,000 మంది గర్భిణులు ఉన్నారని, వారికి అత్యవసర వైద్యసేవలు అందచేయాల్సిన అవసరముందని ఐక్యరాజ్యసమితి లింగ, పునరుత్పత్తి ఆరోగ్య విభాగం పేర్కొంది. టర్కీలో 226,000, సిరియాలో 130,000 మంది గర్భిణిలు ఉండగా వీరిలో 38,800 మందికి వచ్చే నెలలో ప్రసవాలు జరగనున్నాయి. చాలా మంది సహాయక శిబిరాల్లో ఆశ్రయం పొందుతున్నారు. ఓ వైపు శీతల వాతావరణం, మరోవైపు సరైన ఆహారం, తాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నారు.

## చైనా ఉక్రెయిన్‌కు వ్యతిరేకంగా రష్యాకు మద్దతిస్తే జరిగేది ప్రపంచ యుద్ధమే జెలెన్‌స్కీ

**మాస్కో, ఫిబ్రవరి 21:** ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చైనాను హెచ్చరించారు. ఆయన ఓ ఇంటర్వ్యూ ఇస్తూ ఒకవేళ చైనా ఉక్రెయిన్‌కు వ్యతిరేకంగా రష్యాకు మద్దతు ప్రకటిస్తే ఇది ప్రపంచ యుద్ధాన్ని తెచ్చేందుకు కారణమవుతుందని పేర్కొన్నారు. ఆ దేశం రష్యాకు మద్దతు ప్రకటించకుండా ఉండడం తమకు చాలా ముఖ్యమని చెప్పారు. చైనా తమ పక్షాన ఉండాలని తాను కోరుకుంటున్నట్లు చెప్పిన ఆయన, కానీ అది సాధ్యంకాకపోవచ్చని పేర్కొన్నారు.



ఈ క్రమంలో ఇక్కడేం జరుగుతోం దన్న దానిపై చైనా ఆచర ణాత్మక విశ్లే షణ చేసుకోవాలని కోరారు. ఎందుకంటే చైనా రష్యాతో జట్టుకడితే ప్రపంచ యుద్ధం జరిగే పరిస్థితి వస్తుందన్నారు. ఈ విషయం ఆ దేశానికీ తెలుసునని పేర్కొన్నారు. మాల్డోవా అంశాన్ని జెలెన్‌స్కీ ప్రస్తావిస్తూ తనకు అందిన ఇంటెలిజెన్స్ సమాచారాన్ని ఆ దేశ అధ్యక్షురాలు మైయ సందుకు అందచేసినట్లు వెల్లడించారు. అక్కడ రష్యా అనుకూల వర్గాల తిరుగుబాటుకు యత్నిస్తున్నాయని చెప్పారు. అందుకు ఆమె ధన్యవాదాల తెలిపిందన్నారు. మాల్డోవా రక్షణకు తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. గత వారం అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ మ్యూనిక్ రక్షణ సదస్సులో చైనా దౌత్యవేత్త వాంగ్‌యీను హెచ్చరించారు. చైనా నుంచి రష్యాకు పరికరాల సాయం చేసిన వారు పరిణామాలు అనుభవించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. బీజింగ్ నుంచి మాస్కోకు ఆయుధాలు వెళతాయని అమెరికా ఆందోళన చెందుతోంది. ఈ సమయంలో జెలెన్‌స్కీ హెచ్చరికలు రావడం విశేషం.



## బైడెన్ ఉక్రెయిన్ టూర్‌కు సీక్రెట్ ప్లానింగ్!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 21:** ఉక్రెయిన్‌లో శీతాకాలం మంచుతెరలు మెల్లగా వీగిపోతున్నాయి. రష్యా దాడి మొదలై దాదాపు ఏడాది కావస్తోంది. హిమపాతం కారణంగా మందగించిన రష్యా దాడులు మళ్లీ ఊపందుకొంటున్నాయి. ఈ సమయంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో ప్రత్యక్షమై అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు. రగులుతున్న యుద్ధక్షేత్రంలో అమెరికా అధ్యక్షుడు పర్యటించడం అత్యంతి రిస్క్‌తో కూడుకున్న పని. వాస్తవానికి ఈ పర్యటన వెనుక అమెరికాలోని అత్యంత సీనియర్ అధికారుల కొన్ని నెలల ప్లానింగ్ ఉంది. బైడెన్ ఉక్రెయిన్ పర్యటన శ్వేత సౌధం అత్యంత రహస్యంగా ఉంచింది. ఎందుకంటే ఆయన ప్రయాణించే మార్గంలోని గగనతలంపై నియంత్రణ వారి చేతుల్లో లేదు. దీంతో రహస్య ప్లానింగ్ ప్రకరారం బైడెన్ ప్రయాణ తేదీ దగ్గర పడేకొద్దీ సీనియర్ అధికారులు ఉక్రెయిన్ ట్రిప్ ప్లానింగ్ కొట్టిపారేస్తూ వచ్చారు. శ్వేత సౌధంలో కూడా ఆయన పర్యటన గురించి అతి తక్కువ మందికి తెలుసు. కీవ్ ప్రయాణానికి అధ్యక్షుడు జో బైడెన్ పచ్చజెండా ఊపారు. దీంతో శ్వేతసౌధం సిబ్బంది తమ ప్రణాళిక గురించి మాస్కోకు నోటిపై చేశారు. బైడెన్ పచ్చజెండా ఊపారు. దీంతో శ్వేతసౌధం సిబ్బంది తమ ప్రణాళికల గురించి మాస్కోకు నోటిపై చేశారు. బైడెన్ అక్కడున్న సమయంలో అనుకోని ఘటనలు ఏవీ చోటుచేసుకోకుండా ఈ చర్యలు తీసుకొన్నారు. దీనిపై మాస్కో స్పందన వెల్లడించేందుకు అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జాక్ సులేవాన్ నిరాకరించారు. శనివారం రాత్రి 7 గంటల సమయంలో భార్య జిల్‌తో కలిసి జోబైడెన్ వీక్ డేట్‌కు వెళ్లారు. కానీ ఆ తర్వాత 36 గంటలు ఆయన బాహ్య ప్రపంచానికి కనిపించలేదు. బైడెన్ ఉక్రెయిన్ పర్యటనకు వెళ్లేందుకు ఎప్పుడూ ఉపయోగించే ఎయిర్ ఫోర్స్ వన్ విమానానికి బదులు సాధారణంగా అమెరికా వాయుసేన ఉపయోగించే సి32లో బయల్దేరారు. ఇది ఎయిర్‌ఫోర్స్ వన్‌కు చిన్న వెర్షన్. ఆయన వెంట అతి తక్కువ మంది భద్రతా సిబ్బంది, అధికారులు, చిన్న మెడికల్ టీమ్, ఒక రిపోర్టర్, ఒక ఫొటోగ్రాఫర్ ఉన్నారు. వారి వద్ద నుంచి ఎలక్ట్రానిక్ పరికరాలను భద్రతాధికారులు స్వాధీనం చేసుకొన్నారు. విమానం జర్మనీలో రామ్‌స్టెయిన్‌లో అమెరికా సైని స్థావరానికి చేరుకుంది. అక్కడి నుంచి పోలండ్‌లోని జెసోస్ నగరానికి చేరుకుని అక్కడి నుండి ఓ రైలులో 10 గంటలపాటు ప్రయాణించి ఉక్రెయిన్‌లోని కీవ్ చేరుకున్నారు. అమెరికా అధ్యక్షుడు యుద్ధక్షేత్రాల్లో పర్యటించడం కొత్తేమీ కాదు. వారి సైనికులు ఉన్న చోట, వారు మద్దతు తెలపడం రివాజుగానే వస్తోంది. బైడెన్ ఇప్పుడు ఉక్రెయిన్‌కు వెళ్లడం కూడాదానిలో భాగంగానే చూడొచ్చు.

## 24న సెషన్స్‌కోర్టు ముందుకు శ్రద్ధావాకర్ హత్య కేసు నిందితుడు అఫ్తాబ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** శ్రద్ధావాకర్ హత్య కేసులో నిందితుడు అఫ్తాబ్ పూనావాలాను సంబంధిత సెషన్స్‌కోర్టు ముందు విజ్ఞాపనను దాఖలు చేయాలంటూ మేజిస్ట్రేట్ ఆదేశించారు. అయితే కేసు విచారణ సందర్భంగా పూనావాలాను తనకు అందిన చార్జిషీటు కాపీ, అందులోని పేజీలన్నీ సరైనవేనా అని మేజిస్ట్రేట్ అడగగా సరైనవేనని ఆయన బదులిచ్చాడు. ఢిల్లీ పోలీసులు గత నెల 24న కోర్టుకు 6,629 పేజీల భారీ చార్జిషీటు సమర్పించగా దాన్ని ఈ నెల 73న కోర్టు పరిగణనలోకి తీసుకున్నది. ఈ నెల 24న ఈ కేసులో నిందితుడు అఫ్తాబ్ పూనావాలాను సెషన్స్‌కోర్టులో హాజరుపరచాల్సి ఉన్నది. కోర్టులో ఇంతకుముందే రెండు విజ్ఞాపనలు దాఖలు చేసినట్లు అఫ్తాబ్ పూనావాలా తరఫున కోర్టులో వాదనలు వినిపిస్తున్న అడ్వొకేట్ ఎంఎస్ ఖాన్ తెలిపారు. వీటిలో ఒకటి నిందితుడి విద్యార్హత సర్టిఫికేట్లకు సంబంధించింది కాగా, మరోకటి అతడికి చెందిన స్టేషనరీ వస్తువులు.. నోట్‌పాడ్, పెన్సిల్ తదితరాలకు చెందినదని ఎంఎస్ ఖాన్ అన్నారు. అలాగే చార్జిషీట్ సాఫ్ట్‌కాపీ కూడా కోర్టుకు సమర్పించామని ఆయన అన్నారు. అయితే తనకు కేసు సంబంధించిన ఫుటేజీ ఉన్న పెన్‌డ్రైవ్ ఇచ్చారని, ఆ ఫుటేజీ ఓ క్రమం అంటూ లేదని అడ్వొకేట్ ఖాన్ కోర్టుకు తెలిపారు. ప్రాక్టో ఆప్‌లో శ్రద్ధా వాకర్ మాట్లాడుతున్నట్లు ఉన్న 10-12 సెకండ్ నిడివి కల ఫుటేజీలు ఆ పెన్‌డ్రైవ్ ఉన్నాయని అయితే వాటిలో ఆ ఫుటేజీలు ఒకదానితో ఒకటి సంబంధం లేనట్లు ఉనా న్నయని ఆయన కోర్టుకు తెలిపారు. ఈ సందర్భంగా విచారణ అధికారి బదులిస్తూ.. అడ్వొకేట్ ఖాన్‌కు అందజేసిన చార్జిషీటు సాఫ్ట్‌కాపీని వేర్వేరు ఫోల్డర్లుగా విడగొట్టారని అన్నారు. ఆ సాఫ్ట్ కాపీలో ప్రాక్టో ఆప్ నుంచి సేకరించిన వివిధ ఫుటేజీలు, దర్యాప్తు సందర్భంగా సంఘటన స్థలం నుంచి సా ్వధీనం చేసుకున్న నేరాన్ని రుజువు చేసే ఛాయా చిత్రాలు, ఫొటోలు ఉన్నాయన్నారు. ఈ కేసు దర్యాప్తు సంబంధించిన ప్రతీది అడ్వొకేట్ ఖాన్‌కు అందజేశామని విచారణ అధికారి తెలిపారు. అయితే తనకు చార్జిషీటు, ఎఫ్ఐఆర్ ఫోల్డర్లు ఉన్న రెండు భాగాలున్న పెన్‌డ్రైవ్‌ను విచారణ అధికారి అందజేసినట్లు న్యాయవాడి ఎంఎస్ ఖాన్ అంగీకరించారు.

## కిమ్ చేసిన పనికి ప్రమాదంలో లక్షలాది ప్రాణాలు

సియోల్, ఫిబ్రవరి అణ్వాయుధ పరీక్షలతో ఉత్తర కొరియా తరచూ వార్తల్లో నిలుస్తుంటుంది. అయితే ప్రపంచంలోనే అత్యంత బలమైన అణుసామర్థ్యం కలిగిన దేశంగా ఎదగాలన్న దాని ఆకాంక్ష, సొంత ప్రజలనే కాదు, పొరుగున ఉన్న దక్షిణ కొరియా, చైనా, జపాన్ వాసుల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తోంది. ఉత్తర కొరియాలోని 'పుంగేరి' భూగర్భ అణుపరీక్షా కేంద్రం కారణంగా భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని, దీంతో ప్రజలకు రేడియోధార్మికత ముప్పు పొంచి ఉందని సియోల్ ఆధారిత ఓ మానవ హక్కుల సంఘం తన తాజా అధ్యయనంలో పేర్కొంది. ప్యాంగ్యాంగ్ ఏడో అణు పరీక్షకు సిద్ధమవుతోందని వార్తలు వస్తోన్న వేళ ఈ నివేదిక ప్రాధాన్యం సంతరించుకుంది.

అమెరికా, దక్షిణ కొరియా ప్రభుత్వ వివరాల ప్రకారం, ఉత్తర కొరియా 2006-17 మధ్య కాలంలో ఉత్తర హామ్‌గ్యోంగ్ ప్రావిన్స్‌లోని పుంగేరి సైట్‌లో రహస్యంగా ఆరు అణ్వాయుధ పరీక్షలు నిర్వహించింది.

ఆట



# టీమిండియా 'జెర్సీ'కి ఆడిడాస్ ఒప్పందం!

**ముంబయి:** టీమిండియా జెర్సీ మరోసారి మారుతున్నట్లు సమాచారం. ప్రఖ్యాత యూరోప్ బ్రాండ్ అడిడాస్ రూపొందిస్తున్న జెర్సీల్లో భారతఆటగాళ్లు తర్వలోనే కనిపిస్తారు. బిసిసిఐ అడిడాస్‌తో ఒప్పం దం కూడాచేసుకుందని వినవస్తోంది. 2016:2020 మధ్యకాలంలో నైకీ టీమిండియా కిట్‌స్పాన్సర్‌గా వ్యవహారించింది. నాలుగేళ్లకాలానికిగాను ఎంపిఎల్‌స్పోర్ట్స్ 370 కోట్లరూపాయల భారీ ఒప్పందంతో టీమిండియా జెర్సీ స్పాన్సర్‌గా వ్యవహారించింది. గతేడాది డిసెంబరులో తన హక్కులను మరోసం స్థకు బదలాయించేందుకు అనుమతించాలని ఎంపిఎల్ బిసిసిఐని కోరింది. మార్చివరకూ ఉన్న ఒప్పందం వల్ల కేవల్ కిరణ్‌క్లాతింగ్ లిమిటెడ్ సీన్‌లోకి వచ్చింది. శ్రీలంకతో సిరీస్‌నుంచి కెకెసిఎల్ తమ పాపులర్‌బ్రాండ్ క్లిర్‌జీన్స్‌లోగోను ప్రదర్శించింది. కెకెసిఎల్ ఒప్పందం పూర్తయిన తర్వాత ప్రముఖ బ్రాండ్ అడిడాస్‌తో చేతులుకలిపేందుకు బిసిసిఐ సిద్ధం అయింది. ఈ క్రమంలో జూన్ ఒకటి నుంచి ఒప్పందం అమలుకువచ్చేవిధంగా కసరత్తులు జరుగుతున్నాయి. ఈనేపథ్యంలో జూన్ ఏడు నుంచి జరగనున్న ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో రోహిత్‌సేన ఆడిడాస్‌జెర్సీల్కోల కనిపించ నున్నట్లు తెలుస్తోంది .ఇప్పటికే ఐపిఎల్‌జట్టు ముంబయి ఇండియన్స్‌సహా ఇంగ్లండ్‌క్రికెట్‌టీమ్‌కు అడిడాస్ జెర్సీ స్పాన్సర్‌గా వ్యవహారించింది. టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ, స్పిన్నర్ కుల్దీప్‌యా దవ్, స్టార్ బ్యాటర్ రిషబ్‌పంత్‌లతో అడిడాస్‌కు గతంలో ఒప్పందం ఉన్న అంశం తెలిసిందే. నాటిం గ్‌హాంషైర్, సౌత్ ఈస్ట్ స్టార్స్, సర్రే జట్లకు జెర్సీ స్పాన్సర్‌గా ఉన్న అడిడాస్ ఇకపై టీమిండియాకు కూడా జెర్సీ స్పాన్సర్‌గా వ్యవహారించనున్నట్లు బిసిసిఐ వర్గాలే పేర్కొంటున్నాయి.

# పృథ్వీపై స్వప్న గిల్ రివర్స్‌కేసు!



**ముంబయి:** క్రికెటర్‌పృథ్వీషా కేసు మరో కొత్తమలుపు తిరిగింది. గత వారం ముంబయిలోపృథ్వీషా తన స్నేహితుడితోకలిసి ఫైవ్‌స్టార్ హోటల్‌కి వెళ్లి వస్తుంటే వారిపై ఎనిమిది మంది దాడిచేసి కారు అద్దం ధ్వంసంచేసిన సంగతి తెలిసిందే. దాంతో పోలీసులకు క్రికెటర్‌తోపాటు ఆతడి స్నేవహితుడు ఫిర్యాదుచేస్తే ఇద్దరిని అరెస్టుచేసారు. వారిలో ఒకరెన ఇన్‌ఫ్యూలయెన్సర్ స్వప్నగిల్ బెయిల్‌పై వచ్చింది. ఆమె విడుదలైన వెంటనే రివర్స్‌లో పృథ్వీషాపై కేసు పెట్టింది. క్రికెటర్ తాగి తనను వేధించాడంటూ ఫిర్యాదులో స్వప్న పేర్కొంది. పృథ్వీషా ఆతడి స్నేహితుడు ఆశిష్ యాదవ్ గత వారం ముంబయిలోని ఓ ఫైవ్‌స్టార్ హోటల్‌కి వెళ్లారు. అక్కడ పార్టీలో ఉండగా క్రికెటర్‌ని గుర్తించిన షోబిత్ ఠాఊకర్ అనే యువకుడు సెల్ఫీకోసం యత్నించాడు. అక్కడే ఠాకూర్, ఫ్రెండ్స్‌మధ్య వాగ్వాదం వచ్చింది. హోటల్ మేనేజర్‌కి పృథ్వీషా ఫిర్యాదుచేయడంతో హోటల్‌సిబ్బంది బలవంతంగా వెలుపలికి పంపించేసారు. అయితే స్వప్న వెర్షన్ మాత్రం విభిన్నంగా ఉంది. పృథ్వీషా తాగేసి మత్తులో ఠాకూర్‌తో గొడవ పడుతుండటంతో తాను అడ్డుపడినట్లు పోలీసులకు ఫిర్యాదుచేసింది. పృథ్వీషా ఫిర్యాదుతో స్వప్నగిల్‌ను అరెస్టుచేసిన తర్వాత షోబిత్ ఠాకూర్‌ని కూడా అరెస్టుచేసారు. బెయిల్‌పై వచ్చిన స్వప్న పృథ్వీషా తాగివచ్చి తనని వేధించాడంటూ ఫిర్యాదుచేసింది.

# గవాస్కర్‌ట్రోఫీలో అత్యధిక పరుగుల కోహ్లీ

**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో భారతమాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ మరో రికార్డును అందుకున్నాడు. ఆస్ట్రేలియాతో గత ఆదివారం ముగిసిన రెండో టెస్టులో రెండు ఇన్నింగ్స్‌లో కలిపి 44, 20 పరుగులుచేసిన కోహ్లీ గవాస్కర్‌ట్రోఫీలో అత్యధిక పరుగులుచేసిన నాలుగో భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఈ ట్రోఫీలో ఇప్పటివరకూ 22 టెస్టులాడిన కోహ్లీ 46.26 సగటుతో 1758 పరుగులుచేసాడు. వీటిలో ఏడు సెంచరీలు, ఐదు అర్ధశతకాలున్నాయి. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో అత్యధిక పరుగులుచేసిన భారత బ్యాటర్ల జాబితాలో సచిన్ టెండూల్కర్ 3262 పరుగులతో టాప్‌లో ఉన్నాడు. సచిన్ 34 టెస్టుల్లో 56.24 సగటుతో ఆపరుగులుచేస్తే వీటిలో తొమ్మిదిసెంచరీలు, 16 అర్ధశతకాలున్నాయి. అలాగే వివిఎస్ లక్ష్మణ్ 29 టెస్టుల్లో 2434 పరుగులు చేసాడు. రాహుల్‌ద్రవిడ్ 32 టెస్టుల్లో 2143 పరుగులు, ఛతేశ్వర్‌పుజారా 22 టెస్టుల్లో 1931 పరుగులుచేసి టాప్ నాలుగుస్థానాల్లో ఉన్నారు. ఈ రికార్డులో ఆదివారం వరకూ 1738 పరుగులతో సెహ్వాగ్ ఐదోస్థానంలో ఉంటే కోహ్లీ 1758 పరుగులతోసెహ్వాగ్‌ని వెనక్కినెట్టి ఐదోస్థానానికివచ్చాడు. ఇప్పటివరకూ 106 టెస్టులు ఆడిన కోహ్లీ 8195 పరుగులుచేసాడు. టెస్టుల్లో అత్యధిక పరుగులుచేసినారో బ్యాటర్‌గా రికార్డుల్లోకి వచ్చాడు. అలాగే అంతర్జాతీయ క్రికెట్‌లో 25 వేలపరుగుల మార్కుని కూడా అందుకున్నాడు. భారత్ ఆసీస్‌మధ్య మార్చి 1నుంచి మూడో టెస్టు మ్యాచ్‌జగరనుంది. ఈ మ్యా చ్‌కి ఇండోర్ ఆతిథ్యం ఇవ్వబోతుండగా 2019నుంచి విరాట్‌కోహ్లీ టెస్టుల్లో సెంచరీకోసం నిరీక్షిస్తున్న సంగతి తెలిసిందే. నాలుగు టెస్టుల ఈ సిరీస్‌లో ఇప్పటికే భారత్ 2:0తో ఆధిక్యంలోకొనసాగుతోంది.

# కోహ్లీని హాగ్‌చేసుకుని లిప్‌కిస్..?

**న్యూఢిల్లీ:** రన్‌మెషిన్‌గాపేరున్న విరాట్‌కోహ్లీ అంటే ఫ్యాన్స్‌తోపాటు యువతుల్లో కూడా మంచి క్రేజ్ ఉంది. క్రికెట్‌పట్ల వీరాభిమానులంతా కోహ్లీ అంటే ఎగబడి చస్తారు. అలాగే ఢిల్లీలో ఒక మహిళ చూపించిన ప్రేమ ఇపుడు వైరల్ అవుతోంది. విరాట్‌మైనపు బొమ్మను వాటేసుకుని లిప్‌కిస్‌చేసింది. ఢిల్లీలోని మేడమ్ టుసాడ్స్ మ్యూజియంలో ఇటీవల ఈ సంఘటన జరిగింది. కోహ్లీ మైనపు విగ్రహాన్ని ఆయువతి ముద్దుపెట్టుకుంటుండగా ఆమధురక్షణాలను ఆమెస్నేమితురాలు సెల్‌ఫోన్‌లో బందించింది. 2018జూన్‌లో ఢిల్లీమేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో కోహ్లీమైనపు బొమ్మను ఏర్పాటుచేసారు. 200కిపైగా కొలతలు ఫోటోలసాయంతో నిర్వాహకులు ఈవిగ్రహం ఏర్పాటుచేసారు. జీవం ఉట్టిపడుతున్నట్లుగా ఉన్న ఈ మైనపు విగ్రహం ఈ మ్యూజియంలో అట్రాక్షన్‌గా నిలిచింది. దీనిపై నెటిజన్లు చిత్రంగా స్పందించారు. కోహ్లీ మైనపు



బొమ్మ ఇలాగే పాడయిపోతోంది అంటూ పోస్టులు పెట్టారు. ఇదిచూసేందుకేనా మేం బతికున్నది అంటూ మరికొందరు పోస్టులుపెట్టారు. విరాట్‌సతీమణి అనుష్క ఎలా రియాక్ట్ అవుతుందో అంటూ మరికొందరుప్రశ్నలు గుప్పించారు. కోహ్లీ పెదాలపై ముద్దుపెట్టేముందు ఆ యువతి తన చేతులను విగ్రహం మెడచుట్టూ వేసి ప్రేమగా హగ్ చేసుకుంది. కోహ్లీకి మంచి లుక్, ఫిజిక్‌వల్లకూడా భారీ ఫ్యాన్‌ఫాలోయింగ్ ఉంది.



# ఆసీస్ డేంజరస్ డ్యువో వచ్చేస్తున్నారు!

**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో భారత్‌చేతిలో రెండు టెస్టుల్లో ఘోర పరాభవం పొందిన ఆసీస్ ఇపుడు ఇండోర్‌వేదికగా జరిగే మూడో టెస్టుకు సిద్ధం అవుతోంది. మూడో టెస్టుకు ముందవురకూ ఆసీస్‌కు గాయాల బెడద వెంటాడుతోంది. గాయం కారణంగా స్టార్ ఆటగాళ్లు డేవిడ్ వార్నర్, జోష్ హ్యాజిల్‌వుడ్‌లు దూరం కాగా కెప్టెన్ పాట్‌కమ్మిన్స్ వ్యక్తిగత కారణాలతో స్వదేశం వెళ్లిపోయాడు. ఈక్రమంలోమూడోటెస్టులో ఆసీస్ పలు మార్పులతో బరిలోకి దిగుతోంది. చివరి రెండు టెస్టులకు ఆసీస్‌సారథిగా స్టీవ్‌స్మిత్ కొనసాగుతాడు. గాయాలకారణంగా తొలిరెండు టెస్టుల్లో లేని స్టార్‌పేసర్ మిచెల్‌స్టార్క్ విధ్వంసకర ఆల్‌రౌండర్ కామెరాన్‌గ్రీన్‌మూడో టెస్టుకు అందుబాటులోకి వస్తున్నారు. వీరిద్దరూ పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్లు ఆసీస్ హెడ్‌కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ తెలిపాడు. దక్షిణాఫ్రికాతో టెస్టుసిరీస్‌లో కేమరూన్ గ్రీన్‌చేతివేలికి గాయం అయింది. గాయం నుంచి పూర్తిగా కోలుకోకముందే గ్రీన్‌జట్టుతోకలిసి భారత్‌కు చేరుకున్నాడు. ఈ క్రమంలో ఆతడు బెంగళూరులో ఏర్పాటుచేసిన స్పెషల్‌ట్రైనింగ్ క్యాంప్‌లో బ్యాటింగ్‌మాత్రమే ప్రాక్టీస్‌చేసాడు. ఇపుడు గ్రీన్‌నెట్స్‌లో బౌలింగ్‌కూడా ప్రాక్టీస్‌చేస్తున్నాడు. ఆతడని పూర్తిస్థాయి ఆల్‌రౌండర్‌గా జట్టులోకి తీసుకునేందుకు ఆసీస్‌జట్టు మేనేజ్‌మెంట్ భావిస్తోంది. గత ఏడాది భారత్ గడ్డపై టి20 సిరీస్‌లో గ్రీన్ అద్భుతంగా రాణించాడు. ఆతడిని ఐపిఎల్ 2023 మినీ వేలంలో ఏకంగా 17 కోట్లు పెట్టి ముంబయి ఇండియన్స్ కొనుగోలుచేసింది. భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య మూడో టెస్టు ఇండోర్‌వేదికగా మార్చి 1నుంచి ప్రారంభం కానుంది.

# సిఎస్కేకి దీపక్‌చాహార్ రీ ఎంట్రీ!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ సీజన్‌లో సిఎస్కే ఫ్యాన్స్‌కు మంచి న్యూస్ ఇచ్చింది జట్టు మేనేజ్‌మెంట్. ఆజట్టు స్టార్ పేసర్ దీపక్‌చాహార్ రీ ఎంట్రీ ఇస్తున్నాడు. గాయాల కారణంగా ఐపిఎల్ 2022 మొత్తానికి దూరం అయిన దీపక్‌చాహార్ గత ఏడాదిమొత్తం కేవలం 15 మ్యాచ్‌లే ఆడాడు. ఇందులో ఒక్క ఐపిఎల్ మ్యాచ్‌కూడా లేదు. ఐపిఎల్ 2022లో దీపక్‌చాహార్‌లేని లోటు స్పష్టంగా చెన్నై సూపర్‌కింగ్స్ టీమ్‌లో స్పష్టంగా కనపడింది. ఐపిఎల్‌లో పవర్‌ప్లే స్పెషలిస్టు బౌలర్‌గాపేరుపొందిన దీపక్‌చాహార్ ఇప్పటివరకూ 63మ ఆ్యచ్‌లాడి 59 వికెట్లు తీసాడు. ఆతని అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు 4/13కాగా పవర్‌ప్లేలో కచ్చితంగా వికెట్ తీస్తాడనే పేరు దీపక్‌చాహార్‌కి ఉంది. అలాగే డెత్ ఓవర్లలోనూ పొదుపుగా ఈ పేసర్ బౌలింగ్‌చేస్తాడు. కానీ దీపక్‌చాహార్ కెరీర్ గత ఏడాదిన్నర కాలంగా గాడితప్పింది. వరుసగాయాలు ఆతడి భారత్ జట్టుతోపాటు ఐపిఎల్‌కి దూరంగా ఉంచాయి. రెండుమూడునెలలుగా ఫిట్‌నెస్‌పై ఎక్కువ వర్కవుట్‌చేసాడు. ఇపుడు పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్ సాధించానని చెప్పాడు. ఐపిఎల్ 2023కోసం సిద్ధం అవుతున్నట్లు చాహార్ వెల్లడించాడు. సిఎస్కే టీమ్ ఐపిఎల్ 2023 మొదటి మ్యాచ్‌లోనే డిఫెండింగ్ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్‌తో మార్చి 31న తలపడుతోంది. ఈ మ్యాచ్‌కి అహ్మదాబాద్‌లోని మోతేరా స్టేడియం ఆతిథ్యం ఇస్తుంది. దీపక్‌చాహార్ రీ ఎంట్రీ ఇస్తున్నా చెన్నై పొడవాటి బౌలర్ కైల్‌జమీషన్ న్యూజిలాండ్ చెన్నై జట్టుకి గాయంతో దూరం అయ్యాడు.

# వాణిజ్యం

# వేల కోట్ల అప్పులు అదానీ ముందస్తు చెల్లింపులు

**ముంబై, ఫిబ్రవరి 21:** ఎవరు ఏమనుకుంటున్నా తాను మాత్రం తన పని చేసుకుపోతున్నారు గౌతమ్ అదానీ. హిండెన్ బెర్గ్ నివేదిక తర్వాత ఇన్వెస్టర్లలో నెలకొన్న ఆందోళనలకు తగ్గించాలని నిర్ణయించిన ఆయన దానికి అనుగుణంగా కొన్ని నిర్ణయాలను కూడా ఇటీవల ప్రకటించారు. ఆ ప్రయత్నాలు కొంత మేర సఫలీకృతం అవుతున్నట్లు కనిపిస్తోంది. గౌతమ్ అదానీకి చెందిన అదానీపోర్ట్స్ అండ్ సెజ్ రూ.1,500 కోట్ల రుణాన్ని చెల్లించింది. మార్చిలో మరో రూ.100 కోట్లను చెల్లిస్తామని అదానీ గ్రూప్ హామీ ఇచ్చింది. కంపెనీ ఎస్‌బిఐ మ్యూచువల్ ఫండ్‌కు ఉన్న రూ.1,500 కోట్ల బకాయిని చెల్లించింది. ఈ పార్ట్ ప్రీపెమెంట్ ప్రస్తుతం ఉన్న నగదు నిల్వలు, వ్యాపార కార్యకలాపాల నుంచి వచ్చిన నిధుల నుంచి చెల్లించినట్లు కంపెనీ ప్రతినిధి వెల్లడించారు. ఇది మార్కెట్ విశ్వాసాలను పెంచుతుందని తెలుస్తోంది. దేశంలో అతిపెద్ద పోర్ట్ ఆపరేటర్‌గా కొనసాగుతున్న అదానీ గ్రూప్ ఈ ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.5వేల కోట్ల రుణాన్ని తిరిగి చెల్లించాలని యోచిస్తోంది. డిసెంబరు 31 నాటికి ఎపిసెజ్ నగదు రూ.6,257 కోట్లు ఉండగా, కంపెనీ నికర రుణం మాత్రం రూ.39,277 కోట్లుగా ఉంది. అలాగే గ్రూప్ మొత్తాన్ని పరిశీలిస్తే డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో దాదాపు రూ.1.96 లక్షల కోట్ల నికర రుణాన్ని కలిగి ఉంది. మార్కెట్లో



అదానీ గ్రూప్ కంపెనీల ఫ్రీ ఫాల్ వల్ల దాదాపు 75 శాతం వరకు క్షీణించాయి. దీంతో అంతర్జాతీయ సంస్థలైన క్రెడిట్ సూయిస్సే, సిటీ గ్రూప్, స్టాండర్డ్ చార్టర్డ్ అదానీ బాండ్లను కొలేటరల్‌గా అంగీకరించడం నిలిపివేయడంతో గ్రూప్ పెద్ద ఎదురుదెబ్బను ఎదుర్కొంది. రేటింగ్ ఏజెన్సీ మూడీస్ నాలుగు గ్రూప్ కంపెనీల ఔట్‌లుక్‌ను ఇటీవల తగ్గించింది. ఇటీవల అదానీ కంపెనీల విషయంలో ఇన్వెస్టర్లకు ఊరటనిచ్చే వార్త అందింది. అదే మంగళవారం నుంచి ఎసిసి సిమెంట్స్, అంబుజా సిమెంట్స్ సంస్థలు హిమాచల్ రాష్ట్రంలోని తమ ప్లాంట్లలో ఉత్పత్తిని తిరిగి ప్రారంభించాయి. రవాణా ఛార్జీల వ్యవహారంలో ట్రక్కర్ యూనియన్‌ల విభేదాల కారణంగా దాదాపు 67 రోజులుగా ఈ ఫ్యాక్టరీల్లో ఉత్పత్తిని అదానీ గ్రూప్ తాత్కాలికంగా నిలిపివేసింది. అయితే సమస్యను పరిష్కరించిన కంపెనీ మంగళవారం నుంచి కార్యకలాపాలను పునఃప్రారంభిం చింది. దీంతో ఈ రెండు కంపెనీల షేర్లు లాభాల్లో కొనసాగాయి.

# 5జి ఫోన్ ధరలు తగ్గించాలంటున్న ట్రాయ్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** దేశంలో డిజిటలీ కరణకు 5జి స్మార్ట్‌ఫోన్ల అధిక ధరలు అవరోధం కాకూడదనే ఉద్దేశంతో టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) కీలక నిర్ణయం తీసుకుంది. 5జి ఫోన్ల ధరలు తగ్గించేందుకు త్వరలో కొన్ని సూచనలు చేయనున్నట్లు తెలిపింది. ఈ మేరకు ట్రాయ్ ఛైర్మన్ పిడి వాఘేలా ఓ ప్రకటన చేశారు. అందుబాటు ధరల్లో 5జి స్మార్ట్ ఫోన్లు, డిజిటలీకరణలో అందరికీ భాగస్వామ్యం తది తర అంశాలపై ఓ కన్సల్టేషన్ పేపర్‌ను విడుదల చేస్తామని ఆయన వెల్లడించారు. '2జి, 3జి ధరలు ఇప్పటికే బాగా తగ్గాయి. 4జి ఫోన్ల ధరలూ అందుబాటులోకి వచ్చాయి. అయితే 5జి ఫోన్ల ధరలు మాత్రం అధికంగా ఉన్నాయి. ఈ ఫోన్ల లభ్యత కూడా తక్కువగా ఉండడం మనముందున్న మరో సమస్య. వీటి పరిష్కారం కోసం త్వరలో ఓ కన్సల్టేషన్ పేపర్‌ను విడుదల చేస్తాం అని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే దేశంలోని పలు ప్రాంతాల్లో 5జి సేవలు అందుబాటులోకి వచ్చాయి. 5జి స్మార్ట్‌ఫోన్ల విక్రయాలు కూడా చెప్పుకోదగ్గ స్థాయిలోనే జరుగుతున్నాయి. అయితే వీటి ధరలు అందరికీ అందుబాటులో లేకపోవడం ఓ ప్రధాన సమస్యగా ట్రాయ్ భావిస్తోంది. ప్రస్తుతం 5జి ఫోన్ల సగటు ధర 30వే రూపాయలు, 20 వేల రూపాయలలోపు ధరలకే ఇవి అందుబాటులో వస్తే దేశంలో డిజిటలీకరణ విస్తరించేందుకు, అక్షరాస్యత పెరిగేందుకు దోహద పడుతుందని నిపుణులు చెబుతున్నారు.

# సెన్సెక్స్, నిఫ్టీల్లో పవర్ స్టాక్స్ భారీ ర్యాలీ

**ముంబై, ఫిబ్రవరి 21:** కేంద్ర విద్యుత్ శాఖ చేసిన ఒక ప్రకటన చేసింది. విద్యుత్ చట్టంలోని అత్యవసర నిబంధనల ప్రకారం దిగుమతి చేసుకున్న అన్ని బొగ్గు ఆధారిత పవర్ ప్లాంట్‌లను రాబోయే నెలల్లో పూర్తి సామర్థ్యంతో నిర్వహించాలని ఆదేశించింది. అసలు ఈ ప్రకటన ఎలాంటిప్రభావం చూపుతుందో చుద్దాం. వేసవికాలంలో విద్యుత్ డిమాండ్ తారాస్థాయికి చేరుకుంటుందని మనందరికీ తెలిసిందే. దీనిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు విద్యుత్ సంస్థలు, ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు సాగాల్సి ఉంటుంది. ఏప్రిల్ 2023లో దేశంలో విద్యుత్ డిమాండ్ గరిష్ఠంగా 229 గిగావాట్లకు చేరుకోవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. దీన్ని తీర్చేందుకు థర్మల్ స్టేషన్ల నుంచి సుమారు 193 జిడబ్ల్యు ఉత్పత్తి అవసరమవుతుందని మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీచేసింది. అంతర్జాతీయంగా బొగ్గు ధరలు పెరిగిన విషయం విదితమే. దీని కారణంగా ప్రస్తుత విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు దిగుమతి చేసుకున్న బొగ్గు అధిక ధరను అధిగమించడానికి తగిన కేటాయింపులను కలిగి లేనందున, ఆర్డర్‌లో విద్యుత్ మంత్రిత్వ శాఖ ఐసిబిలకు పాస్-త్రూ అంశాన్ని కూడా పేర్కొంది. పిపిఎ హోల్డర్‌లకు విద్యుత్ సరఫరా చేసే రేట్లను విద్యుత్ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా నిర్ణయిస్తుంది. ప్రస్తుత బొగ్గు ధర, షిప్పింగ్ ఖర్చులు, నిర్వహణ అండ్ నిర్వహణ ఖర్చులు, అలాగే సరసమైన మార్జిన్‌తో సహా దిగుమతి చేసుకున్న బొగ్గు ప్లాంట్లను విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగించాలని ఆర్డర్ పేర్కొంది. దేశంలోని ప్రైవేట్ పవర్ తయారీ సంస్థలైన టాటా పవర్, అదానీ పవర్ కంపెనీలతో సహా కనీసం 15 ఐసిబిలు రాబోయే నెలల్లో పూర్తి సామర్థ్యంతో పనిచేస్తాయని ఈ ఆర్డర్ నిర్ధారిస్తుంది. ఈ ప్రభుత్వ నిర్ణయం వెలువడడంతో టాటా పర్, ఎన్‌టిపిసి, జిందాల్ స్టీల్ అండ్ పవర్, అదానీ పవర్ కంపెనీల షేర్లు మార్కెట్లో 1-5 శాతం మధ్య పుంజుకున్నాయి. అధిక చమురు డిమాండ్ పెరగడం దేశంలోని రిఫైనరీ రిలయన్స్ ఇండస్ట్రీస్ భారీగా లాభపడనుందని నోమురా సంస్థ అంచనా వేసింది. ఇదే సమయంలో ఓఎన్‌జిసి, ఆయిల్ ఇండియా, హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్, ఐఒసిఎల్ వంటి కంపెనీల షేర్లు ప్రభావితం కానున్నాయి.



# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప నష్టాల్లో ముగిసాయి. ద్రవ్యోల్బణం ఇంకా గరిష్ఠ స్థాయిలోనే కొనసాగు తున్న నేపథ్యంలో వడ్డీరేట్లపెంపు ఇంకా ఉండొచ్చనే సంకేతాలు సూచీ ల సెంటిమెంటును దెబ్బతీశాయి. ఉదయం సెన్సెక్స్ 60,770.43 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 18.82 పాయింట్లు క్షీణించి 60,672.72 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17,905.80 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 17.90 పాయింట్లు నష్టపోయి 17,826.70 పాయింట్ల వద్ద నిలిచింది. ఎన్‌టి పిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు, ఐసిఐసిఐబ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా మోటార్స్, సన్‌ఫార్మా, విప్రో, అల్ట్రా టెక్ సిమెంట్స్, టిసిఎస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. గుజరాత్‌లోని సమాఖ్యాలి నుంచి సంతాల్‌పూర్ వరకు జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించిన ప్రాజెక్టుకు వేసిన బిడ్లలో ఐఆర్‌బి ఇన్‌ఫ్రా బిడ్ ప్రాధాన్య క్రమంలో ముందు వరుసలో ఉంది. ఈ ప్రాజెక్టు విలువ రూ.2,132 కోట్లు. దీంతో ఈ షేరు మంగళవారం 4.52శాతం పెరిగి రూ.296.95 పాయింట్ల వద్ద నిలిచింది.



# కళతగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, ఫిబ్రవరి 21:** బంగారం వెండి ధరలు క్రమంగా పడిపోతున్న పరిస్థితి కనిపిస్తుంది. గత ఎనిమిది రోజులుగా తగ్గుతున్న బంగారం ధరలు కొనుగోలుదారులకు ఊరటనిస్తున్నాయి. జాతీయంగా, అంతర్జాతీయంగా బంగారం ధరలు తగ్గుముఖం పట్టడంతో, దేశీయంగానూ బంగారం ధరల తగ్గుదల కనిపిస్తుంది. అంతర్జాతీయంగా స్పాట్ గోల్డ్ రేట్ ఔన్స్‌కు ప్రస్తుతం 1843.60 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, స్పాట్ సిల్వర్ రేటు 21.81 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇక అంతర్జాతీయంగా గోల్డ్ ధరలు తగ్గుదల ప్రభావం దేశీయంగానూ కనిపిస్తుంది. ఇక దేశంలో సోమవారంతో పోలిస్తే మంగళవారం రూ.100 మేర తగ్గింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మంగళవారం 52వేలుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,730గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,150గాఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.56,880గా ఉంది. ముంబైలో 22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.52వేలుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.56,730గా ఉంది. విశాఖపట్నంలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.52వేలుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాములు రూ.56,730గా ఉంది. ఒక దేశంలోనే అత్యధికంగా బంగారం ధరలు ఉండే తమిళనాడు రాష్ట్రంలో బంగారం ధరల విషయానికి వస్తే,



చెన్నై, మధురై, కోయంబత్తూర్‌లలో బంగారం ధర 22 క్యారెట్లు 10 గ్రాములు రూ.52,700లుగా ఉండగా, 24 క్యారెట్లు 57,500లుగా ఉంది.

# ఓలా, ఉబేర్‌కు ఢిల్లీ ప్రభుత్వం ఝలక్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** ప్రముఖ క్యాబ్ అగ్రిగేటర్లు ఓలా, ఉబేర్, ర్యాపిడోకు ఢిల్లీ ప్రభుత్వం షాకిచ్చింది. బైక్ టాక్సీ సేవలను నిలిపివేయాలని ఆదేశించింది. ఆదేశాలను ఉల్లంఘిస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించింది. నాన్-ట్రాన్స్‌పోర్ట్ కేటగిరీకి చెందిన వాహనాలను టాక్సీల కోసం వినియోగిస్తుండడంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఇది మోటారువాహనాల చట్టం, 1988ను ఉల్లంఘించడమే అవుతుందని ఢిల్లీ రవాణా శాఖ తన ఆదేశాల్లో పేర్కొంది. తక్షణమే ఈ ఆదేశాలు అమల్లోకి వస్తాయని తెలిపింది. ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా ఎవరైనా బైక్ టాక్సీలు నడిపితే రూ.5వేలు జరిమానా విధిస్తామని ఢిల్లీ ప్రభుత్వం హెచ్చరించింది. పునరావృతం అయితే రూ.10వేల జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందని హెచ్చరించింది. డ్రైవింగ్ లైసెన్సు కూడా మూడేళ్ల పాటు సస్పెండ్ చేస్తామని తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఢిల్లీ ట్రాఫిక్ సిబ్బంది ఇప్పటికే తనిఖీలు ప్రారంభించినట్లు తెలిసింది. బైక్ టాక్సీల్లో ఎమర్జెన్సీ బటన్‌కు సంబంధించి ఎలాంటి ఏర్పాటూ ఉండదు. దీనివల్ల మహిళా ప్రయాణికుల భద్రత పట్ల ఆందోళనలు వ్యక్తమవుతున్న వేళ ఢిల్లీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం కేవలం ఫోర్ వీలర్లు, ఆటో రిక్షాలు, ఈ-రిక్షాలు మాత్రమే టాక్సీ సర్వీసుల కింద నడపడానికి అనుమతి ఉందని, బైకులకు అనుమతి లేదని రవాణా శాఖ అధికారులు పేర్కొంటున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.